సూర్య 18వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

మంగళవారం | 22 ఏప్రిల్ 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 179

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

☞ కరెంట్ అఫైర్స్

☞ నమూనా ప్రశ్నాపత్రాలు

☞ విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, చైత్ర బహుళ నవమి మ.1.03, శ్రవణం ఉ.8.08 వరకు, వర్జ్యం మ.12.04 నుంచి 1.38 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.24 నుంచి 9.13 వరకు తిరిగి రా.10.52 నుంచి 11.39 వరకు

## వెయ్యేళ్ల భవిష్యత్ నిర్దేశాలు
# మా ప్రభుత్వ నిర్ణయాలు



- శ్రమ లేకుండా విధిపై ఆధారపడి విజయం సాధించలేం
- 'భారతదేశ సమగ్ర అభివృద్ధి అంటే ప్రతి ఒక్కరూ బాగుపడటమే
- యువత, రైతులు, మహిళలు, వారి కలలు, ఆకాంక్షలు నెరవేర్చడమే లక్ష్యం
- పాలన, పారదర్శకత, ఆవిష్కరణలలో సరికొత్త ప్రమాణాలు
- వికసిత్ భారత్‌గా మారాలనే సంకల్పం నెరవేరాలంటే సర్దార్ పటేల్ ఆదర్శాలతో ముందుకు
- 17వ సివిల్ సర్వీసెస్ దినోత్సవంలో ప్రధాని మోడీ

తమ ప్రభుత్వ విధానాలు రానున్న 1000 సంవత్సరాల భవిష్యత్తు నిర్ణయిస్తాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 17వ సివిల్ సర్వీసెస్ దినోత్సవం సందర్భంగా దిల్లీలోని విజ్ఞాన్ భవన్లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, 'భారతదేశ సమగ్ర అభివృద్ధి అంటే ఏ గ్రామం, ఏ కుటుంబం, చివరికి ఏ పౌరుడు కూడా వెనుకబడి ఉండకూడదు' అని మోదీ పేర్కొన్నారు. "మన బ్యూరోక్రసీ, విధాన రూపకల్పన అవుట్డేటెట్ వ్యవస్థల ఆధారంగా పనిచేయదు. అందుకే ఈ రోజు మా ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలు, తీసుకుంటున్న నిర్ణయాలు రానున్న 1000 సంవత్సరాల భవిష్యత్తు ప్రభావితం చేస్తాయి.




6లో

## మే 2న ప్రధాని అమరావతి పర్యటనకు
# కట్టుదిట్టమైన ఏర్పాట్లు



2లో

మే 2న ప్రధానమంత్రి నరేంద్ర మోడి అమరావతి రాజధాని పనుల పునః ప్రారంభించేందుకు రానున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన ఏర్పాట్లపై సోమవారం విజయవాడలోని జలవనరుల శాఖ రైతు శిక్షణా కేంద్రంలో మంత్రుల బృందం సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించింది. ఈసందర్భంగా రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు పూర్తి సమన్వయంతో పని చేయాలని సూచించారు.

# ఇస్రో ఖాతాలో మరో ఘనత



2లో

- స్పేడెక్స్ రెండో డాకింగ్ ప్రక్రియ సక్సెస్
- విజయవంతంగా పూర్తి చేసామన్న భారత అంతరిక్ష శాస్త్రవేత్తలు

## లాభాల బాట పట్టిన సూచీలు



- 79 వేల పైకి సెన్సెక్స్.. బ్యాంక్ నిఫ్టీ ఆల్టైమ్ రికార్డ్
- సెన్సెక్స్ 855, నిఫ్టీ 273 పాయింట్లు చొప్పున లాభం

వివరాలు-5లో

# నేడు విచారణకు కసిరెడ్డి

2లో

రాష్ట్రంలోని వైసీపీ పార్టీ నేతలను మద్యం స్కాం కేసు వెంటాడుతోంది. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న 2019 నుంచి 2024 ప్రభుత్వ హయాంలో మద్యం పాలసీలో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## పరలోకానికేగిన
# పోప్ ఫ్రాన్సిస్

- వాటికన్ సిటీలో సోమవారం మృతి
- సంతాపం ప్రకటించిన ప్రధాని మోడీ
- దేవుని ఆలింగనంలో ఆయన ఆత్మకు శాశ్వత శాంతి



6లో

## కేటీఆర్‌కు
# ఊరట



3లో

- మేడిగడ్డ బ్యారేజీపై డ్రోన్ ఎగురవేశారని కేటీఆర్ సహా మరికొంతమందిపై మహదేవ్పూర్ పోలీస్టేషన్‌లో కేసు
- ఇరిగేషన్ అధికారుల ఫిర్యాదు మేరకు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు
- కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు

# నవ ప్రపంచాన్ని నిర్మిద్దాం

- తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి
- జపాన్ వ్యాపారవేత్తలను ఆహ్వానించిన ముఖ్యమంత్రి
- ఒసాకా ఎక్స్ పోలో ప్రత్యేక ఆకర్షణగా తెలంగాణ పెవిలియన్



3లో

## అంతా ఇంతే!




ఆయన్ని ఇండియాకు రప్పిస్తే హీరోగా నటించే అవకాశం దొరుకుతుంది

## రాష్ట్ర విభజనతో దగాపడ్డ
# 26 కులాలు

- బీసీలో నుండి తొలగించిన 26 కులాలను తిరిగి బీసీలలో చేర్చండి
- లేదంటే ఉద్యమానికి శ్రీకారం చుడతాం
- 26 కులాల ఉద్యమానికి సహకరిస్తున్న డివివి సత్యనారాయణకు అభినందనలు
- 26 కులాల జేఏసీ నేతలు గొల్లు బాబురావు



7లో

## నేడు అగ్నిమాపక శాఖపై హోంమంత్రి సమీక్ష




వడగాల్పులు, తీవ్ర ఎండల నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అప్రమత్తమైంది. హోంమంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖలపై ముందస్తు సమీక్షకు సిద్ధమైంది.

వివరాలు-2లో

## రూ.లక్ష మార్కుకు చేరువలో
# బంగారం ధర..

- ఇక కొనడం కష్టమే నంటున్న సామాన్యులు
- డొనాల్డ్ ట్రంప్ సుంకాల ప్రభావం
- అమెరికా-చైనా మధ్య నడుస్తున్న వాణిజ్య యుద్ధం
- ఫెడరల్ రిజర్వ్ తో వివాదంతో మరింత భారం
- రూ.1,11,000 కి చేరుకున్న కిలో వెండి ధర



5లో

## నేడు అగ్నిమాపక శాఖపై హోంమంత్రి అనిత సమీక్ష



### వడగాడ్పులు, తీవ్ర ఎండల నేపథ్యంలో అప్రమత్తం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వడగాల్పులు, తీవ్ర ఎండల నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అప్రమత్తమైంది. హోంమంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖలపై ముందస్తు సమీక్షకు సిద్ధమైంది. తాడేపల్లిలోని విపత్తు నిర్వహణ సంస్థ కార్యాలయంలో ఉదయం 11గం.లకు ఆ శాఖ ఉన్నతాధికారులతో హోంమంత్రి అనిత సమీక్ష నిర్వహించనున్నారు. వడగాల్పులకు సంబంధించి ప్రజలను అప్రమత్తం చేసి రక్షించుకోవడం, ముందస్తు జాగ్రత్తలు పాటించడం, రాబోయే వర్షాకాలనికి సంసిద్ధత వంటి కీలక అంశాలపై చర్చించనున్నారు. అనంతరం విజయవాడలోని అగ్నిమాపక విభాగం ప్రధాన కార్యాలయంలో ఆ శాఖ ఉన్నతాధికారులతో మధ్యాహ్నం 3గం.లకు హోంమంత్రి అనిత సమావేశమవనున్నారు. పరిశ్రమలు సహా ఎక్కడ అగ్నిప్రమాదం జరిగినా వేగంగా స్పందించి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా సంసిద్ధంగా ఉండేలా సంబంధిత విభాగాన్ని అప్రమత్తం చేసేందుకు హోంమంత్రి సమీక్ష నిర్వహించనున్నారు.

## టీసీఎస్ కు భూములు కేటాయిస్తూ ఉత్తర్వులు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఇటీవల చంద్రబాబు కేబినెట్ భేటీలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా విశాఖలో టీసీఎస్ సంస్థ 1370 కోట్ల పెట్టుబడితో భారీ ఐటీ క్యాంపస్ ఏర్పాటుకు విశాఖ ఐటీ హిల్ నెం.3 వద్ద 21.16 ఎకరాలు భూమి కేటాయిస్తు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. రాబోయే 5 సం.లో విశాఖలో ఈ భారీ ఐటీ క్యాంపస్ టీసీఎస్ నిర్మించనుంది. దీని ద్వారా 12,000 మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. ఒక్క ఏడాది లోపే ఇక్కడ టిసిఎస్ తన కార్యకలపాలను ప్రారంభించనుంది..

# మే 2న ప్రధాని అమరావతి పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మే 2న ప్రధానమంత్రి నరేంద్ర మోడి అమరావతి రాజధాని పనుల వునః ప్రారంభించేందుకు రానున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన ఏర్పాట్లపై సోమవారం విజయవాడలోని జలవనరుల శాఖ రైతు శిక్షణా కేంద్రంలో మంత్రుల బృాఎందం సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించింది. ఈసందర్భంగా రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు పూర్తి సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి వచ్చే వారందరికీ ఎలాంటి అసౌకర్యం కలగని రీతిలో ముఖ్యంగా ఆహారం,తాగునీరు వంటి వసతుల కల్పనలో ఎంత మాత్రం రాజీ పడరాదని అధికారులకు స్పష్టం చేశారు. ప్రధాని సభా ప్రాంగణానికి చేరుకునే రహదారులను మెరుగుపరచాలని మంత్రి కేశవ్ అధికారులకు స్పష్టం చేశారు.

రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి.నారాయణ మాట్లాడుతూ ప్రధాని పర్యటన రోజు ఎక్కడా ట్రాఫిక్ జామ్ లేకుండా చూడాలని పోలీస్ తదితర శాఖల అధికారులను ఆదేశించారు.ప్రధాని సభకు వచ్చే సామాన్య ప్రజలకు ఎక్కడా ఎలాంటి అసౌకర్యం కలగని రీతిలో తాగునీరు, ఆహారం వంటి సౌకర్యాలు కల్పించడంలో ఏమాత్రం రాజీ పడవద్దని స్పష్టం చేశారు. వరకూ చాలా గ్రామీణ రహదారులై ఉన్నందున ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.గతంలో చిలకలూరిపేట,విశాఖపట్నం లలో ప్రధాని పర్యటన సందర్భంగా జరిగిన చిన్న చిన్న పొరపాట్లు వునరావృాఎతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.రాష్ట్ర పౌర సరఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ప్రధాని సభను విజయవంతం చేసేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని చెప్పారు.

ఈసమావేశంలో ప్రభుత్వ

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ మాట్లాడుతూ టెంటటివ్ కార్యక్రమం ప్రకారం మే 2వ తేది మధ్యాహ్నం 3గం.లకు ప్రధానమంత్రి నరేంద్ర మోడి గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారని అక్కడ నుండి హెలికాప్టర్లో రాష్ట్ర సచివాలయం సమీపంలోని హెలీప్యాడ్ కు చేరుకుని అక్కడ నుండి రోడ్డు షో ద్వారా సచివాలయం వెనుక వైపున గల ప్రధాన వేదిక వద్దకు చేరుకుంటారని తెలిపారు. ఈకార్యమానికి సంబంధించి విధులు కేటాయించిన అధికారులు వారి టీంలతో కలిసి ఆయా పనులు సక్రమంగా జరిగేలా చూసుకోవాలని చెప్పారు. ఈకార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లు ఇతర ఏవిధమైన సమస్యలున్నా నోడలు అధికారి వీరపాండ్యన్ తో సమన్వయం చేసుకుని వాటిని పరిష్కరించుకోవాలని చెప్పారు.

ప్రధానమంత్రి కార్యక్రమాల పర్యవేక్షణ నోడలు అధికారి వీరపాండ్యన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రధాని పర్యటన ఏర్పాట్లను వివరిస్తూ టెంటటివ్ కార్యక్రమం ప్రకారం మే 2వ తేది మధ్యాహ్నం 3గం.లకు ప్రధాన మంత్రి గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారని వివరించారు. తదుపరి హెలికాప్టర్లో రాష్ట్ర సచివాలయం వద్ద గల హెలీప్యాడ్ కు 3.20గం.లకు చేరుకుంటారని తెలిపారు. అనంతరం అక్కడ నుండి ప్రధాన వేదిక వరకు సుమారు 1.2 కి.మీల పొడవునా రోడ్డు షో నిర్వహిస్తారని వివరించారు.రోడ్డుషోలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని స్వాగతం పలికేలా ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు.అంతేగాక సాంస్కృాఎతిక బృాఎందాల ప్రదర్శన ద్వారా స్వాగతం పలుకుతారని పేర్కొన్నారు.3.35గం.లకు సభా వేదిక వద్ద ఏర్పాటు చేసిన అమరావతి ఫెవిలియన్ కు చేరుకుంటారని తదుపరి 3.45గం.లకు కార్యక్రమాలు ప్రారంభం అవుతాయని వివరించారు. సాయంత్రం 5గం.ల ప్రాంతంలో ప్రధాని హెలీప్యాడ్ కు చేరుకుని హెలికాప్టర్లో గన్నవరం విమానాశ్రయానికి చేరుకుని విమానంలో బయలుదేరి వెళతారని అన్నారు.మొత్తం మీద సుమారు రెండు గంటల పాటు సాగే ప్రధాని పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు విస్తృాఎత ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు.

ప్రధాని పర్యటనకు సంబంధించి 10 పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసి అక్కడ తాగునీరు తదితర ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు.వివిఐపిలకు కరకట్ట, సీడ్ యాక్సిస్ రోడ్లను ప్రత్యేకంగా కేటాయించడం జరుగుతుందని తెలిపారు. అంతేగాక సామాన్య ప్రజలు సభా ప్రాంగణానికి చేరుకునేందుకు వీలుగా విజయవాడ నుండి మరో రెండు రూట్లు,గుంటూరు నుండి నాలుగు రూట్లను, మరికొన్ని తాత్కాలిక రూట్లను కూడా ట్రాఫిక్ కు అంతరాయాలు లేని విధంగా తీర్చిదిద్దనున్నట్టు పేర్కొన్నారు.ఆయా రోడ్లన్నీ పాట్ హోల్ ఫ్రీ రోడ్లుగా తీర్చి దిద్దాలని ఆర్ అండ్బి అధికారులకు సూచించారు. ఆయా రోడ్లపై గల వివిధ బాటిల్ నెక్స్ ను సరి చేయాలని చెప్పారు.వివిధ జిల్లాల నుండి సభకు తీసుకువచ్చే వారందరికీ అల్పాహారం,తాగునీరు, మజ్జిగ,పండ్లు,భోజనం వంటివి పంపిణీ చేయాలని సంబంధిత ఇన్చార్జులకు సూచించారు.ఈవిషయంలో రాజీ పడవద్దని ఎక్కడా ఫిర్యాదులు రాకుండా చుసుకోవాలన్నారు.

ఈనెల 29 సాయంత్రానికి మొత్తం ఏర్పాట్లన్నీ పూర్తి చేయాలని ఆయా అధికారులకు చెప్పారు.30వ తేదీన రిహార్సల్ ఉంటుందని, తదుపరి ఎస్పిజి రిహార్సల్స్ ఉంటాయని తెలిపారు. ఏర్పాట్లకు సంబంధించి ఆయా అధికారులకు కేటాయించిన పనులను వారి బృాఎందాలతో సక్రమంగా జరిగేలా చూసుకోవాలని ప్రతి రోజు పర్యటించి పనులు సక్రమంగా జరిగేలా చూడాలని చెప్పారు.

అంతేగాక ఏర్పాట్లకు సంబంధించి ప్రతి రోజు సా.4గం.లకు డైలీ నివేదికను సమర్పించాలని వీరపాండ్యన్ చెప్పారు.

ఈసమావేశంలో జిఏడి ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా,ఎంఏయుడి ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్, సిఆర్డిఏ కమీషనర్ కె.కన్నబాబు,అదనపు పోలీసు డైరెక్టర్ జనరల్ మదుసూధన్ రెడ్డి,ఎన్టిఆర్,కృాఎష్ణా,గుంటూరు జిల్లాల కలెక్టర్లు లక్ష్మిష, బాలాజీ,నాగలక్ష్మి,వివిధ శాఖల అధికారులు,పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యున్నత డిజైన్లతో గుంటూరులో
# శంకర విలాస్ బ్రిడ్జి నిర్మాణం

- కేంద్ర కమ్యూనికేషన్ శాఖ సహాయం మంత్రి మంత్రి పెమ్మసాని
- అతి త్వరలో నిర్మాణం పూర్తి చేస్తాం
- భవనాలు కోల్పోయిన వారికి పరిహారం అందజేత



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : నగరంలో శంకర్ విలాస్ వద్ద ఆర్వోబీని అత్యుత్తమ డిజైన్లతో అందరికీ ఆమోదయోగ్యంగా అతి తక్కువ కాలంలోనే ఖచ్చితంగా నిర్మాణం చేపట్టనున్నామని, అనవసర అపోహాలకు గురి కాకుండా ప్రజలు సహకరించాలని కేంద్ర గ్రామీణాభివృాఎద్ధి మరియు కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం గుంటూరు నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశమందిరంలో శంకర్ విలాస్ ఆర్వోబీ నిర్మాణ ప్రభావిత భవనాల యజమానులకు నిర్మాణ పరిహారం అందించే కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృాఎద్ధి మరియు కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ , జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, నగరపాలక సంస్థ కమిషనర్ వులి శ్రీనివాసులు, నగరపాలక సంస్థ ఇన్ చార్జి మేయరు షేక్ సజీలా, శాసనసభ్యులు నసీర్ అహ్మద్, గళ్లా మాధవి, బూర్ల రామాంజనేయులు, రాష్ట్ర ఏపీఐడీసీ చైర్మన్ డేగల ప్రభాకర రావుతో కలసి పాల్గొన్నారు. ఆర్వోబీ నిర్మాణ ప్రభావిత భవనాల యజమానులలో తొలుత సమ్మతి తెలిపిన 21 మందికి సంబంధించిన నిర్మాణాల నష్టపరిహారం నిమిత్తం రూ. 71 లక్షల చెక్కులను కేంద్ర గ్రామీణాభివృాఎద్ధి మరియు కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ అందించారు. ఈ సంధర్భంగా కేంద్ర మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ శంకర్ విలాస్ బ్రిడ్జ్ నిర్మాణానికి అతితక్కువ కాలంలోనే అన్ని రకాల అనుమతులు , నిధులు మంజూరు చేయటం జరిగిందన్నారు. గతంలో నగరంలో నందివెలుగు రోడ్డులో ఆర్వోబీని 2014 లో మంజూరు చేస్తే పనులు ప్రారంభించటానికి 2017 వరకు సమయం పట్టిందని, కానీ శంకర్ విలాస్ బ్రిడ్జ్ నిర్మాణానికి అవరమైన అన్ని ప్రక్రియలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకారంతో జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కమిషనర్లు సమన్వయంతో ఆరు నెలల్లోనే పూర్తి చేయటం జరిగిందన్నారు.

.ఆర్వోబీ నిర్మాణంపై కొంత మంది కావాలని అపోహాలు సృాఎష్టిస్తున్నారని, రహదారి విస్తరణ కోసం అక్కడ జీవనోపాధి పొందుతున్నవారికి కొంత ఇబ్బంది జరుగుతుందని కానీ విశాలదృాఎక్పథంతో అర్థం చేసుకొని స్థలాలు ఇవ్వటానికి స్వయంగా వచ్చి సమ్మతించిన భవన యజమానులకు కూటమి ప్రభుత్వం తరువున మనస్ఫూర్తిగా అబినందనలు తెలువుతున్నామన్నారు. ప్రభుత్వం నష్టం వాటిల్లే భవన యజమానులకు సాధ్యం అయినంత వరకు పరిహారం అందిస్తుందన్నారు. ప్రజలను అయోమయానికి గురిచేసే లేనిపోని అర్ధం పర్ధం లేని ఆరోపణలు తీసుకువచ్చి అపోహలు కల్పించవద్దన్నారు.అయితే అక్కడ కొంత మంది తెలపిన అభ్యంతరాలపై అధికారులతో నాలుగు సార్లు సమావేశం నిర్వహించి, అన్ని సమస్యలకు పరిష్కారం చూపటం జరిగిందన్నారు.

### అనంతబాబు డ్రైవర్ హత్య కేసు
## ప్రత్యేక బృందం విచారించాలి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కాకినాడ. వైకాపా నేత అనంతబాబు చేతిలో డ్రైవర్ సుబ్రహ్మణ్యం దారుణ హత్యకు గురైనట్లు ఆరోపణలు ఉన్న నేపథ్యంలో అతడి తల్లిదండ్రులను విశ్రాంత డీజీపీ ఏబీ వెంకటేశ్వరరావు కలిశారు. 2022 మే 20న జరిగిన ఈ హత్య ఏపీ వ్యాప్తంగా తీవ్ర సంచలనం సృాఎష్టించిన సంగతి తెలిసిందే. సుబ్రహ్మణ్యం తల్లిదండ్రులను పరామర్శించిన అనంతరం ఏబీవీ మీడియాతో మాట్లాడారు. ఈ కేసులో జరిగినంత లోపభూయిష్టమైన దర్యాప్తును తన 35 ఏళ్ల ఉద్యోగ జీవితంలో ఎప్పుడూ చూడలేదన్నారు. దళిత యువకుడు చనిపోయాడు న్యాయం చేయాలన్న ఆలోచన లేకుండా, కేసు వీగిపోయేలా నివేదికలు ఇచ్చారు. ఎస్ఐఆర్కి, ఛార్జ్ షీటికి సంబంధం లేదు. మధ్యవర్తులు చెప్పేదానికి, ఎస్పీ వాదనకు పొంతన లేదు. ఛార్జిషీటు దానంతట అదే వీగిపోయేలా, కేసు కొట్టేసేలా ఈ కేసును నీరుగార్చారు. ఆంధ్రప్రదేశ్ పోలీస్ చరిత్రలోనే ఒక మచ్చగా మిగిలిపోయే దర్యాప్తు ఇది..న్యాయస్థానం అనుమతితో ఓ ప్రత్యేక బృాఎందాన్ని ఏర్పాటు చేసి.. మళ్లీ మొదటి నుంచి విచారణ చేపట్టాల్సిన అవసరముంది. ఈ విషయమై కాకినాడ కలెక్టర్, ఎస్పీకి పిర్యాదు చేయడానికి వచ్చాను. కాకినాడలో ఓ అపార్ట్మెంట్ లో పని చేసుకునే కుటుంబం.. బెదిరింపులకు భయపడి ఒక మారుమూల పల్లెలో నాలుగు ఇళ్లల్లో పాచిపనులు చేసుకునే పరిస్థితి వచ్చింది. ప్రభుత్వం ఈ కుటుంబానికి న్యాయం చేయాలి అని ఏబీవీ అన్నారు.

### బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో 24 నుంచి
# ఆన్ లైన్ ఉచిత డీఎస్సీ కోచింగ్



- మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలపై మంత్రి హర్షం
- డీఎస్సీ అభ్యర్థులతో కలిసి చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం
- ఇప్పటికే 26 జిల్లాల్లోనూ ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్ల నిర్వహణ
- ఆన్ లైన్ కోచింగ్‌కు ఏర్పాట్లు పూర్తి
- ఇప్పటికే అభ్యర్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ
- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఈ నెల 24వ తేదీ నుంచి బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆన్ లైన్ ద్వారా ఉచిత డీఎస్సీ కోచింగ్ ఇవ్వనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. ఇప్పటికే అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కూడా స్వీకరించామని తెలిపారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో సత్యసాయి జిల్లా సోమందేపల్లిలోని వెలుగు కార్యాలయంలో సీఎం చంద్రబాబు చిత్రపటానికి డీఎస్సీ అభ్యర్థులతో కలిసి సోమవారం మంత్రి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, టీడీపీ ప్రభుత్వాల హయాంలో విద్యా వ్యవస్థను బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రిగా నారా లోకేశ్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి విద్యా రంగంలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. ముఖ్యంగా గత ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీని సీఎం చంద్రబాబు నిలబెట్టుకున్నారన్నారు. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ నిర్వహిస్తామని చెప్పారని, చెప్పినట్లుగానే సీఎంగా చంద్రబాబునాయుడు బాధ్యతలు చేపట్టినప్పుడు మొదటి ఫైల్ పై 16,347 టీచర్ పోస్టుల భర్తీకి తొలి సంతకం చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఇప్పటికే టెట్ కూడా నిర్వహించామన్నారు. వచ్చే జూన్ నాటికి డీఎస్సీ నిర్వహించడంతో పాటు ఎంపికైన అభ్యర్థులకు అపాయింట్ మెంట్ ఆర్డర్లు కూడా ఇవ్వనున్నామన్నారు. తమది చేతల ప్రభుత్వమని మరోసారి రుజువైందని మంత్రి సవిత తెలిపారు.

సీఎం చంద్రబాబుకు, లోకేశ్ కు థ్యాంక్స్

తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తు రూపొదిద్దుకుంటుందని భావిస్తూ, టీడీపీ ప్రభుత్వాలు విద్యా వ్యవస్థ అభివృాఎద్ధికి అధిక ప్రాధాన్యమిస్తున్నాయని మంత్రి సవిత తెలిపారు. రాష్ట్ర చరిత్రలో 1.80 లక్షల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిన ఘనత తమ ప్రభుత్వాలకే చెందుతాయన్నారు. ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ విధానం తెచ్చింది కూడా సీఎం చంద్రబాబునాయుడుదేనని మంత్రి గుర్తు చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, మెగా డీఎస్సీ నిర్వహణకు శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. సీఎం చంద్రబాబుకు, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ కు డీఎస్సీ అభ్యర్థులతో కలిసి మంత్రి సవిత ధన్యవాదాలు తెలిపారు.

మెగా పేరుతో జగన్ దగా

డీఎస్సీ నిర్వహిస్తామంటూ నిరుద్యోగ యువతను జగన్ దగా చేశారని మంత్రి సవిత మండిపడ్డారు. అయిదేళ్ల పాటు అదిగో...ఇదిగో అంటూ కాలయాపన చేసి, ఒక్క ఉపాధ్యాయ పోస్టు కూడా భర్తీ చేయలేదన్నారు. చివరికి ఎన్నికలకు మూడు నెలల ముందు డీఎస్సీ నోటిఫికేషన్ అంటూ హడావిడి చేసి చేతులు దులుపుకున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. జగన్ అసమర్థ కారణంగా ఎంతో విలువైన అయిదేళ్ల కాలాన్ని నిరుద్యోగ యువకులు కోల్పోయారని మంత్రి సవిత ఆవేదన వ్యక్తంచేశారు. కరోనా సమయంలో ఉపాధ్యాయులను ప్రభుత్వ మద్యం దుకాణాల వద్ద కాపాలా ఉంచిన ఘనుడు జగన్ అని మండిపడ్డారు.

24 నుంచి ఆన్ లైన్ ద్వారా ఉచిత డీఎస్సీ కోచింగ్

డీఎస్సీ ద్వారా అత్యధిక ఉపాధ్యాయ పోస్టులు బీసీ అభ్యర్థులే సాధించాలన్నది సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమని మంత్రి సవిత వెల్లడించారు. అందుకనుగుణంగా బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా 26 జిల్లా కేంద్రాల్లోనూ ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లు నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ కేంద్రాల ద్వారా 5,200 మందికి ఉచిత డీఎస్సీ శిక్షణతో పాటు కోచింగ్ సమయంలో నెలకు రూ.1500ల స్టయిఫండ్, మెటీరియల్ కోసం మరో అదనంగా రూ.1000 అందజేసినట్లు తెలిపారు. గృాఎహిణులు, ఇతర అభ్యర్థుల కోసం ఆన్ లైన్ ద్వారా ఉచిత డీఎస్సీ కోచింగ్ అందజేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీనిలో భాగంగా ఇప్పటికే అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించామన్నారు. ఈ నెల 24 నుంచి ఆన్ లైన్ ద్వారా డీఎస్సీ కోచింగ్ నిర్వహణా కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఈ సందర్భంగా పలువురు డీఎస్సీ అభ్యర్థులు మాట్లాడుతూ, ఇచ్చిన మాటకు కట్టుడుతూ సీఎం చంద్రబాబునాయుడు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడంపై హర్షం వ్యక్తంచేశారు. థాంక్యూ సీఎం సార్ అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ముక్తకంఠంతో ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి లోకేశ్ కు, మంత్రి సవితకు కృాఎతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు డీఎస్సీ అభ్యర్థులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విచారణకు కసిరెడ్డి

### సిట్ అధికారులకు సమాచారం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలోని వైసీపీ పార్టీ నేతలను మద్యం స్కాం కేసు వెంటాడుతోంది. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న 2019 నుంచి 2024 ప్రభుత్వ హయాంలో మద్యం పాలసీలో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇందులో వైసీపీ నేత రాజ్ కసిరెడ్డి కీలకంగా వ్యవహరించినట్లు అధికారులు గుర్తించారు. దీంతో ఆయన విచారణకు హాజరు కావాలని సిట్ అధికారులు ఇప్పటికే నాలుగు సార్లు నోటీసులు జారీ చేశారు. ఈ క్రమంలో కసిరెడ్డి ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్చించారు.అయితే ఆయన బెయిల్ పిటిషన్ విచారణను హైకోర్టు వాయిదా వేసింది. దీంతో ఎవరూ ఊహించని విధంగా కసిరెడ్డి సిట్ నోటీసులకు స్పందించారు. మంగళవారం 12 గంటలకు విచారణకు హాజరవుతానని సిట్ అధికారులకు సమాచారం అందించారు. కాగా ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ఎంపీ విజయ సాయి రెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి ఇప్పటికే సిట్ విచారణకు హాజరయ్యారు. రేవు కసిరెడ్డి కూడా విచారణకు హాజరవుతానని చెప్పడంతో ఎమ్ జరుగుతుందోనన్న టెన్షన్ వైసీపీ నేతల్లో నెలకొంది.

# ఉద్యోగం పేరుతో 10 లక్షలకు టోకరా...

- టీడీపీ నాయకుడి ఇంటి స్థలాన్ని కబ్జా చేసిన వైసీపీ ఎంపీటీసీ, ఆయన బంధువులు
- వైసీపీ నేతలకు అధికారులు సహకరిస్తున్నారంటూ.. వారిపై చర్యలకు వినతి
- అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ గొట్టిముక్కల రఘురామరాజు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణలో స్థలాల కబ్జాలు, ఆర్థిక నేరాలు వంటి వినతులే అధికంగా వస్తున్నాయి. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఉద్యోగం ఇప్పిస్తానని రూ.10 లక్షలకుపైగా టోకరా వేసిన ఉదంతం చర్చనీయాంశం అయ్యాయి. వివరాలు ఇవి నెల్లూరు జిల్లా వింజమూరు మండలానికి చెందిన గురిజాల వాసు నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలు ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ గొట్టిముక్కల రఘురామరాజులకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తాను వింజమూరు టీడీపీ పార్టీ యూనిట్ ఇంఛార్జిగా ఉన్నానని.. తమకు ఇల్లు లేకపోవడంతో ఇంటి స్థలానికి అర్జీ పెట్టుకోగా.. గత టీడీపీ ప్రభుత్వంలో స్థలాన్ని మంజూరు చేస్తే తాము బేస్ మట్టం వరకు ఇంటిని నిర్మించుకున్నామని.. ఆ స్థలాన్ని వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చాక ఆ పార్టీ ఎంపీటీసీ షేక్ కాలేషా అతని బంధువులు ఆక్రమించుకున్నారని.. అప్పుడు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని... ఆ స్థలాన్ని వైసీపీ నేతలకు కట్టబెట్టాలని ప్రయత్నించగా తాము లోకాయుక్తకు వెళ్లామని.. దీనిపై అధికారులు తప్పుడు నివేదికలు పంపారని.. తప్పుడు నివేదికలు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నంద్యాల జిల్లా జలదుర్గంకు చెందిన షేక్ రమిజాబి గ్రీవెన్స్ లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ... తన కుమారుడికి ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి తన బావ వలి తమ వద్ద రూ. 10 లక్షలకు పైగా తీసుకొని మోసం చేశాడని.. అతని నుండి డబ్బులు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. గుంటూరు జిల్లా తాడికొండ మండలం పొన్నెకల్లు గ్రామానికి చెందిన హనుమంతరావు గ్రీవెన్స్ లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ భూమిని ఆన్ లైన్ చేసి సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం తుర్లపాడు గ్రామానికి చెందిన వేల్పుల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేస్తూ వేల్పుల శ్రీను అనే రౌడీషీటర్ తమ పొలాన్ని ఆక్రమించుకున్నాడని.. అతని నుండి తమ పొలాన్ని విడిపించాలని విజ్ఞప్తి చేశాడు. విశాఖ జిల్లా భీమిలి మండలం టి. నగర్ పాలెంకు చెందిన వెంకట గోపాలకృాఎష్ణారెడ్డి మాట్లాడుతూ.. తన తండ్రి కొనుగోలు చేసిన భూమిని కారుభుక్త వెంకట్రావు అనే వ్యక్తి రికార్డులు తారుమారు చేశాడని దీనిపై విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశాడు. అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లె మండలం అనంతవురం గ్రామానికి చెందిన తుమ్మల రామకృాఎష్ణ గ్రీవెన్స్ లో నేతలకు ఫిర్యాదు చేస్తూ.. తమ గ్రామంలోని ప్రభుత్వ భూములకు వైసీపీ నేతలు అక్రమ పట్టాలు తెచ్చుకోగా.. అవి బోగస్ పట్టాలని కలెక్టర్ వాటిని రద్దు చేస్తే.. క్రింది స్థాయిలో అధికారులకు లంచాలు ఇచ్చి మళ్లీ వైసీపీ నేతలు భూములను ఆన్ లైన్ చేసుకున్నారని దీనిపై విచారించి చర్యలు తీసుకోవాలన్నారు. కాకినాడ జిల్లా ఏలేశ్వరంకు చెందిన జి. సత్యవతి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ తన కుమారుడిని హత్య చేస్తే.. తాము పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేస్తే పోలీసులు కేసు తీసుకోవడం లేదని.. పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

## మరో వారం వంశీ ఎదురుచూడాల్సిందే

### బెయిల్ పిటిషన్‌ను వాయిదా వేసిన హైకోర్టు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఓ రేంజ్ లో రెచ్చిపోయిన గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి కూటమి ప్రభుత్వంలో వరుస షాకులు తప్పడం లేదు. ముఖ్యంగా గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసుతో పాటు ఈ కేసులో సాక్షిగా ఉన్న సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేసి సాక్ష్యాలు తారుమారు చేసేందుకు ప్రయత్నించడం, స్థలం ఆక్రమణ కేసుల్లో ఆయనపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. దీంతో వంశీ రిమాండ్ ను కోర్టు ఎప్పటికప్పుడు పొడిగిస్తూనే ఉంది. ఈ నేపథ్యంలో ఆయన బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. వల్లభనేని వంశీ తనపై దాఖలు అయిన మూడు కేసుల్లో ఒకటైన స్థలం కబ్జా కేసులో బెయిల్ కోరుతూ దాఖలు చేసిన పిటిషన్ ఇవాళ మరోసారి విచారణకు వచ్చింది. అయితే ప్రభుత్వ లాయర్ దీనిపై ప్రభుత్వం స్పందన తీసుకుని చెప్తానని కోర్టుకు తెలిపారు. దీంతో వంశీ బెయిల్ పిటిషన్ పై నిర్ణయాన్ని హైకోర్టు వారం రోజులకు వాయిదా వేసింది. దీంతో మరో వారం రోజుల పాటు వంశీకి బెయిల్ కోసం ఎదురుచూపులు తప్పడం లేదు.

ఇప్పటికే తనపై దాఖలైన మూడు కేసుల్లో పోలీసులు వరుసగా పీటీ వారెంట్లను దాఖలు చేశారు. అలాగే కస్టడీలోకి తీసుకుని విచారణ కూడా జరిపారు. దీంతో విచారణకు సహకరిస్తాననే షరతుతో తనకు బెయిల్ ఇవ్వాలని వంశీ కోరుతున్నారు. అయితే ప్రభుత్వం దీనిపై వెంటనే స్పందించకుండా ఆలస్యం చేస్తోంది. ఈ నేపథ్యంలో హైకోర్టు కూడా తమ నిర్ణయాన్ని వాయిదా వేసుకోవాల్సి వచ్చినట్లు తెలుస్తోంది. వచ్చే వారం వంశీ బెయిల్ పై ప్రభుత్వ స్పందన ఆధారంగా హైకోర్టు తమ నిర్ణయం ప్రకటించనుంది.

### జగన్ రెడ్డి పాలనలో ఉపాధ్యాయ నియామకాలు గుండు సున్నా
# ఒక్క పోస్టు కూడా భర్తీ కాలేదు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ, జగన్ రెడ్డి నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ప్రజలు జగన్ రెడ్డిని కేవలం 11 సీట్లకు పరిమితం చేసి, ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా స్పష్టమైన తీర్పు ఇచ్చారని ఆమె అన్నారు. అయినా వైసీపీ పార్టీ ఆత్మపరిశీలన చేసుకోకుండా, రాష్ట్రంలో అనవసర రాద్ధాంతం సృాఎష్టిస్తోందని ఆమె మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీ మేరకు 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేస్తే, దాన్ని జీర్ణించుకోలేని జగన్ రెడ్డి సోషల్ మీడియాలో ఫేక్ డీఎస్సీ పోస్టుల పేరిట తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అత్యధికంగా ఉపాధ్యాయ నియామకాలు ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని, మొత్తం 1,96,000 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిన ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు అని ఆమె గుర్తు చేశారు.

వైసీపీ పాలనలో ఉపాధ్యాయులను అవమానించారని ఆమె ఆరోపించారు. గౌరవప్రదమైన ఉపాధ్యాయ వృాఎత్తిని అవమానిస్తూ, గురువులను మద్యం దుకాణాల వద్ద కాపలాగా నిలబెట్టారని, మరుగుదొడ్లు శుభ్రం చేయించారని, సిఫార్సు బదిలీల పేరుతో రూ.50 కోట్లు అక్రమంగా వసూలు చేశారని ఆమె తీవ్రంగా విమర్శించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని సరిగా అమలు చేయలేక, ఉపాధ్యాయులపై అనవసర పని ఒత్తిడి తెచ్చారని, ఒక్క నెల కూడా సకాలంలో జీతాలు చెల్లించలేని దుర్మార్గమైన చరిత్ర వైసీపీదని ఆమె దుయ్యబట్టారు. 1998, 2018, 2019 సంవత్సరాల్లో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసినట్లు వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని, ఆ సమయంలో అధికారంలో ఎవరున్నారో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలని ఆమె సవాల్ విసిరారు. జగన్ రెడ్డి పాలనలో ఉపాధ్యాయ నియామకాలు పూర్తిగా గుండు సున్నా అని, ఒక్క పోస్టు కూడా భర్తీ చేయలేదని ఆమె స్పష్టం చేశారు. వైసీపీ యొక్క తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తూ, రాష్ట్రంలో అసత్య ప్రచారాలతో గందరగోళం సృాఎష్టిస్తున్న వైసీపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## ఆర్టీసీ బస్‌లో జన్మించిన చిన్నారికి జీవితకాలం ఉచిత బస్ పాస్

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః టీజీఎస్ఆర్టీసీ బస్సులో పురిటినొప్పులతో బాధపడుతున్న గర్భిణి కాన్పుకు సాయం చేసి మానవత్వం చాటుకున్న హైదరాబాద్-2 డిపోనకు చెందిన కండక్టర్ రాజ్ కుమార్, ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్ వేణుగోపాల్, ఆశా కార్యకర్త మల్లి కాంతమ్మను టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం అభినందించింది. హైదరాబాద్ బస్ భవన్ లో సోమవారం ఉన్నతాధికారులతో కలిసి సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ వారిని ఘనంగా సన్మానించారు. ఆర్టీసీ బస్సులో జన్మించిన చిన్నారికి జీవిత కాలంపాటు రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా ప్రయాణించేలా బస్ పాస్ ను అందిస్తున్నట్లు ప్రకటించారు. బస్ లో కాన్పు చేసిన ఆశా కార్యకర్త మల్లి కాంతమ్మకు డీలక్స్, సూపర్ లగ్జరీ సర్వీసుల్లోనూ ఏడాది పాటు ఉచితంగా ప్రయాణించే బస్ పాస్ను జారీ చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్-కొల్లాపూర్ రూట్ ఎక్స్ ప్రెస్ బస్సులో సువర్ణ అనే గర్భిణి నాగర్ కర్నూల్ లో వైద్య పరీక్షలు ముగించుకుని ఈ నెల 15న సొంతూరికి తిరుగుపయనమయ్యారు. మార్గమధ్యంలో పెద్ద కొత్తపల్లి మండలం అదిరాల గ్రామ సమీపంలోకి బస్సు రాగానే ఆమెకు ఒక్కసారిగా పురిటినొప్పులు వచ్చాయి. ఆ సమయంలో గర్భిణి వెంట ఆశా కార్యకర్త మల్లి కాంతమ్మ ఉన్నారు. ఈ విషయాన్ని ఆశా కార్యకర్త గుర్తించి కండక్టర్, ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్ రాజ్ కుమార్ కు సమాచారం అందించారు. వారు వెంటనే అప్రమత్తమై బస్సును పక్కకు ఆపారు. ప్రయాణికులకు అందరినీ కిందకు దింపారు. ఆశా కార్యకర్త మల్లి కాంతమ్మ ఆమెకు పురుడుపోశారు. ఆడ బిడ్డకు సువర్ణ జన్మనిచ్చారు. 108 అంబులెన్స్ సాయంతో తల్లీబిడ్డను వారు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సమయస్ఫూర్తితో వ్యవహరించిన కండక్టర్ రాజ్ కుమార్, ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్ వేణుగోపాల్, ఆశా కార్యకర్త మల్లి కాంతమ్మను టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ ప్రశంసించారు. ఆపద సమయంలో సేవాతత్పరతను ఆర్టీసీ సిబ్బంది చాటుతుండటం గొప్ప విషయమని అన్నారు.

***గ్రూప్-1 ర్యాంకర్ కు సన్మానం :*** గ్రూప్-1లో ప్రతిభ కనబరిచిన గోర్ల సుమశ్రీని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం అభినందించి.. సన్మానించింది. . ఆమె తండ్రి గోర్ల కృష్ణయ్య వనపర్తి డిపోలో గతంలో కండక్టర్ గా విధులు నిర్వర్తించారు. కరోనా కాలంలో మరణించారు. ఆయన కూతురు గ్రూప్-1లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారని తెలుసుకుని.. ఆమెను టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ సన్మానించారు.

# నవ ప్రపంచాన్ని నిర్మిద్దాం



● తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి ● జపాన్ వ్యాపారవేత్తలను ఆహ్వానించిన ముఖ్యమంత్రి

● ఒసాకా ఎక్స్ పోలో ప్రత్యేక ఆకర్షణగా తెలంగాణ పెవిలియన్

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జపాన్ వేదికగా ప్రపంచానికి చాటి చెప్పారు. ఒసాకాలో జరిగిన వరల్డ్ ఎక్స్ పోలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం పాలుపంచుకుంది. వివిధ రంగాలకు చెందిన వ్యాపార వేత్తలు, పారిశ్రామికవేత్తలతో విడివిడిగా సమావేశమైంది. వివిధ రంగాల్లో రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వారితో చర్చించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఒసాకాలో జరుగుతున్న వరల్డ్ ఎక్స్ పోలో దేశంలోనే మొదటి రాష్ట్రంగా తెలంగాణ పాలుపంచుకోవటం గర్వంగా ఉందని అన్నారు. తెలంగాణ, జపాన్ల మధ్య ఉన్న చారిత్రక స్నేహాన్ని దీర్ఘకాల భాగస్వామ్యంగా మార్చుకుందామని పిలుపునిచ్చారు. కొత్త ఆవిష్కరణలతో భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనకు కలిసి పనిచేద్దామనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. ప్రభుత్వం అనుసరిస్తున్న స్థిరమైన విధానాలు, సులభతర పారిశ్రామిక విధానం, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు తెలంగాణలో ఉన్నాయన్నారు. హైదరాబాద్కు రండి.. మీ ఉత్పత్తులు తయారు చేయండి.. భారత మార్కెట్తో పాటు ప్రపంచంలోని వివిధ దేశాలకు ఎగుమతి చేసేందుకు తెలంగాణను గమ్యస్థానంగా ఎంచుకొండి.. అని జపాన్ కంపెనీలను సీఎం తెలంగాణకు ఆహ్వానించారు. తెలంగాణకు జపాన్ మధ్య చక్కటి సంబంధాలున్నాయని, ఒసాకా బేలో సూర్యోదయం లాంటి కొత్త అధ్యాయం తెలంగాణలో ప్రారంభమవుతోందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. తెలంగాణతో పాటు ఒసాకా, ప్రపంచంతో కలిసికట్టుగా అద్భుతమైన భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ఐటీ, బయో టెక్నాలజీ రంగాల్లో తెలంగాణ ఇప్పటికే ప్రత్యేకమైన గుర్తింపు సాధించిందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. వీటితో పాటు ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, టెక్స్టైల్స్ రంగాల పరిశ్రమలకు ఉన్న అనుకూలతలను వివరించారు. హైదరాబాద్ లో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని, ఎకో, ఎనర్జీ, స్మార్ట్ మొబిలిటీ, సర్క్యులర్ ఎకానమీపై ఈ సిటీ ఆధారపడుతుందన్నారు. జపాన్కు చెందిన మారుబెని కార్పొరేషన్తో ఫ్యూచర్ సిటీలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ చుట్టూ 370 కిలోమీటర్ల రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్), రేడియల్ రోడ్లతో పాటు ఆర్ఆర్ఆర్కు ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) మధ్య ఉన్న జోన్లో ఎలక్ట్రిక్ వాహనాలు, ఎనర్జీ స్టోరేజ్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్స్, ఏరోస్పేస్ పరిశ్రమలకు అనువైన వాతావరణం ఉందన్నారు. ఎగుమతులకు వీలుగా సమీప ఓడరేవుతో అనుసంధానించే డ్రై పోర్ట్ ను తెలంగాణలో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. మూసీ పునరుజ్జీవనంలో భాగంగా నది పొడవునా 55 కిలోమీటర్ల అర్బన్ గ్రీన్ వే అభివృద్ధి చేసేందుకు టోక్యో, ఒసాకా నగరాలను చూసి ఎంతో నేర్చుకోవాల్సి ఉందని అన్నారు.నైపుణ్యాల శిక్షణతో పాటు నాణ్యత, క్రమశిక్షణకు అద్దం పట్టేలా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ ఏర్పాటు చేశామని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ అన్నారు. ఈ యూనివర్శిటీ రాష్ట్రంలో ఉపాధి, వ్యాపార అవకాశాలను రెట్టింపు చేస్తుందన్నారు.

Muthoot Money

GOLD AUCTION NOTICE

GSTN - 37AABCM5816A1ZU

Registered Office: Muthoot Money Limited, Corporate office, #3-6-2/1/1, 3rd Floor, Grandpa's Royal Mansion, Hyderabad, Telangana 500029

కంపెనీ యొక్క క్రింద తెలుపబడిన బ్రాంచిలనుండి మీరు పొందిన గోల్డ్ లోను యొక్క గడువు మించినప్పటికీ మీరు ఎటువంటి బకాయి చెల్లింపులు జరుపలేదు. అలానే పలుమార్లు నోటీసులు పంపించినప్పటికీ మీరు స్పందించలేదు మరియు చెల్లింపులు జరుపలేదు. అందు కారణంగా మీ యొక్క బంగారు ఆభరణాలను ఆయా బ్రాంచీలలో 29.04.2025, 10 AM అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు నిర్ణయించినారు. ఏదైనా కారణంచేత తెలుపబడిన తేదీలో వేలం జరగని పక్షాన, వేలందారుడు మీకు ఎటువంటి తదుపరి నోటీసు జారీచేయకుండా వేలమును వాయిదా వేసి తిరిగి వేలమును క్రింద తెలిపిన 2 వ వేలం తేదీలో లేదా తదుపరి ఏదైనా తేదీలలో క్రింద తెలిపిన చిరునామా వద్ద వేలం నిర్వహించడానికి అర్హత కలిగి ఉంటారు. వేలం తేదీలలో ఏమైనా మార్పులు ఉంటే జరపబడు స్థలంలో ఆ విషయం ప్రచురించబడును.

2 వ వేలం తేదీ: 06.05.2025, 12:00 PM, వేలం జరుగు చిరునామా: MUTHOOT MONEY LTD, D NO: 25-313-314,NEAR ICICI BANK, BUTTAIAHPETA ,KRISHNA-DIST,Andhra pradesh-521001

Spurious and Low quality ornaments: MACHILIPATNAM(0320):MAL-144,MHL-22,MHL-193,MSL-192,MSL-371, GAMPALAGUDEM(0466):MSL-58

2 వ వేలం తేదీ: 06.05.2025, 12:00 PM, వేలం జరుగు చిరునామా: MUTHOOT MONEY LTD,D.NO: 18-8-886, OPP HDFC BANK, MAIN ROAD, NALLAPADU,GUNTUR DIST - 522 005,ANDHRAPRADESH

Spurious and Low quality ornaments: NALLPADDU(0106):MAL-158, PEDANANDIPADU(0305):MSL-24,MSL-158,MSL-396, THULLURU(0432):TON-32, CHILAKALURIPET(0563):MLM-4

2 వ వేలం తేదీ: 06.05.2025, 12:00 PM, వేలం జరుగు చిరునామా: MUTHOOT MONEY LTD, 7-110, MAIN ROAD, OPPOSITE COOPERATIVE BANK, NUNNA,NTR-DIST,ANDHRA PRADESH-521212

Spurious and Low quality ornaments: GANDHINAGAR(0289):MSL-127, REDDIGUDEM(0562):MSW-256

Note: Customers can release the gold ornaments before the auction date (29.04.2025).
Note: Bidders are requested to produce Identity Card / Pan Card No./ GST Certificate. (Incase Registered Dealers) Successful bidders should transfer the full auction amount by RTGS

Place : VIJAYAWADA
Date : 24.04.2025

For Muthoot Money Limited,
Mr.Sujit Sasidharan,Flat No. 101, 1'st Floor,
I-17 -I7 145,OLIVE HOMES, Dr.A. S.Raonagar,ECIL Post, Hyd - 62

## ఒసాకా ఎక్స్పోలో తెలంగాణ పెవిలియన్

జపాన్లోని ఒసాకాలో జరుగుతున్న ప్రతిష్ఠాత్మక ఒసాకా ఎక్స్పోలో తెలంగాణ రాష్ట్రం తన ప్రత్యేకమైన పెవిలియన్ను ఘనంగా ప్రారంభించింది. కిటాక్యూషు నుంచి ఒసాకా చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సోమవారం ఉదయం భారత పెవిలియన్లో అడుగుపెట్టింది. భారత పెవిలియన్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తెలంగాణ జోన్ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు ప్రారంభించారు.

ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఒసాకో ఎక్స్పో నిర్వహిస్తారు. ఒసాకో ఎక్స్పోలో పాల్గొన్న మన దేశంలోని తొలి రాష్ట్రం తెలంగాణ కావటం విశేషం. ఒసాకా ఎక్స్పో వేదికపై తెలంగాణ తన వైవిధ్యమైన సంస్కృతి, అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక అనుకూల వాతావరణం, సాంప్రదాయ కళలు మరియు పర్యాటక ఆకర్షణలను ప్రపంచం నలుమూలాల నుంచి వచ్చే సందర్శకులకు చాటిచెప్పనుంది.

తెలంగాణ పెవిలియన్లో రాష్ట్ర సాంకేతిక పురోగతి, సాంస్కృతిక వారసత్వం, పర్యాటక సంపదను ప్రతిబింబించే ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ వేదిక ద్వారా అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, సాంస్కృతిక సహకారాన్ని పెంపొందించే దిశగా తెలంగాణ అడుగులు వేస్తోంది.

# కాంగ్రెస్ రైతుల పక్షపాతి

● ప్రజల ఆశలు, ఆకాంక్షల అనుగుణంగా ప్రభుత్వ పాలన ● టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్




తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి అని, ప్రజల ఆశలు, ఆకాంక్షల అనుగుణంగా ప్రభుత్వ పాలన ఉందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. సోమవారం నిజామాబాద్ జిల్లాలో రైతు మహోత్సవ సదస్సులో టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు అవాస్తవాలు ప్రచారం చేస్తున్నా.. చిత్త చిత్తశుద్ధితో ప్రజల అభీష్టం మేరకు పాలన సాగుతోందన్నారు. బిఆర్ఎస్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు వలన లక్షన్నర కోట్లు గోదావరి నదిలో పోసిన పాపం కేసీఆర్ ది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు పూర్వవైభం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం. జిల్లాను అభివృద్ధి చేసే బాధ్యత సీఎం రేవంత్ రెడ్డి ది, మంత్రులది. రాజకీయానికి, సామరస్యానికి మారుపేరు నిజామాబాద్. ఎన్నికల వరకే పార్టీలు.. ఎన్నికల తర్వాత జిల్లా అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా నాయకులు కలిసి రావాలి. జిల్లాకు రావాల్సిన నిధులు, ప్రాజెక్టుల అభివృద్ధి కోసం మంత్రి జూపల్లి గారు చొరవ తీసుకోవాలని జిల్లా ప్రజల తరవున విజ్ఞప్తి చేస్తున్న. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు వెన్ను దున్నుగా ఉండాల్సిన అవసరం ఉంది. రైతులకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగపడేలా ట్రైనింగ్ క్లాసెస్ ను నిర్వహించేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , అధికారులు ఉన్నతాధికారులు సన్నాహాలు

కొంతమంది రైతులను సెలెక్టెడ్ గా విదేశాలకు తీసుకెళ్లి సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించేలా మంత్రి చొరవ తీసుకోవాలి. ఆర్థిక నిర్బంధము ఉన్న కూడా ఆరు గ్యారంటీ లతోపాటు సన్న బియ్యం పంపిణీ లాంటి చారిత్రాత్మక పథకాలను కాంగ్రెస్ సర్కార్ అమలు చేస్తుంది. ధనిక పేద తేడా లేకుండా సన్న బియ్యం పంపిణీని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో అమలు అవుతుంది. రానున్న రోజుల్లో హామీలను పూర్తిగా అమలు చేసేందుకు సీఎం రేవంత్, మంత్రుల బృందం కృషి చేస్తోంది అన్నారు. రాష్ట్రంలో మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం 90 సీట్లతో అధికారం లోకి రావడం ఖాయం. బిఆర్ ఎస్ పార్టీ లాగా మాట ఇచ్చి మోసం చేసే రకం కాదు.. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్ పార్టీ నైజం. నిజాంసాగర్ ప్రాజెక్టు ను ఎంత ఖర్చైనా వ్యయమైనా డి సెడ్మెంటేషన్ చేస్తే మరో లక్ష ఎకరాలకు నీరు అందుతుందని మంత్రి ఉత్తమ్ అన్నకివిజ్ఞప్తి చేస్తున్నా. దేశంలోనే గొప్ప ప్రాజెక్టు అయిన శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టును కూడా డి సెడ్మెంటేషన్ చేస్తే అదనంగా మరో రెండున్నర లక్షల ఎకరాలకు నీరు అందుతుంది. ఆనాడు రెండు ప్రాజెక్టులతో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సస్యశ్యామలంగా మారడం చూసి ఆంధ్ర రైతులు జిల్లాకు వలస వచ్చాము. సస్యశ్యామలానికి పేరుగాంచిన జిల్లాకు పునర్ వైభవం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

# మూలాలను మరిచిపోవద్దు

## డల్లాస్ విశ్వహిందీ సదస్సులో యార్లగడ్డ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: దేశమైదేతేనేం మట్టి ఒక్కటే..భాష ఏదైతేనేం మాధుర్యం ఒక్కటేనని తాము ఎక్కడి నుండి ఎదిగామనేది గుర్తుపెట్టుకోవాలని, మూలాలను మరిచిపోకూడదని విశ్వహింది పరిషత్ జాతీయ అధ్యక్షుడు డా. యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అన్నారు. అంతర్జాతీయ హిందీ సమితి ఆధ్వర్యంలో సోమవారం డల్లాస్ లో నిర్వహించిన' విశ్వ హిందీ దివస్ ' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భాష ఒక్కటే మన ఉనికికి గీటురాయి అని ఆయన అన్నారు. అధ్యయనం, అనువాదం, రచన, పఠనం తదితరాదుల ద్వారా భాషతో ఏదో రూపేణా అనుబంధాన్ని కొనసాగించినప్పుడే తల్లివేరుతో ధృఢమైన బంధం ఏర్పర్చుకోవచ్చునని వెల్లడించారు.

ప్రస్తుతం దేశవ్యాప్తంగా అగ్గి రాజేస్తున్న త్రిభాషా సూత్రంపై యార్లగడ్డ ప్రసంగించారు. ఒక మాతృభాష, ఒక విదేశీ భాష, ఒక అన్య భారతీయ భాషను అధ్యయనం చేయాలని త్రిభాషా సూత్రం స్పష్టంగా సూచిస్తున్నప్పటికీ దాన్ని జాతిజనులపై హిందీ రుద్దే ప్రక్రియగా చిత్రీకరించడం విచారకరమన్నారు.

## సెర్ప్‌లో బదిలీలకు రంగం సిద్ధం

### మంత్రి సీతక్క ఆదేశాలతో జీవో జారీ



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః సెర్ప్లో 100% బదిలీలకు అనుమతులు ఇస్తూ జీవో జారీ చేసింది. మంత్రి సీతక్క ఆదేశాలతో బదిలీలకు రంగం సిద్ధం అయ్యింది. సెర్ప్ లో 3974 మంది ఉద్యోగులు. 10 సంవత్సరాల తర్వాత సెర్ప్ లో సాధారణ బదిలీలు. పది సంవత్సరాలుగా బదులు లేకపోవడంతో.. బదిలీ చేయాలని కోరుతున్న ఉద్యోగులు. ఉద్యోగుల విజ్ఞప్తి మేరకు బదిలీలకు ప్రభుత్వ ఆమోదం తెలిపింది. చాలా మంది సిబ్బంది ఒకే చోట పాతుకుపోవడంతో.. పనుల్లో వేగం పెంచేందుకు బదిలీలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రజా ప్రభుత్వంలో సెర్ప్ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి పాలసీ, మహిళా సంఘాలను స్వయం ఉపాధి నుంచి ఉపాధి కల్పన, సంపద సృష్టి దిశలో తీర్చిదిద్దుతున్న ప్రభుత్వం. ఈ ప్రక్రియ వేగవంతం కోసం బదిలీలు ఉపయోగపడతాయని భావిస్తున్న ప్రభుత్వం. 10 సంవత్సరాలుగా జరగని బదిలీలను చేపట్టిన ప్రజా ప్రభుత్వం. దీంతో సెర్ప్లో నూతన ఉత్తేజం నెలకొంది.

**రవళికను పరామర్శించిన మంత్రి సీతక్క :** హనుమకొండ లోనీ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బండారుపల్లి కి చెందిన రవళికను పరామర్శించిన మంత్రి సీతక్క. ములుగు ఆసుపత్రిలో కాన్పు సమయంలో బిడ్డను కోల్పోయిన రవళిక. రవళిక చికిత్స పొందుతున్న ఆసుపత్రికి చేరుకొని పరామర్శించిన మంత్రి సీతక్క. వైద్య ఖర్చులను మొత్తం ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరవున కుటుంబానికి న్యాయం చేస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.

## కేసీఆర్ పిట్టల దొర



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః కేసీఆర్ చేసిన తప్పులకు రజతోత్సవ సభలో తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం గాంధీభవన్లో ఆయన మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ పిట్టల దొర, కేటీఆర్ తుపాకీ రాముడు. ప్రజల నుండి దోచుకున్న డబ్బులతో రజతోత్సవ సభ నిర్వహిస్తున్నారు. రజతోత్సవాలు బీఆర్ఎస్ పార్టీకా, టీఆర్ఎస్ పార్టీకా? రజతోత్సవ బ్యానర్ లో బీఆర్ఎస్ అని ఉంటుందా? టీఆర్ఎస్ అని ఉంటుందా?కేటీఆర్ మళ్ళీ చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డిలను స్మరించుకున్నారు. కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావలసిన అవసరం ఏముంది? కేసీఆర్ కి లేవడమే చేత కావడం లేదు. ముఖ్యమంత్రి అయ్యి చేసేదేముంది? తుపాకీ రాముడి బాధ ఏంటో అర్థం కావడం లేదు. భారీ డైలాగులు కొట్టి కేసీఆర్ అధికారంలోకి వచ్చారు.

## మల్లన్నా.. నోరు జారొద్దు




తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః తీన్మార్ మల్లన్న ఖబడ్దార్..సిఎం రేవంత్ రెడ్డి పై మరోసారి నోరు జారితే సహించేది లేదని కాంగ్రెస్ నేత మెట్టు సాయి కుమార్ హెచ్చరించారు. సోమవారం ఆయన గాంధీ భవన్లో మీడియాతో మాట్లాడారు. నీకు దమ్ముంటే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చెయ్ తీన్మార్ మల్లన్న

తెలంగాణ రాజకీయ వ్యభిచారి ఎవరైనా ఉన్నారంటే అది చీటర్ తీన్మార్ మల్లన్న అని అన్నారు. తెలంగాణ రాజకీయ బ్రోకర్ ఎవరైనా ఉన్నారంటే అది తీన్మార్ మల్లన్న. నేను రాజీనామా చేస్తా ఇద్దరం కలిసి పోటీ చేద్దాం. తెలంగాణ రాష్ట్రాన్ని బీసీల నాయకత్వం పెంపొందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారు. ఎన్ని సార్లు సీఎం రేవంత్ రెడ్డి కాళ్ళు మొక్కావో గుర్తులేదా అని ప్రశ్నించారు. అధిష్టానం రాష్ట్ర రాజకీయ నాయకులను ఒప్పించి సీఎం రేవంత్ రెడ్డి నీకు ఎమ్మెల్సీ టికెట్ ఇప్పించారు. తల్లి పాలు తాగి రొమ్మును తన్నడానికి సిగ్గులేదా అని అన్నారు. మొగోడివి అయితే స్పీకర్ ఫార్మాట్ లో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి నీ దమ్ము ఏంటో నిరూపించుకో అని సవాల్ విసిరారు. ఎన్ని పార్టీలు మారావో గుర్తుందా. బీసీల ముసుగులో చిల్లర పనులు చేస్తూ బిసిలను ఇబ్బందులకు గురి చేయడానికి సిగ్గుండాలి. నీది నా కంటే దిగువ స్థాయి.. సీఎం రేవంత్ రెడ్డి గారితో పోల్చుకునే స్థాయి నీకు లేదు. ఇప్పటికైనా నీ స్థాయి కి తగ్గట్టు మాట్లాడటం నేర్చుకో. బండి సంజయ్ కో.. లక్ష్మణ్..అరవింద్ కో గులాం గిరీ చేసుకో. బీజేపీ , బిఆర్ఎస్ ఇచ్చే బిస్కెట్లు తిని బతుకు. ఉదయం బీజేపీ, సాయంత్రం బిఆర్ఎస్ భజన చేసుకో అని ఘాటుగా విమర్శించారు.

# కేటీఆర్‌కు ఊరట



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సిరిసిల్ల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్పై నమోదైన కేసును తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది న్యాయస్థానం. మరి ఇంతకీ ఆయనపై ఏం కేసు పెట్టారు.. హైకోర్టు ఏ కేసును కొట్టేసింది.. పూర్తి వివరాలను ఈ కథనంలో తెలుసుకుందాం. మేడిగడ్డ బ్యారేజీపై డ్రోన్ ఎగురవేశారనే కారణంతో కేటీఆర్ సహా మరికొంతమందిపై మహదేవ్పూర్ పోలీస్‌స్టేషన్లో కేసు నమోదైంది. ఇరిగేషన్ అధికారుల ఫిర్యాదు మేరకు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. అయితే, ఈ కేసును సవాల్ చేస్తూ కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. గత కొంతకాలంగా ఈ వ్యవహారంపై హైకోర్టులో విచారణ జరుగుతోంది. సోమవారం కూడా కోర్టులో విచారణ జరిగింది. మేడిగడ్డ బ్యారేజీ నిషిద్ధ ప్రాంతమేమీ కాదని కేటీఆర్ తరపు న్యాయవాది టీవీ రమణారావు వాదించారు. రాజకీయ కక్షతనే కేసు నమోదు చేశారని న్యాయవాది టీవీ రమణ కోర్టుకు తెలిపారు. దీనికి రియాక్ట్ అయిన పబ్లిక్ ప్రాసిక్యూటర్.. డ్రోన్ ఎగురవేయడం డ్యామ్ భద్రతకే ప్రమాదమన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న ధర్మాసనం.. కేటీఆర్పై మహదేవ్పూర్ పోలీసులు నమోదు చేసిన కేసులను కొట్టేసింది.

# బడుగులపై కుట్ర

● అభివృద్ధి చెందకుండా చదువును దూరం చేసే యత్నం ● ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి

● ఫీజు బకాయిలు చెల్లించకుంటే ఉద్యమాన్ని ఉధృతం ● 29న చలో కలెక్టరేట్లు, ఆర్డీవో, ఎమ్మార్వో కార్యాలయాల ముట్టడి

● ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల16లక్షల 75 వేలమంది విద్యార్థులకు ఇబ్బంది ● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల లక్షలాది మంది పేద విద్యార్థులు మానసిక ఇబ్బందులకు గురువుతున్నారని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య ప్రభుత్వం పై ధ్వజమెత్తారు

. ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లించకుండా కాలయాపన చేస్తోందని, దీంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ

ఈ నెల నెల 29న రాష్ట్రవ్యాప్తం కలెక్టరేట్లు, ఆర్డీవో, ఎమ్మార్వో కార్యాలయాలు ముట్టడికి పిలువునిచ్చారు. సోమవారం బి.సి భవన్ విద్యానగర్లో జరిగిన బి.సి. విద్యార్థుల కోర్ కమిటీ సమావేశానికి తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీలం వెంకటేష్ అధ్యతన జరిగింది. సమావేశంలో ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని నిర్ణయించారు. మూడు సంవత్సరాలుగా విద్యార్థుల స్కాలర్షిప్ బిల్లులు చెల్లించడం లేదు. కాంగ్లస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్నా ఒక్క రూపాయి స్కాలర్ షిప్ లకు కూడా బిల్లులు ఇవ్వడం లేదు. గత నాలుగు నెలలుగా విద్యార్థులు రోడ్లమీదికి వచ్చి ఉద్యమాలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.

కాంట్రాక్టర్లకు వేలకోట్ల రూపాయలు బిల్లులు చెల్లిస్తున్నారు.. కానీ విద్యార్థుల స్కాలర్ షిప్ లకు బడ్జెట్ లేవా అని ప్రశ్నించారు.

బీసీ/ఎస్సీ/ ఎస్టీలు చదువుకోకుండా చేసి కుట్రలో భాగమే పీజుల బకాయిలు ఉదాహరణ. ఒక కాంట్రాక్టుకు ఇచ్చే బిల్లులతో 14 లక్షల మంది విద్యార్థుల స్కాలర్షిప్స్ చెల్లించవచ్చు. ఆర్థిక శాఖ మంత్రికి కాంట్రాక్టర్లు అంటే చాలా ప్రేమ ఉంది. కానీ విద్యార్థులు అంటే పట్టించుకోవడం లేదు తన వైఖరి మార్చుకోకపోతే తీవ్రంగా తిరుగుబాటు జరుగుతుందని హెచ్చరించారు.

గతంలో స్కాలర్ షిప్స్, ీ

ఎజుల బకాయిలు చెల్లించాలని యాజమాన్యాలు నాలుగు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా కాలేజీలు బంద్ చేస్తే విద్యార్థుల చదువు దెబ్బ తింటుందని కాలేజీ యాజమాన్యాలకు నచ్చజెప్పి

పునః ప్రారంభ చేసాము. ఫీజులు, స్కాలర్షిప్స్ చెల్లించకపోవడంతో మహాత్మా గాంధీ యూనివర్సిటీ, శాతవాహన యూనివర్సిటీ పరిధిలో నల్గొండ, ఖమ్మం, కరీంనగర్ అదిలాబాద్ జిల్లాలోని డిగ్రీ విద్యార్థులు పరీక్షలను బహిష్కరించాలని ప్రస్తుతం నిర్ణయించుకున్నారు.


# పసిడి ఓ వైపు ... రూబుల్ ఇంకో వైపు!

ప్రస్తుతం రష్యా రూబుల్ విలువ పెరగడం మరియు బంగారం ధరలు పెరగడం అనేది ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అనిశ్చితి పరిస్థితుల కారణంగా చోటుచేసుకుంటున్న పరిణామాలు.రష్యా రూబుల్ విలువ పెరగడానికి ప్రధాన కారణాలు గమనిస్తే, రష్యా కేంద్ర బ్యాంక్ విధించిన క్యాపిటల్ కంట్రోల్స్,ఆసియా దేశాల నుండి పెరిగిన డిమాండ్, ఆయిల్ మరియు గ్యాస్ ఎగుమతులు వంటి ముఖ్యమైనవిగా కనబడతాయి. రష్యా కేంద్ర బ్యాంక్ కొన్ని చర్యలు తీసుకుంది, వాటిలో ఎగుమతిదారులు తమ ఆదాయాన్ని రూబుల్స్ మార్చుకోవాలని ఆదేశించడం కూడా ఉంది. ఈ చర్యలు రూబుల్ డిమాండ్ను పెంచాయి. యూరప్కు తగ్గిన డిమాండ్ను భర్తీ చేయడానికి ఆసియా దేశాల నుండి పెరిగిన డిమాండ్ కూడా రూబుల్ విలువ పెరగడానికి సహకరించింది.ఆయిల్ మరియు గ్యాస్ ధరలు పెరగడం, రష్యా ఎగుమతులు పెరగడం, మరియు దిగుమతులు తగ్గడం కూడా రూబుల్ విలువ పెరగడానికి కారణమయ్యాయి.రూబుల్ విలువ పెరగడం వల్ల రష్యా ఆర్థిక వ్యవస్థపై చూపుతున్న ప్రభావాలను గమనిస్తే, ముడి సరుకుల ధరలు తగ్గడం,పెట్టుబడుల ప్రవాహం ముఖ్యమైన పరిణామాలు. రూబుల్ విలువ పెరగడం వల్ల ముడి సరుకుల దిగుమతి ధరలు తగ్గాయి, ఇది దేశీయ ఉత్పత్తుల ధరలను తగ్గించడంలో సహాయపడింది.రూబుల్ విలువ పెరగడం వల్ల విదేశీ పెట్టుబడులు రష్యాలో ప్రవేశించడానికి ఆకర్షణీయంగా మారాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అనిశ్చితి, రాజకీయ ఉద్రిక్తతలు, మరియు యుద్ధాల కారణంగా తీవ్ర ప్రభావితమవుతున్నప్పుడు, పెట్టుబడిదారులు తమ సంపదను కాపాడుకోవడానికి భద్రతా ఆస్తులను అన్వేషిస్తారు. ఈ సందర్భంలో, బంగారం అనేది ప్రాచీన కాలం నుండి నమ్మకమైన భద్రతా ఆస్తిగా పరిగణించబడింది. ప్రస్తుతం, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాలు, వాణిజ్య యుద్ధాలు, మరియు ఇతర అంతర్జాతీయ ఉద్రిక్తతలు బంగారం ధరల పెరుగుదలకు కారణమవుతున్నాయి.బంగారం అనేది ద్రవ్యోల్బణం, కరెన్సీ విలువ తగ్గుదల, మరియు ఆర్థిక సంక్షోభాల సమయంలో విలువను నిలుపుకునే సామర్థ్యంతో ప్రసిద్ధి చెందింది. ఇది కేవలం ఆభరణంగా కాకుండా, పెట్టుబడుల రక్షణ కోసం కూడా ఉపయోగించబడుతుంది. బంగారం ధరలు పెరగడం అనేది పెట్టుబడిదారుల విశ్వాసాన్ని సూచిస్తుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య విధానాలు, ఫెడరల్ రిజర్వ్ పై విమర్శలు, మరియు ఇతర ఆర్థిక నిర్ణయాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్నాయి. ఈ చర్యలు డాలర్ విలువను తగ్గించి, బంగారం ధరలను పెంచుతున్నాయి. ఉదాహరణకు, ట్రంప్ చైనా పై 145% వరకు టారిఫ్ విధించడం, మరియు ఫెడరల్ రిజర్వ్ చైర్మన్ జెరోమ్ పవెల్ పై విమర్శలు పెట్టుబడిదారుల విశ్వాసాన్ని తగ్గించి, బంగారం ధరలను పెంచాయి . అమెరికా–చైనా వాణిజ్య యుద్ధం,డాలర్ విలువ తగ్గడం,మధ్యస్థ బ్యాంకుల బంగారం కొనుగోలు ముఖ్యమైనవి. అమెరికా–చైనా మధ్య వాణిజ్య యుద్ధం కారణంగా ఆర్థిక అనిశ్చితి పెరిగింది, ఇది బంగారం డిమాండ్ను పెంచింది.డాలర్ విలువ తగ్గడం వల్ల బంగారం ఇతర కరెన్సీలలో సస్తంగా మారింది, ఇది బంగారం కొనుగోళ్లను పెంచింది.మధ్యస్థ బ్యాంకులు బంగారం కొనుగోళ్లను పెంచాయి, ఇది ధరలను పెంచింది.ద్రవ్యోల్బణం నుండి రక్షణ,పోర్ట్ఫోలియో డైవర్సిఫికేషన్,అంతర్జాతీయ ఆమోదం బంగారం ప్రత్యేక లక్షణాలు. బంగారం ధరలు ద్రవ్యోల్బణం సమయంలో పెరుగుతాయి, ఇది పెట్టుబడిదారులకు రక్షణ కలిగిస్తుంది.బంగారం స్టాక్స్ మరియు బాండ్స్ వంటి సంపద తరహాలతో తక్కువ సంబంధం కలిగి ఉంటుంది, ఇది పెట్టుబడుల పోర్ట్ఫోలియోలో డైవర్సిఫికేషన్కు సహాయపడుతుంది.బంగారం ప్రపంచ వ్యాప్తంగా స్వీకరించబడిన ఆస్తి, ఇది దాని విలువను నిలుపుకోవడంలో సహాయపడుతుంది.ప్రస్తుత పరిస్థితుల ప్రకారం, బంగారం ధరలు మరింత పెరగవచ్చు. ప్రపంచ ఆర్థిక అనిశ్చితి, వాణిజ్యయుద్ధాలు, మరియు రాజకీయ ఉద్రిక్తత లు బంగారం ధరలను ప్రభావితం చేస్తాయి. అనేక నిపుణులు మరియు పెట్టుబడిదారులు బంగారాన్ని భద్రతా ఆస్తిగా పరిగణిస్తున్నారు.ట్రంప్ వాణిజ్య విధానాలు,ఫెడరల్ రిజర్వ్ విధానాలు, ఆర్థిక సంక్షోభం వంటి కారణాలు డాలర్ క్షీణించడానికి ప్రధాన కారణాలు. ఫెడరల్ రిజర్వ్ అధిక వడ్డీ రేట్లను కొనసాగించడం వలన, డాలర్ విలువ తగ్గింది. ఇది పెట్టుబడిదారులను ఇతర కరెన్సీల వైపు ఆకర్షించింది .అమెరికా ఆర్థిక వ్యవస్థలో సంక్షోభం, ద్రవ్యోల్బణం, మరియు వృద్ధి రేటు తగ్గుదల వలన డాలర్ విలువ తగ్గింది .

ఇదే సమయంలో ఇతర కరెన్సిలు బలపడుతూ ఉన్నాయి. యూరో, డాలర్కు ప్రత్యామ్నాయంగా, అంతర్జాతీయ వాణిజ్యంలో మరింత ఉపయోగించబడుతోంది. ఇది డాలర్పై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది .చైనా, రష్యా మరియు ఇతర దేశాలతో కలిసి, డాలర్కు బదులుగా తమ స్థానిక కరెన్సీలను వాడుతున్నారు. ఇది డాలర్కు వ్యతిరేకంగా ఒక పెద్ద అడుగు .భారతదేశం, బ్రిక్స్ దేశాలు , డాలర్పై ఆధారపడటాన్ని తగ్గించడానికి ప్రయత్నిస్తోంది. భారత రూపాయి అంతర్జాతీయ వాణిజ్యంలో మరింత ఉపయోగించబడుతోంది .డాలర్ విలువ తగ్గడం వలన, ఇతర దేశాలు తమ కరెన్సీలను వాడే అవకాశాన్ని పెంచుకుంటున్నాయి. ఇది డాలర్ ఆధారిత వాణిజ్యాన్ని తగ్గిస్తుంది.పెట్టుబడిదారులు డాలర్కు బదులుగా ఇతర కరెన్సీలలో పెట్టుబడులు పెట్టడం ప్రారంభించారు. ఇది డాలర్ విలువను మరింత తగ్గిస్తుంది.డాలర్ విలువ తగ్గడం వలన, అమెరికా ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరుగుతుంది. ఇది ఆర్థిక సంక్షోభానికి దారితీస్తుంది.

డాలర్ విలువ తగ్గుదల కొనసాగితే, ఇతర కరెన్సీలు తమ స్థానాన్ని బలపరచుకుంటాయి. ఇది అంతర్జాతీయ వాణిజ్యంలో డాలర్ ఆధారిత వ్యవస్థను తగ్గిస్తుంది. అమెరికా ఆర్థిక విధానాలు, ప్రపంచ ఆర్థిక పరిస్థితులు ఈ మార్పులను ప్రభావితం చేస్తాయి.

ఈ రెండు అంశాలు భవిష్యత్తులో ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావాలను చూపిస్తాయనడంలో సందేహం లేదు. ముడి సరుకుల ధరల పెరుగుదల,పెట్టుబడుల మార్పిడి వంటివి ప్రముఖంగా చోటు చేసుకునే మార్పులు. రూబుల్ విలువ పెరగడం వల్ల ముడి సరుకుల దిగుమతి ధరలు పెరిగాయి, ఇది ప్రపంచవ్యాప్తంగా ధరల పెరుగుదలకు దారితీస్తుంది.అమెరికా ఆర్థిక విధానాలు ప్రపంచాన్ని నాశనం చేసే దిశలో ఒక వైపు పరుగులు తీస్తూ ఉంటె, ఇంకో వైపు బంగారం ,ఇతర దేశాల




# పేదల ఇంట కొత్త వెలుగు - 'పీ 4'



సి.రామచంద్రయ్య
శాసనమండలి సభ్యులు
ఆంధ్రప్రదేశ్ శాసనమండలి

- స్వర్ణాంధ్ర-2047 విజన్ లో ఇది భాగం
- అత్యున్నత స్థాయిలో ఆర్థికంగా నిలదొక్కుకొన్నకుటుంబాలు
- పేదలకు అండగా నిలచి వారికి ఆర్థిక స్వాలంబన కల్పించమే లక్ష్యం
- రాబోయే ఐదేళ్లల్లో రాష్ట్రంలో పేదరికాన్ని గణనీయంగా తగ్గించడానికి కృషి
- దేశ, విదేశాలలో ఉన్నత స్థాయిల్లో ఉన్నవారు కృతజ్ఞతను చాటుకోవడానికి సిద్ధం

పేదల సాధికారత లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ ఉగాది నుంచి అమలు చేస్తున్న విశిష్ట పథకం- పీ4. స్వర్ణాంధ్ర-2047 విజన్లో భాగంగా రాష్ట్రంలోని అత్యంత నిరుపేదలను ఆదుకోవడానికి ప్రవేశ పెట్టిన పథకం ప్రభుత్వ-ప్రైవేటు- ప్రజల భాగస్వామ్యం (పీ-4). మరింత వివరంగా చెప్పాలంటే అత్యంత పేదరికం (జీరో పావర్టీ)తో మగ్గిపోతున్న 20 శాతం కుటుంబాలను అత్యున్నత స్థాయిలో ఆర్థికంగా నిలదొక్కుకొన్న 10 శాతం మంది, ఇంకా ఎన్ఆర్ఐల సహకారంతో రాబోయే ఐదేళ్లల్లో రాష్ట్రంలో పేదరికాన్ని గణనీయంగా తగ్గించడానికి కృషి చేయడం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెచ్చిన విధానమే పీ4. ఈ పీ4 అవసరం ఇప్పుడే దేనికి అనే అంశాన్ని చర్చించే ముందు దేశంలో, రాష్ట్రంలో కొనసాగుతున్న పేదరికం నేపథ్యాన్ని విశ్లేషించుకోవాల్సిన అవసరం ఉంది.

దేశానికి స్వాతంత్ర్యం లభించిన తర్వాత కేంద్రం, రాష్ట్రాలు ఈ ఏడున్నర దశాబ్దాల కాలంలో అభివృద్ధి కోసం, పేదరిక నిర్మూలన కోసం లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేశాయి. ప్రభుత్వాలు తాము చేసిన వ్యయాన్ని ప్రణాళికాబద్ధంగానే చేస్తున్నామని చెబుతాయి. కానీ, దేశంలో ఏం జరిగింది? ఇన్ని నిధులు ఖర్చు పెట్టినా పేదరికం ఎందుకు తగ్గడం లేదు? ప్రముఖ రాజ్యాంగ కోవిదుడు నానీ ఫాల్కీవాలా గతంలో చెప్పినట్లు.. మనం అమలు చేసిన అస్తవ్యస్త ఆర్థిక విధానాల కారణంగా పేదరికం అనే విశాల సముద్రంలో సంపదతో తులతూగే కొన్ని ద్వీపాలను మాత్రం అభివృద్ధి పరుచుకోగలిగాం. ఫాల్కీవాలాతో పాటు పలువురు ప్రసిద్ధ ఆర్థిక, సామాజిక వేత్తల అభిప్రాయం కూడా అదే. మనం అమలు చేసిన ప్రణాళికల వల్ల దేశంలో సంపద పెరిగిన మాట నిజమే గానీ అదే సమయంలో దేశంలో ప్రాంతాల మధ్య, ప్రజల మధ్య అగాధాలు పెరిగిపోయాయి. ఒకవైపు జాతీయోత్పత్తి, సగటు తలసరి ఆదాయంలో పెరుగుదల కన్పించినప్పటికీ.. ఆర్థిక అసమానతలు ఆకాశమే హద్దుగా అంతకంతకూ పెరిగిపోయాయి. దేశంలో సంపన్నులు మరింత సంపన్నులు కావడంలో ఎవరికీ అభ్యంతరం ఉండకపోవచ్చునేమో గానీ పేదలు మరింత పేదలు కావడాన్ని ఎవరు మాత్రం ఆమోదిస్తారు? 1991 తర్వాత దేశంలో ప్రవేశపెట్టిన సరళీకృత ఆర్థిక విధానాల కారణంగా జాతీయ సంపద గణనీయంగా పెరిగినట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. 90వ దశకం ముందువరకు జాతీయ ఆర్థికాభివృద్ధి రేటు 3-4% మించలేదు. కానీ సరళీకృత ఆర్థిక విధానాలు అమలు మొదలయ్యాక ఆరికాభివృద్ధి రేటు 8-9% చేరుకొంది. జాతి సంపద ప్రతియేటా 8-9% పెరుగుతుంటే, పేదరికం ఆ దామాషాలో తగ్గాలికదా? కానీ పేదరికాన్ని చూస్తే ప్రతియేటా సగటున 0.5% కూడా తగ్గడం లేదు. మరి లోపం ఎక్కడున్నట్లు?

ప్రస్తుతం 200 దేశాల ఆకలి సూచీ జాబితాలో భారత్ 180వ స్థానం. మనకంటే మెరుగైన స్థానాల్లో పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్లు ఉన్నాయి. ఇది భారత్కు అవమానం కాదా? త్వరలోనే ప్రపంచంలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోందని గొప్పలు చెప్పుకుంటున్న భారత్లో 20% మంది నిరుపేద ప్రజలు ప్రతిరోజూ అర్థాకలితో నిద్రకు ఉపక్రమిస్తున్నారన్నది ఓ చేదు వాస్తవం. 'పేదరికంతో సహజీవనం చేయడం కంటే అనాగరికత మరొకటి లేదు' అన్నారు మహాత్మాగాంధీ. అభివృద్ధి, పేదరికం సమాంతరంగా కొనసాగడం ఏ సమాజానికి శ్రేయస్కరం కాదు. పేదరికాన్ని తగ్గించకపోతే శాంతిభద్రతలతోసహా అనేక సమస్యలొస్తాయి. మౌలిక సదుపాయాల అభివృద్ధి, శాస్త్ర సాంకేతిక రంగాలలో ముందంజ వేయడం తదితర మార్పులు ఆహ్వానించదగినవేగానీ.. అంతిమంగా అవన్నీ అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడాలి, పెరిగే సంపద హేతుబద్ధంగా ప్రజల మధ్య పంపిణీ జరగాల్సిన అవసరం ఉంది. ఈ వాదనను నారా చంద్రబాబునాయుడు 1995 సెప్టెంబర్ 1న నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచీ పలు వేదికల ద్వారా వినిపిస్తూనే ఉన్నారు.

నారా చంద్రబాబునాయుడు తొలిసారి ఉమ్మడి ఆంధ్రప్రదేశకు ముఖ్యమంత్రి అయిన నాటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా, ప్రభుత్వోద్యోగులకు జీతాలు కూడా చెల్లించలేని దుస్థితిలో ఉంది. అటువంటి క్లిష్ట సమయంలో చంద్రబాబునాయుడు అప్పటి వరకు దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ప్రజల సహకారంతో, ప్రజల భాగస్వామ్యంతో సమాజాన్ని స్వశక్తితో నిర్మించడానికి 'జన్మభూమి' కార్యక్రమం చేపట్టారు. ప్రారంభంలో ఆయన రాజకీయ ప్రత్యర్థులు. ఆ ప్రయత్నాన్ని అవహేళన చేశారు. ప్రభుత్వ ఖజానాలో చిల్లిగవ్వ లేదు గనుక ప్రజల శక్తి సామర్థ్యాలను పైసా ఖర్చు లేకుండా చంద్రబాబు వాడుకొంటున్నాడు.. అని ఎద్దేవా చేశారు. సంప్రదాయ ఆలోచనాపరులు 'ప్రభుత్వం వేరు.. ప్రజలు వేరు' అనే భావన కలిగి ఉండటం సహజమే. ప్రజల్లో కూడా 'మనకెందుకు.. అన్నీ ప్రభుత్వం చూసుకొంటుంది' అనే మైండ్సెట్ ఏర్పడి పోయింది. అయితే, చంద్రబాబునాయుడు జన్మభూమి కార్యక్రమాన్ని పట్టుదలతో చాలెంజీగా తీసుకొన్నారు. తెలుగు ప్రజలలో జన్మభూమి స్ఫూర్తిని, చైతన్యాన్ని రగిలించడంలో చంద్రబాబు గొప్ప విజయం సాధించారు. దాంతో, వయస్సు తారతమ్యాలు, సాంఘిక హెరీదాలు లేకుండా ప్రజలు తమ ప్రాంతాలను బాగు చేసుకోవడానికి ముందుకు కదిలారు. శ్రమదానం కార్యక్రమాలు ఊరువాడ జరిగాయి. అధికార యంత్రాంగం ప్రభుత్వ క్షేత్రం (ఆఫీసు గదులు) నుంచి ప్రజాక్షేత్రానికి కదిలారు. ఫలితంగా ప్రజలు, ప్రభుత్వ భాగస్వామ్యంతో అన్నిచోట్లా ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని సమస్యలు పరిష్కారం అయ్యాయి. ఎన్నో ఏళ్లుగా ప్రేక్షకులుగా ఉండడానికి అలవాటు పడిన ప్రజలు జన్మభూమి స్ఫూర్తితో అభివృద్ధిలో భాగస్వాములు కావడం రాష్ట్ర చరిత్రలో ఓ ఉజ్జ్వల ఘట్టం. అంతేకాదు.. గ్రామాలలో పుట్టి పెరిగి, పల్లెబడి నుంచి పైకెదిగి దేశ, విదేశాలలో స్థిరపడిన పారిశ్రామిక వేత్తలు, ఉన్నత విద్యావంతులు, వివిధ రంగాల ప్రముఖులు తాము పుట్టి పెరిగిన నేల తల్లి రుణం తీర్చుకోవడానికి అవకాశం లభించడం అదృష్టంగా భావించి.. కన్న తల్లి కంటే మిన్న అయిన జన్మభూమి రుణాన్ని కొంతైనా తీర్చుకొన్నారు.ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన పీ-4 ఒకవిధంగా చెప్పాలంటే జన్మభూమికి కొనసాగింపే! అయితే జన్మభూమిలో వేల కోట్ల రూపాయల విలువైన సామాజిక పనులు జరిగాయి. సామాజిక ఆస్తులు రూపుదిద్దుకొన్నాయి. వేలాది గ్రామాల రూపురేఖలు మారిపోయాయి. అయితే, 'పీ4' మాత్రం నేరుగా పేదరిక నిర్మూలనకు సంబంధించి అత్యంత నిరుపేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకొని.. వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చడం లక్ష్యంగా అమలు జరుగుతుంది.

పీ-4లో నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకోవడానికి, వారిని ఆర్థికంగా బలోపేతం చేయడానికి సంపన్న వర్గాలు ముందుకు వస్తాయా? అనే ప్రశ్న తలెత్తడం కూడా సహజమే. నిజానికి, సమాజంలో ఏ ఆపద వచ్చినా, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా.. ప్రభుత్వంతో పాటు ఆదుకోవడానికి ఎంతోమంది దాతలు, సంస్థలు ముందుకొచ్చి ఇతోధికంగా సాయం చేయడం ఎప్పట్నుంచో జరుగుతూనే ఉంది. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) క్రింద ఎన్నో సంస్థలు పలు సామాజిక కార్యక్రమాలపై నిధులు ఖర్చు పెడుతున్నాయి. అందువల్ల 'పీ4' పథకంలో భాగస్వాములు కావడానికి స్వచ్ఛందంగా ముందుకొచ్చే 'దాత'లకు కొరత ఉండకపోవచ్చు. అంతేకాదు.. చంద్రబాబునాయుడు ప్రోత్సహించిన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి), బయోటెక్నాలజీ తదితర రంగాలలో అవకాశాలను అందిపుచ్చుకొని దాదాపు రెండున్నర దశాబ్దాలుగా దేశ, విదేశాలలో ఉన్నత స్థాయిల్లో ఉన్నవారు తమ కృతజ్ఞతను చాటుకోవడానికి సిద్ధంగా ఉన్నారనడం అతిశయోక్తి కాదు. 2024 ఎన్నికల ముందు నారా చంద్రబాబునాయుడును నాటి రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసినపుడు హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై వంటి భారతీయ నగరాలతోపాటు దాదాపు 80 దేశాలలో ఉన్న తెలుగు ప్రొఫెషనల్స్ ఆయనకు సంఘీభావం తెలుపుతూ వీధుల్లోకి రావడం యావత్ ప్రపంచం వీక్షించింది. చంద్రబాబునాయుడు ఒక పిలుపునిస్తే.. వారందరూ పీ4లో భాగస్వాములు కాగలరు. లి 'సాయం చేయడానికి డబ్బుకంటే మనస్సు ఉండటం ముఖ్యం' అనేది ఓ నానుడి. అందువల్ల మనస్సున్న ప్రతి ఒక్కరూ పీ-4లో భాగస్వాములై తమవంతు సాయం అందించగలరని భావించవచ్చు. చంద్రబాబునాయుడు అమలు చేసిన సంస్కరణలు, రూపొందించిన విధానాలతో కోట్లాది మంది ప్రజల జీవితాలు మెరుగుపడ్డాయి. ఆ క్రమంలోనే 'పీ4' పథకం రాబోయే ఐదేళ్ల కాలంలో పేదల ఇంట కొత్త వెలుగులు పూయిస్తుందని భావించడం అత్యాస కాబోదు.

# విజన్తో నడిచిన నాయకుడు చంద్రబాబు!



తేజస్వి
హైదరాబాద్

- రాజకీయ జీవితంలో ఎన్నో సంక్షోభాలు,ఎన్నో సవాళ్ళు
- గెలుపు-ఓటములు ఒకేలా స్వీకరిస్తూ ఓర్పు - నేర్పు న్న నేత
- అవమానాలు, అవహేళనలు, నిర్బంధాలు, నిష్టూరాలను వెరవని తీరు
- డెబ్బై ఐదేళ్ళ ఆయన జీవిత పయనం ఎందరికో ఆదర్శం
- నేటికీ పాలన దక్షణతో ప్రజలను మెప్పిస్తారన్న నమ్మకం అందరిదీ

15 సంవత్సరాలు ప్రతిపక్ష నేత, 16 సంవత్సరాలు ముఖ్యమంత్రి, రాజకీయ జీవితంలో ఎన్నో సంక్షోభాలు,ఎన్నో సవాళ్ళు వేటికి వెనుకాడకుం డా ఎదుర్కొని ముందుకు సాగుతూ ,గెలుపు-ఓటములు ఒకేలా స్వీకరిస్తూ, తన ఓర్పు -నేర్పుతో ఎటువంటి పరిస్థితిలోనైనా సంయమనాన్ని కోల్పోకుండా తెలుగు రాష్ట్రాల రాజకీయాలలో ప్రత్యేక ముద్ర వేసిన నాయకుడే నాయకుడే చంద్రబాబు నాయుడు. సుదీర్ఘ రాజకీయ జీవితం లో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా సరే,తట్టుకుని నిలబడ్డారు, పడి లేచిన కెరటమై నిలబడ్డ ధీరుడే చంద్రబాబు. డెబ్బై ఐదేళ్ళ ఆయన జీవిత పయనం ఎందరికో ఆదర్శం. ఆయన సక్సెస్ స్టోరీ ఎందరికో ఒక గైడ్ మ్యాప్.

**బాల్యం –విద్య:** చంద్రబాబు చిత్తూరు జిల్లాలో నారావారిపల్లె అనే చిన్న గ్రామంలో 1950, ఏప్రిల్ 20 వ తేదీన ఒక సామాన్య మధ్యతరగతి రైతు కుటుంబంలో జన్మించారు. తండ్రి ఎన్.ఖర్జూరనాయుడు, వ్యవసాయదారుడు, తల్లి గృహిణి.ఉన్నత చదువుల నిమిత్తం తిరుపతికి వెళ్ళి అక్కడ 10వ తరగతి పూర్తిచేసి, తదుపరి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో 1972లో బి.ఎ., తరువాత ఆర్థిక శాస్త్రంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు..

**రాజకీయ పయనం :** చిన్నప్పటి నుండి చంద్రబాబు ప్రజాసేవ పట్ల ఆసక్తి కలిగి ఉండేవారు. తొలుత ప్రభుత్వ ఉద్యోగం చేయాలని భావించినప్పటికీ ప్రజాసేవ చేయడానికి రాజకీయాలే సరైనవని నిర్ధారించి రాజకీయాలపై దృష్టిపెట్టారు. విద్యాభ్యాసం పూర్తి కాకముందే తిరుపతికి సమీపంలో ఉన్న చంద్రగిరిలో విద్యార్థి నాయకునిగా యువజన కాంగ్రెస్ లో చేరారు. చదువుతున్నప్పుడే సెలవులు వచ్చినప్పుడు స్నేహితులను, మరికొందరిని కూడగట్టుకుని గ్రామంలో సామాజిక సేవా కార్యక్రమాలతో పలువురి ప్రశంసలందుకున్నారు. 1975లో భారతదేశంలో ఎమర్జెన్సీ విధించిన సమయంలో ఆయన యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ గాంధీకి సన్నిహిత మద్దతుదారునిగా ఉన్నారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఎన్నికలలో చంద్రబాబు నాయుడు ప్రతిభ, రాజకీయ వ్యూహ చతురత బయటపడింది. తరువాత శాసనమండలి ఎన్నికలలో పట్టభద్రుల నియోజకవర్గానికి పోటీచేయాలని ఆసక్తి చూపి నామినేషన్ వేసినప్పటికీ , స్థానిక నేతల కారణంగా విరమించుకోవలసి వచ్చింది. చంద్రబాబు నాయుడు 1978లో చంద్రగిరి శాసనసభ నియోజకవర్గం నుండి భారత జాతీయ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందాడు.1980 నుండి 1983 వరకు రాష్ట్ర సినిమాటోగ్రఫీ, సాంకేతిక విద్య, పశు సంవర్ధక శాఖ, పాడి పరిశ్రమ, చిన్నతరహా నీటిపారుదల శాఖా మంత్రిగా పనిచేశారు. సినీమాటోగ్రఫీ మంత్రిగా చంద్రబాబు ప్రముఖ తెలుగు సినిమా నటుడు నందమూరి తారక రామారావు దృష్టిలో పడ్డాడు. 1981, సెప్టెంబరు 10 న ఎన్.టి. రామారావు మూడవ కుమార్తె నందమూరి భువనేశ్వరిని వివాహమాడారు.

**తెలుగుదేశంపార్టీలో ప్రస్థానం :** నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని 1982, మార్చి 29న ప్రారంభించారు.1983 అసెంబ్లీ ఎన్నికలలో తెలుగు దేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ శాసనసభలో అద్య ధిక సీట్లు కైవసం చేసుకుంది. పార్టీ పెట్టిన 9 నెలలలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి తెలుగుదేశం పార్టీ అందరినీ ఆశ్చర్యపరచింది. చంద్రగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా చంద్రబాబునాయుడు తెలుగుదేశంపార్టీ అభ్యర్థి మేడసాని వెంకట్రామనాయుడు చేతిలో ఓటమి పాలయ్యాడు. తరువాత ఆయన తెలుగు దేశం పార్టీలో చేరారు.తరువాతి కాలంలో తెలుగుదేశం పార్టీలో రాజకీయంగా ఉన్నతస్థాయికి ఎదిగి పలు సంచలనాలకు కేంద్రబిందువయ్యారు. 1985 వరకు తెలుగుదేశం ప్రధాన కార్యదర్శిగా పార్టీ యంత్రాంగాన్ని పటిష్ఠం చేశాడు.

1984లో ఎన్టీఆర్ గుండె చికిత్స కోసం అమెరికాకు వెళ్లినప్పుడు నాదెండ్ల భాస్కరరావు కాంగ్రెస్తో చేతులు కలిపి కొంత మంది శాసనసభ్యలను తనవైపు తిప్పుకొని అడ్డదారిలో అధికారాన్ని చేజిక్కించుకొన్నారు. ఈ ఉపద్రవాన్ని తిప్పికొట్టడానికి చంద్రబాబు రంగప్రవేశం చేశారు. 1984 ఆగస్టు 16న నాదెండ్ల భాస్కరరావు, తన మద్దతుదారులతో పాటు అప్పటి రాష్ట్ర గవర్నరైన రాంలాల్ ని కలిసి పార్టీలో రామారావు మద్దతు కోల్పోయాడని, పార్టీ మద్దతు తనకే ఉన్నదని ప్రధానమంత్రి ఇందిరా గాంధీ లోపాయికారీ సహకారంతో ముఖ్యమంత్రి అయ్యాడు. గవర్నర్ అతనికి అసెంబ్లీలో మద్దతు నిరూపించుకోవడానికి నెల రోజులు గడువిచ్చాడు. ఆ సందర్భంలో చంద్రబాబునాయుడు తెలుగు దేశంపార్టీ శాసన సభ్యులతో భారత రాష్ట్రపతి ఎదుట పెరేడ్ నిర్వహించి రాజకీయ నైపుణ్యాన్ని ప్రదర్శిం చాడు. భాస్కరరావు శాసనసభలో మద్దతు కూడగట్టుకోలేకపోయాడు. ఫలితంగా సెప్టెంబరు 16న భాస్కరరావు ముఖ్యమంత్రిగా వైదొలిగాడు. 31 రోజుల అనంతరం రామారావు తిరిగి ముఖ్యమంత్రి పదవిని అధిష్టించారు. తన అల్లుడు చేసిన యుక్తికి ఆకర్షితుడైన రామారావు, చంద్రబాబునాయుడుని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పదవిని ఇచ్చారు. భాస్కరరావు తిరుగుబాటు యత్నం తరువాత చంద్రబాబు తెలుగు దేశం పార్టీలో ముఖ్యమైన పాత్రను పోషించారు. అప్పుడు ఎన్.టి.రామారావు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. అప్పుడు జరిగిన ఎన్నికలలో కుప్పం నుండి ఎన్నికై ప్రభుత్వంలో ఆర్థిక, రెవెన్యూ శాఖల మంత్రిగా చంద్రబాబు నాయుడు పనిచేసారు. 1989 ఎన్నికలలో పార్టీకి ప్రభుత్వం ఏర్పాటుచేయడానికి తగినంత మెజారిటీ లేక పోవడంతో, ప్రతిపక్ష హోదాతో శాసన సభలో అడుగుపెట్టనని ఎన్టీఆర్ ప్రకటించడంతో, నాయుడు శాసనసభలో తెలుగుదేశం తరుపున ప్రతిపక్షనాయకునిగా వ్యవరించారు. 1995వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీలో సంభవించిన పరిణామాల నేపథ్యంలో అధికారాన్ని చేజిక్కించుకున్నాడు. అప్పటి నుండి 2004 వ సంవత్సరం వరకు 9 సంవత్సరముల పాటు ముఖ్యమంత్రిగా కొనసాగి, అత్యధిక కాలం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన రాజకీయ నాయకునిగా చరిత్ర సృష్టించాడు. తర్వాత 2014 ఎన్నికల్లో విజయం సాధించారు.

**ఓటమికి బలమైన బదులు :** 2019 ఎన్నికలలో ఓటమి మాత్రం అవమానాలు, అవహేళనలు, నిర్బంధాలు, నిష్టూరాలతో నిండింద.. 45ఏళ్ల రాజకీయాన్ని అణిచివేయాలనే నియంతృత్వం. అన్నింటికి మించి అసెంబ్లీలో ఘోర పరాభవం. అంతే.. అప్పటివరకున్న ఓర్పు నశించింది. భ్రష్టుపట్టిన ఆంధ్రా రాజకీయాన్ని మార్చాలనే సంకల్పానికి పురుడు పోసింది.ఇది గౌరవ సభ కాదు కౌరవ సభ.. ఇంత అవమానం జరిగిన ఈ సభలో ఒక్క క్షణం కూడా ఉండను. మిమ్మల్ని గద్దె దించాక సీఎంగానే ఈ సభలో అడుగుపెడతా అంటూ చేసిన ప్రతిజ్ఞ ఫలించింది. ఏ సంఖ్యా బలం చూసి రెచ్చిపోయారో ఆ సంఖ్యలు తలదన్నేలా, ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా పూర్తిగా ఏకపక్ష విజయం నమోదు చేశారు చంద్రబాబు.నిస్తేజంగా ఉన్న పసుపు సైన్యంలో పోరాట స్ఫూర్తి నింపిన చంద్రబాబు.. తాను అనుకున్నది సాధించేందుకు పక్కాగా ప్లాన్ చేశారు. జనసేనాని పవన్ కల్యాణ్ ను కలుపుకుని ఆ తర్వాత బీజేపీ పొత్తుతో విజయానికి మార్గం సుగమం చేసుకున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా, వైసీపీ విమర్శలకు చలించకుండా తాను అనుకున్నది అనుకున్నట్లే చేసి చూపించారు. టార్గెట్ ను చేరుకున్నారు.ఈ 2024 ఎన్నికల గెలుపు చంద్రబాబుపై పెట్టిన భారం పెద్దదే అయినా ఆయన ఓర్పు,నేర్పు, పాలన దక్షణతో ప్రజలను మెప్పిస్తారన్న నమ్మకం మాత్రం నిలిచి ఉంది. ఈ 75 ఏళ్ల రాజకీయ చాణక్యుడి వ్యూహాలు ఆంధ్రప్రదేశ్ ను ఎలా మలుపులు తిప్పుతాయో వేచి చూడాల్సిందే.

# జీవ వైవిధ్యాన్ని కాపాడుదాం

ఆధునిక నిర్మాణాలు,వాతావరణ మార్పుల నేపథ్యంలో చాలా పక్షి జాతులు నశిస్తున్నాయి.అందులో పిచ్చుకలు అంతరించి పోయే పక్షి జాతుల్లో మొదటి వరుసలో ఉన్నాయి.నగరీకరణ,పల్లెల్లో కూడా మారుతున్న జీవన శైలి,పర్యావరణం వల్ల అంతటా ఈ ప్రమాదం ముంచుకు వస్తోంది. దానికి తోడు వాతావరణం లో మార్పులు,విపరీత మైన ఎండలు,తగ్గుతున్న హరితం వల్ల కూడా అవి అంతరించి పోయే దశ వేగవంతంగా తయారైంది. జీవవైవిధ్యం కోల్పోవడం మరిన్ని కొత్త ప్రకృతి పరమైన ఉపద్రవాలకు కారణభూత మౌతుంది.ఉదాహరణకు కొన్ని పక్షులు కీటకాల సంతతిని అదుపులో ఉంచుతాయి.తద్వారా పంటల పెరుగుదలకు ఊతమిస్తాయి. ఒక పక్షి జాతి లేదా జంతు జాతి నశిస్తే,దానితో పాటు పర్యావరణ సమతుల్యత అదుపు తప్పుతుంది.మరిన్ని విపరిణామాల్ని మానవాళి నెత్తిపై రుద్దుతుంది.కాబట్టి సమాజం అలాంటి విపత్తు రాకుండా జాగ్రత్త వహించాలి.జీవరాశుల ఉనికి కి భంగం రానీయకుండా,వాటి మనుగడకు సహకరించాలి. ఉదాహరణకు మండుటెండల్లో ఇంటి ఆవరణలో ఒక మట్టి పాత్ర ను నీటితో నింపి ఉంచొచ్చు.అది చిన్న పనిలా మనకు అనిపించినా, దాహంతో ఉన్న పక్షికి అదే పెద్ద సాయం.ఒక్కోసారి వాటి ప్రాణం నిలుస్తుంది.అలాగే పూర్వం మన ఇళ్లల్లో,పశువుల శాలల్లో చూరుకి వరి కంకులు వేలాడదీసే వారు. పిచ్చుకలు,ఇతర చిన్న పక్షులు హాయిగా వచ్చి చేరేవి.ఆ అలవాటుని మళ్లీ మనం వాడుకలోకి తీసుకురావాలి. జీవవైవిధ్యం, జీవ సంరక్షణ పట్ల విద్యార్థుల్లో అవగాహన కలిగించాలి.వారితో తదనుగుణమైన చర్యలు చేయించాలి.పెద్ద సభల్లో పెద్ద ఉపన్యాసాల కన్నా క్షేత్ర పరిధిలో చిన్న చిన్న సమూహాలకు నేర్పే అలవాట్లు పెద్ద మార్పు ని తీసురాగలవు.ఈ బాధ్యత అందరూ తీసుకోవాలి.


స్వానుభవం: మా ఇంటి టెర్రస్ పై మొక్కల్లో అనువైన చోట పక్షులు గూళ్లు కట్టుకుంటాయి.పిల్లలు పొదిగి,అవి రెక్కలొచ్చి ఎగిరే దాకా అక్కడే ఉంటాయి.వాటికి నీళ్లు,తిండిగింజలు పెడుతుంటాం.ఆ అతిథులు కిలకిలమం



టూ తిరగడం చూస్తే హాయిగా ఉంటుంది. ఈసారి వాటి కోసం మట్టి గూడు, వరికంకులు,నీళ్లకోసం మట్టి పాత్ర ను వైజాగ్ కు చెందిన గ్రీన్ క్లైమేట్ సంస్థ ప్రతినిధులు అందజేశారు.వారు ఇంతవరకూ లక్షల సంఖ్యలో ఇలాంటి పాత్రల్ని పంపిణీ చేసినట్లు తెలిపారు.అభినందనీయం. చూడాలి.మా మిద్దె పై పెట్టిన ఆ మట్టి గూడు కి అలవాటు పడతాయో లేక పాత గూడులోనే ఉంటాయో? వాటికి పూరి గూడు స్థానే మెరుగైన

## శ్రీ జగదాంబ పెరల్స్ 'ఓరా' ప్రారంభం

హైదరాబాద్ హైదరాబాద్ లో ఐకానిక్ ఆభరణాల బ్రాండ్ అనగానే ప్రతీ ఒక్కరికీ గుర్తుకు వచ్చేది శ్రీ జగదాంబ పెరల్స్. ఎన్నో ఏళ్లుగా హైదరాబాద్ వాసులకు విస్తృతమైన సేవలు అందిస్తున్న శ్రీ జగదాంబ పెరల్స్... తాజాగా ల్యాబ్ గ్రోన్ డైమండ్స్ మార్కెట్ లోకి ప్రవేశిస్తున్నట్లు ప్రకటించింది. ఇందుకోసం ప్రత్యేకంగా ఓరా అనే ప్రత్యేకంగా ఒక బ్రాండ్ క్రియేట్ చేసి విక్రయాలు మొదలుపెట్టింది. శ్రీ జగదాంబ పెరల్స్ భారతదేశ ఆభరణాల పరిశ్రమలో ఒక అద్భుతమైన మరియు వారసత్వ బ్రాండ్. హైదరాబాద్లో నిజాం కాలం అంటే 1924 నుంచి వినియోగదారులకు సేవలు అందిస్తుంది. ముత్యాలు, రత్నాలు, బంగారం మరియు వజ్రాల ఆభరణాల విషయంలో పేరు పొందిన శ్రీ జగదాంబ పెరల్స్... 1975లో హైదరాబాద్లోని %వీ+% రోడ్లో మొట్టమొదటి స్టోర్స్ ని ప్రారంభించింది. అప్పటినుంచి నాణ్యతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ... నమ్మకమైన సంస్థగా పేరు తెచ్చుకుంది. అన్నింటికి మించి.. ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది విశ్వాసాన్ని సంపాదించుకుంది. ఈ సందర్భంగా శ్రీ జగదాంబ పెరల్స్ మేనేజింగ్ భాగస్వామి అవనీష్ అగర్వాల్ మాట్లాడుతూ.. "ఓరాతో, మేము ఆధునిక భారతీయ మహిళ అభివృద్ధి చెందుతున్న అభిరుచిని దృష్టిలో ఉ ంచుకుని వీటిని అందిస్తున్నాము. ఈ కలెక్షన్ కేవలం అందం యొక్క వేడుక మాత్రమే కాదు - ఇది ఆభరణాల భవిష్యత్తు వైపు ఒక చేతన అడుగు." అని అన్నారు ఆయన.




## లాభాల బాట పట్టిన సూచీలు

### 79 వేల పైకి సెన్సెక్స్.. బ్యాంక్ నిఫ్టీ ఆల్ టైమ్ రికార్డ్ - సెన్సెక్స్ 855, నిఫ్టీ 273 పాయింట్లు చొప్పున లాభం

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వం-ˇసగా ఐదో ట్రేడింగ్ సెషన్లోనూ లాభాలు ఆర్జించాయి. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాలు ఉన్నప్పటికీ మన మార్కెట్లు మాత్రం పరుగులు పెడుతున్నాయి. అమెరికా టారిఫ్ల ఆందోళనల ప్రభావం తగ్గుముఖం పట్టడం, సానుకూల త్రైమాసిక ఫలితాలు, విదేశీ సంస్థాగత మదుపర్ల పెట్టుబడులు తిరిగి రావడం సానుకూల సెంటిమెంట్కు కారణమైంది. దీంతో సెన్సెక్స్ మళ్లీ 79వేల మార్కు దాటగా.. నిఫ్టీ 24వేల ఎగువన ముగిసింది. బ్యాంకింగ్ రంగ షేర్లు రాణిస్తుండటంతో బ్యాంక్ నిఫ్టీ 55 వేల మార్కు దాటింది. 55,304 వద్ద ఆల్టైమ్ గరిష్ఠాన్ని నమోదు చేసింది.

సెన్సెక్స్ ఉదయం 78,903.09 (క్రితం ముగింపు 78,553.20) పాయింట్లతో లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఇంట్రాడే 79,635.05 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ చివరకు 855 పాయింట్ల లాభంతో 79,408.50 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 273.90 పాయింట్ల లాభంతో 24,125 .55 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.13గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టెక్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంక్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, మహీంద్రా అండ్ మహీం ద్రా షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అదానీ పోర్ట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఐటీసీ, ఏషి యన్ పెయింట్స్, నెస్లే ఇండియా షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 66 డాలర్ల వద్ద ట్రేడవు తుండగా.. బంగారం ఔన్సు రికార్డు స్థాయిలో 3397 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

**కారణాలివే..**

హెచ్డీఎఫ్సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ సానుకూల త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో బ్యాంకింగ్ రంగ స్టాక్స్ నేడు రాణించాయి.విదేశీ సంస్థాగత మదుపర్లు పెట్టుబడులు పెరిగాయి. గత వారం విదేశీ పోర్ట్ఫోలియో ఇన్వెస్టర్లు రూ.8,472 కోట్ల



పెట్టుబడులు పెట్టారు.భారత్, అమెరికా మధ్య త్వరలోనే ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉన్నట్లు వస్తున్న కథనాలు మదుపర్ల సెంటిమెంట్ను బలపర్చాయి. ఏప్రిల్ 23 నుంచి ఇరు దేశాల మధ్య దీనిపై చర్చలు జరగనున్నాయి. డాలర్తో పోలిస్తే రూపాయి మారకం విలువ బలపడుతోంది. నేటి ట్రేడింగ్లో రూపాయి 25 పైసలు బలపడి 85.05గా కొనసాగుతోంది. అటు చమురు ధరలు క్షీణించడం కూడా మార్కెట్ ర్యాలీకి ఓ కారణమైంది.

## రూ.లక్ష మార్కు చేరువలో బంగారం ధర..

### ఇక కొనడం కష్టమే నంటున్న సామాన్యులు - డొనాల్డ్ ట్రంప్ సుంకాల ప్రభావం - అమెరికా-చైనా మధ్య నడుస్తున్న వాణిజ్య యుద్ధం - ఫెడరల్ రిజర్వ్ తో వివాదంతో మరింత భారం - రూ.1,11,000 కి చేరుకున్న కిలో వెండి ధర

ఊహించినట్లుగానే బంగారం ధరలు లక్షకు చేర-ˇవైయింది. గత కొద్దిరోజుగా ఆకాశాన్నంటుతున్న బంగారం ధరలు.. ఈరోజు ధరలు ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. 22 క్యారెట్ల తులం బంగారానికి ఏకంగా రూ.700 పెరిగి రూ. 90,150 కి చేరుకుంది. 24 క్యారెట్ల తులం బంగారం ధరకు రూ.770 పెరిగి రూ.98,350 వద్ద కొనసాగుతోంది. పసిడి ధరలు పెరిగిన క్రమంలో దీనిపై పెట్టుబడులు చేసిన ఇన్వెస్టర్లు మాత్రం.. ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కానీ బంగారం కొనుగోలు చేయాలని చూస్తున్న.. వారికి మాత్రం ఈ రేట్లు నిరాశను మిగిల్చాయి. బంగారం ధరలు ఇంతలా పెరగడానికి ప్రధాన కారణం.. అమెరికా డాలర్ బలహీనపడటం, డొనాల్డ్ ట్రంప్ సుంకాల ప్రభావం, అమెరికా-చైనా మధ్య నడుస్తున్న వాణిజ్య యుద్ధం, ఫెడరల్ రిజర్వ్ తో వివాదం పలు అంశాలు ఈ ధరల పెరుగుదలకు కారణం అని నిపుణులు చెబుతున్నారు. వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్లో అమెరికా వేసిన అధిక సుంకాలపై చైనా ఫిర్యాదులు చేసింది. ఈ చర్య భవిష్యత్తులో దిగుమతి విధానాలను ప్రభావితం చేయవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే.. అమెరికా చైనాతో సంప్రదింపులను ఆల్రెడీ మొదలుపెట్టింది. అయితే, ఈ చర్చల్లో ఇప్పటి వరకూ ఎలాంటి ఒప్పందాలు జరగలేదు. అందుకే, చైనా ఎగుమతి నిషేధాలు, పరస్పర చర్చల్లో ప్రారంభ దాడిగా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ వారంలో లక్ష రూపాయలకు.. చేరుకునే అవకాశం ఉందని నిపుణులుఅంచనా వేస్తున్నారు. తాజాగా ప్రధాన నగరాల్లో గోల్డ్ రేట్స్ ఎలా ఉన్నాయో పరిశీలిద్దాం..

**బంగారం ధరలు ఇలా** హైదరాబాద్లో 22 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.90,150 కి చేరుకుంది. 24 క్యారెట్ల తులం బంగారం ధర రూ.98, 350 వద్ద ట్రేడ్ అవుతోంది. విజయవాడలో 22 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.90,150 ఉండగా.. 24 క్యారెట్ల తులం బంగారం ధర రూ.98, 350 వద్ద కొనసాగుతోంది. వైజాగ్లో 22 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.90,150 వద్ద కొనసాగుతోంది. 24 క్యారెట్ల తులం బంగారం ధర రూ.98, 350 ఉంది.రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.90, 300ఉంది. 24 క్యారెట్ల తులం బంగారం ధర రూ.98, 500 వద్ద కొనసాగుతోంది.చెన్నైలో 22



క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.90,150 కి చేరుకుంది. 24 క్యారెట్ల తులం బంగారం ధర రూ.96, 320 వద్ద కొనసాగుతోంది.ముంబై, కేరళ, కోల్ కత్తాలో 22 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.90,150 వద్ద కొనసాగుతోంది. 24 క్యారెట్ల తులం బంగారం ధర రూ.96,320 వద్ద ట్రేడింగ్లో ఉంది.

**వెండి ధరలు ఇలా..** బంగారం ధరలు మాదిరిగా.. వెండి ధరలు కూడా చుక్కల్లో విహరిస్తున్నాయి. ఈరోజు వెండి ధరలు చూస్తే.. చెన్నై, హైదరాబాద్, కేరళ, వైజాగ్ లో కిలో వెండి ధర రూ.1,11,000 కి చేరుకుంది.ముంబై, కోల్ కత్తా, బెంగళూరు, ఢిల్లీలో కిలో వెండి ధర రూ.1,01,000 వద్ద కొనసాగుతోంది.

## అధునాతన తయారీ కేంద్రాన్ని ఆరంభించిన డైఫుకు ఇంట్రాలాజిస్టిక్స్

హైదరాబాద్ డైఫుకు ఇంట్రాలాజిస్టిక్స్ ఇండియా ప్రై.లి. ఇంట్రాలాజిస్టిక్స్ మరియు మెటీరియల్ హ్యాండ్లింగ్ ఆటోమేషన్లో గ్లోబల్ లీడర్గా ఉన్న జపాన్కు చెందిన డైఫుకు కో., లిమిటెడ్ అను బంధ సంస్థ అయిన లిమిటెడ్, తెలంగాణలోని హైదరాబాద్లో తన కొత్త మైలురాయి ₹2.27 బిలియన్ల అత్యాధునిక తయారీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది.

ఈ మైలురాయిపై వ్యాఖ్యానిస్తూ, డైఫుకు ఇంట్రా లాజిస్టిక్స్ ఇండియా సిఈఓ . హిరోషి గెషిరో మాట్లాడుతూ, "భారతదేశం మా అత్యంత వ్యూహాత్మక ప్రపంచ మార్కెట్లలో ఒకటిగా నిలుస్తుంది, మరియు ఈ సదుపాయం దాని శక్తివంతమైన




వృద్ధి కథనం మరియు సంభావ్యతపై మా లోతైన విశ్వాసాన్ని నొక్కి చెబుతుంది. ఇది మేక్ ఇన్ ఇండియా చొరవతో సజావుగా సమలేఖనం చేస్తుం ది. లాజిస్టిక్స్ ఎకోసిస్టమ్ భారతదేశ మౌలిక సదుపాయాలకు మద్దతివ్వడంతోపాటు, ఈ సదుపాయం స్థానిక ప్రతిభకు సాధికారత, డ్రైవింగ్ సహకారం మరియు భారతదేశంలోని ఇంట్రాలాజిస్టిక్స్ భవిష్యత్తును రూపొందించడంలో మా అంకితభావాన్ని సూచిస్తుందన్నారు.

"మా ₹2.27 బిలియన్ల పెట్టుబడి మౌలిక సదు-పాయాలకు మించినది-ఇది అత్యాధునిక సాంˆకేతికత, స్థానిక నైపుణ్యం మరియు సుస్థిర తను మిళితం చేసి ఇంట్రాలాజిస్టిక్స్ భవిష్యత్తును పునర్నిర్వచించటానికి భారతదేశ ప్రజలకు నిబద్ధత.ఆవిష్కరణ, అర్థవంతమైన ప్రభావాన్ని సృష్టించడం మా కస్టమర్లు మరియు కమ్యూనిటీలకు శ్రేష్ఠతను అందించడం మాలక్ష్య ం అన్నారు.

## ఓఎన్డిసి నెట్ వర్క్లో యుటిఐ మ్యూచువల్ ఫండ్

ముంబై : భారతదేశంలోని ప్రముఖ మ్యూచువల్ ఫండ్ హౌస్ లలో ఒకటైన యుటిఐ అసెట్ మేనేజ్మెంట్ కంపెనీ ప్రముఖ ఫైనాన్షియల్ టెక్నాలజీ సొల్యూషన్స్ ప్రొవైడర్ అయిన సైబ్రిల్లా సహకారంతో ఓపెన్ నెట్వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ నెట్వర్క్లో తన ఏకీకరణను ప్రకటించింది.

యుటిఐ ఏఎంసి చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ వినయ్ లఖోటియా మాట్లాడుతూ, "ఈ ఏకీకరణ ఆర్థిక చేరికపై మా కొనసాగుతున్న నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. మా పెట్టుబడి ఉత్పత్తులను పెద్ద పెట్టుబడిదారుల సంఘానికి తీసుకురావడం మరియు మొదటిసారి పెట్టుబడిదారులకు సాధికా రత కల్పించడం పట్ల మేము సంతోషిస్తున్నాము. సంపద సృష్టి." అన్నారు.

ఎస్విపి -ఫైనాన్షియల్ సర్వీసెస్ హృషికేష్ మెహతా మాట్లాడుతూ యుటిఐ ఏఎంసి సైబ్రిల్లా ద్వారా ఓఎన్ డిసి నెట్వర్క్కి రావడంతో, పెట్టుబడి యాక్సెస్ను మరింత కలుపుకొని మరియు మౌలిక సదుపాయాల ఆధారితంగా మార్చడానికి మేము ఒక అర్థవంతమైన అడుగు వేస్తున్నాము. ఈ సహకారం ద్వారా యుటిఐ వెలుపల ఉన్న విశ్వసనీయ సంస్థలను చేరుకోవడానికి మేము లక్ష్యంగా పెట్టుకున్న సంప్రదాయాలను ప్రతిబింబిస్తుంది. ఫార్మల్ ఫైనాన్స్, కొత్త అడ్డంకులను సృష్టించడం ద్వారా కాదు, వాటిని తొలగించడం ద్వారా ఇది ఒక నిశ్శబ్దమైన కానీ ముఖ్యమైన మార్పని వ్యాఖ్యానించారు.

## కెటిఎం 390 ఏన్డ్రో ఆర్ వచ్చేసింది.

పూణే టూ వీలర్ బ్రాండ్ లో నేటి కుర్రకారుని విపరీతంగా నచ్చే బ్రాండ్ అంటే ప్రతీ ఒక్కరూ చెప్పేది కెటిఎం కుర్రకారుకి (యువతకు) ఈ బ్రాండ్ విపరీతంగా నచ్చడానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. అతి ప్రధానమైనది బైక్ ఎంతో దృఢమైనది, నమ్మదగినది. దీంతోపాటు ఇప్పుడు ఈ కేటీఎమ్ యొక్క సరికొత్త ఏన్డ్రో ఆర్ అనే పేరుకు ఇది తగినైనది కెటిఎం 390 ఏన్డ్రో ఆర్ మీ ఆఫ్ రోడ్ ప్రయాణాన్ని అద్భుతంగా మారుస్తుంది. అంతేకాకుండా పర్వత మార్గాలలో ఉన్నట్లే పట్టణ అడవిలో కూడా చాలా అద్భుతంగా ఉంటుంది.

కెటిఎం 390 ఏన్డ్రో ఆర్ అనే ఈ అద్భుతమైన బైక్ ను కెటిఎం స్టేబుల్ నుండి ఎండ్యూరో సెగ్మెంట్ను భారత మార్కెట్కు పరిచయం చేస్తుంది. ఇక దీని ప్రత్యేకతలను ఒక్కసారి పరిశీలిస్తే... లాంగ్ ట్రావెల్ సస్పెన్షన్, 21/18-అంగుళాల స్పోక్ వీల్స్, కొత్త మినిమల్ టిఎఫ్ డాష్బోర్డ్, రైడ్ మోడ్లు మరియు స్విచ్చబుల్



%ూది%ఏబిఎస్ తో, సెగ్మెంట్ లోనే సూపర్బ్ బెంచ్ మార్క్ ను సెట్ చేస్తుంది. అన్నింటికి మించి రియల్ వరల్డ్ డ్యూయల్-స్పోర్ట్ సామర్థ్యాన్ని అందిస్తుంది.

ఈ సరికొత్త బైక్ లాంచ్ సందర్భంగా బజాజ్ ఆటో లిమిటెడ్ ప్రో-బైకింగ్ అధ్యక్షుడు మాణిక్ నంగియా మాట్లాడుతూ, "ఇవాళ కెటిఎం ఒక ముఖ్యమైన రోజు. ఎందుకంటే మేము కెటిఎం 390 ఏన్డ్రో ఆర్ ను గర్వంగా ప్రారంభిస్తున్నాము, ఇది మా 'రెడీ టు రేస్' తత్వానికి నిజమైన స్వరూపం. 1990లో మా మొదటి ప్రపంచ ఛాంపియన్షిప్ విజయం నుండి ఎండ్యూరో పోటీలో కెటిఎం గొప్ప వారసత్వాన్ని నిర్మించడం ద్వారా, ఈ మోటార్సైకిల్ 500 సిసి కంటే తక్కువ తరగతిలో బహుముఖ ప్రజ్ఞను పునర్నిర్వచించింది. కెటిఎం 390 ఏన్డ్రో ఆర్రైడర్లకు సవాలుతో కూడిన ఆఫ్-రోడ్ ట్రైల్స్ రెండింటినీ జయించే విశ్వాసాన్ని అందిస్తుంది. ఎండ్యూరో-కేంద్రీకృత ప్లాట్ఫామ్ మరియు అధునాతన లక్షణాలతో, కొత్త తరం రైడర్లు వారి పరిమితులను అన్వేషించడానికి శక్తినిస్తుందని మేము విశ్వసిస్తున్నాము. కెటిఎం 390 ఏన్డ్రో ఆర్కేవలం మోటార్సైకిల్ కాదుబీ రోజువారీ ప్రయాణాల నుండి వారాంతపు ఆఫ్-రోడ్ సాహసాల వరకు మీ రైడ్ను పునర్నిర్వచించడానికి ఇది ఒక ఆహ్వానం." అని అన్నారు ఆయన.

## శరత్ సిటీలో 'మ్యాడ్ ఓవర్ డోనట్స్' ప్రారంభం





హైదరాబాద్ నగరవాసులు ఇక పూర్తిగా కొత్త స్థాయి ఆనందాన్ని అనుభవించవచ్చు. మ్యాడ్ ఓవర్ డోనట్స్ శరత్ సిటీ మాల్లో సరికొత్త ఫ్లాగ్షిప్ స్టోర్తో తన తాజా విస్తరణను ప్రకటించింది. 100% గుడ్లు లేని (ఎగ్ లెస్) డోనట్స్ మరియు ఉత్సాహభరితమైన, ఆహ్లాదకరమైన వాతావరణానికి ప్రసిద్ధి చెందిన ఎంఓడీ ముత్యాల నగరానికి తన 'సర్కిల్ ఆఫ్ హ్యాపీనెస్'ను తీసుకువచ్చింది. మ్యాడ్ ఓవర్ డోనట్స్ (ఎంఓడీ) అనేది భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన డోనట్ బ్రాండ్లలో ఒకటి. "హైదరాబాద్కు గొప్ప ఆహారం, ఉత్సాహభరిత రుచుల పట్ల ఉన్న ప్రేమ ఎంఓడీకి సరైన ప్రదేశంగా మారింది. ఈ డైనమిక్ నగరానికి మా చేతితో తయారు చేసిన విందులను తీసుకురావడానికి మేం సంతోషిస్తున్నాం. నిరంత రం పెరుగుతున్న సర్కిల్ ఆఫ్ హ్యాపీనెస్ లో చేరడానికి హైదరాబాదీలను స్వాగతించడానికి ఎదురుచూస్తు న్నాం" అని మ్యాడ్ ఓవర్ డోనట్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీఈఓ తారక్ భట్టాచార్య అన్నారు.విచిత్రమైన వైబ్లు, మరెంతో వినోదంతో ఎంఓడీ ఇప్పుడు హైదరాబాద్కు ఇష్టమైన హ్యాంగ్అవుట్ స్పాట్గా మారడానికి సిద్ధంగా ఉంది. కాబట్టి, మీ గ్యాంగ్ తో కలిసి శరత్ సిటీ మాల్లో ఎంఓడీకి రండి - ఎందుకంటే డోనట్స్తో ఆనందం మెరుగ్గా ఉంటుంది!

## జేఎస్ డబ్ల్యూ పెయింట్స్ 'సౌండ్ ఆఫ్ కలర్'

ముంబై: 21 బిలియన్ డాలర్ల జేఎస్ డబ్ల్యూ గ్రూప్ లో భాగమైన, భారతదేశంలో పర్యావరణ అను కూల పెయింట్స్ దిగ్గజా ల్లో ఒకటైన జేఎస్డ బ్ల్యూ పెయిం ట్స్, 'సౌండ్ ఆఫ్ కలర్' క్యాంపెయిన్ని ఆవిష్కరించేందుకు సిద్ధమైంది. ఇది ధ్వనికి ప్రేరణగా నిల్చే వర్ణాలను ప్రతిఫలించేలా, సంగీతం మరియు విజువల్ స్టోరీటెల్లింగ్ విశిష్టమైన మేళవింపుగా ఉంటుంది.భారతదేశపు ఇండిపెండెంట్ ఆర్టిస్టుల అగ్రగామి ప్లాట్ఫాం సాంగ్డ్రా (%ూశీఅస్త్రనవష%) భాగస్వామ్యంతో ఈ ప్రయోగాత్మకమైన క్యాంపెయిన్ తొలిసారిగా ఆవిష్కరించబడింది. ఇందులో వన్ మినిట్ మ్యూజిక్ వీడియోలు ఉంటాయి. జేఎస్డబ్ల్యూ పెయింట్స్ పోర్ట్ఫోలియోలోని నిర్దిష్ట వర్ణాల భావాన్ని వివరించే విధంగా ఒక్కో ట్రాక్ ఉంటుంది. 'సౌండ్ ఆఫ్ కలర్' క్యాంపెయిన్లో ఒక్కో ట్రాక్, నిర్దిష్ట వర్ణపు భావోద్వేగాలను తలపించేలా సమకాలీన ఇండిపెండెంట్ ఆర్టిస్టులు తీర్చిదిద్దారు. ప్రముఖ ఇండిపెండెంట్ ఆర్టిస్టులైన కబీర్ కేఫ్, ఈపీఆర్ అయ్యర్, మాధుర్ శర్మ, రఘు దీక్షిత్ ఈ ట్రాక్లను కంపోజ్ చేశారు. వివిధ మానసిక స్థితులను, భావోద్వేగాలను ప్రతిబింబించే వర్ణాలతో ఈ మ్యూజిక్ వీడియోలు ఆకట్టుకునే విధంగా రూపొందించబడ్డాయి.

"మనం రంగులను అనుభూతి చెందడానికి సంబంధించి సౌండ్ ఆఫ్ కలర్ అనేది ఒక తాజా, సృజనాత్మకమైన దృష్టి కోణంగా ఉంటుంది. ఇది సంగీతం ద్వారా రంగులను అనుభూతి చెందే విధంగా ఉంటుంది. సాంగ్డ్రా ఆర్టిస్టులతో జట్టుకట్టడం ద్వారా ఈ కాన్సెప్టునకు ఒక విశిష్టమైన దృష్టికోణాన్ని జోడించినట్లయింది. వర్ణాలతో మనం కనెక్ట్ అయ్యే విధానాన్ని పునర్నిర్వచించాలనేది, రంగులను ఎంచుకోవడాన్ని ఒక భావోద్వేగభరితమైన అనుభూతిగా తీర్చిదిద్దాలనేది మా లక్ష్యం. ఈ క్యాం పెయిన్ బహుళ డిజిటల్ ప్లాట్ఫాంలపై విడుదల చేయబడుతుంది" అని జేఎస్డబ్ల్యూ పెయింట్స్ జాయింట్ ఎండీ, సీఈవో . ఎ. ఎస్. సుందరేశన్ తెలిపారు.

## ఒప్పో #లైవ్ అన్ స్టాపబుల్ ప్రచారం





న్యూఢిల్లీ : ఒప్పోఇండియా కె13 5జి స్మార్ట్ఫోన్ను ప్రారంభించిన సందర్భంగా చ లైవ్ అన్ స్టాపబుల్ ఉల్లాసభరితమైన ప్రచారాన్ని ప్రారంభించింది %-% ఇది దాని ప్రసిద్ధ కె సిరీస్కి సరికొత్త జోడింపు. చలన చిత్రం %ఖ% సిరీస్ యొక్క బోల్డ్ మరియు పనితీరు-ఆధారిత గుర్తింపును ప్రతిబింబిస్తుంది మరియు కె13 యొక్క స్థానాలను 'ఓవర్పవర్డ్ )' పరికరంగా నొక్కి చెబుతుంది, ఇక్కడ ఇది చాలా ముఖ్యమైనది - మృదువైన మల్టీ టాస్కింగ్, లీనమయ్యే గేమింగ్, దీర్ఘకాలిక బ్యాటరీ జీవితం మరియు నమ్మదగిన కనెక్టివిటీ, దీనిని %ుూ% ఫోన్ అని పిలుస్తుంది.ఒప్పోఇండియా ఉత్పత్తి మరియు డిజిటల్ మార్కెటింగ్ హెడ్ సుశాంత్ వశిష్ట ఇలా అన్నారు: "ఒప్పో కె13 5 జి ని ప్రారంభించడం ద్వారా, భారతదేశంలో ₹20 కె కంటే తక్కువ విభాగంలో 'ఓవర్పవర్డ్' పనితీరు ఏమిటో మేము పునర్నిర్వచించాము. బ్రాండ్ చలనచిత్రం యువత జీవనశైలి యొక్క స్ఫూర్తిని మరియు పాప్-కల్చర్ సందేశాన్ని మెరుగుపరుస్తుంది. "గేమ్ బ్యాటిల్" దృష్టాంతం మరియు ఆకర్షణీయమైన ర్యాప్ ట్యూన్ ద్వారా అందించబడిన మన యువత ప్రకంపనలు, ఒప్పో కె13 మాదిరిగానే ఈ చిత్రం నేటి యువతకు అర్థవంతమైన మరియు సృజనాత్మకతను అందించడంలో ఒక సాహసోపేతమైన ముందడుగు. అని వ్యాఖ్యానించారు.

### టాటా మోటార్స్ టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ భాగస్వామ్యం

దేశపు ప్రముఖ ఆటోమొబైల్ తయారీదారు అయిన టాటా మోటార్స్ మరియు టాటా పవర్ యొక్క అనుబంధ సంస్థ మరియు భారతదేశ క్లీన్ ఎనర్జీ ట్రాన్సిషన్లో ముందున్న టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ , ఒక మైలురాయితో కూడిన పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ )పై సంతకం చేసింది.సంవత్సరానికి సుమారుగా 300 మిలియన్ యూనిట్ల స్వచ్ఛమైన విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి సెట్ చేయబడింది, ఈ ప్రాజెక్ట్ ప్రతి సంవత్సరం 2 లక్షల టన్నుల సిఓ ఉద్గారాలను భర్తీ చేస్తుంది. సహ-పెట్టుబడి మరియు దీర్ఘకాలిక విద్యుత్ కొనుగోలు ఒప్పందం ద్వారా ప్రారంభించబడిన ఈ ఇంటిగ్రేటెడ్ విండ్-సోలార్ హైబ్రిడ్ సొల్యూషన్, మహారాష్ట్ర మరియు గుజరాత్లోని టాటా మోటార్స్ యొక్క ఆరు తయారీ కేంద్రాలకు ప్రత్యేకంగా ఆకుపచ్చ, తక్కువ ఖర్చుతో కూడిన ఇంధనాన్ని అందిస్తుంది, వాణిజ్య మరియు ప్రయాణీకుల వాహనాల ఉత్పత్తికి మద్దతు ఇస్తుంది.

టాటా మోటార్స్ యొక్క ఆపరేషన్స్, కమర్షియల్ వెహికల్స్ వైస్ ప్రెసిడెంట్ మిస్టర్ విశాల్ బాద్షా మాట్లాడుతూ, "భారతదేశం యొక్క మొబిలిటీ మరియు లాజిస్టిక్స్ ఎకోసిస్టమ్ యొక్క కీలకమైన డ్రైవర్గా, టాటా మోటార్స్ కమర్షియల్ వెహికల్స్ మా స్థిరమైన తయారీలో ఈ ప్రాజెక్ట్ను తిరిగి తయారు చేయడంలో ఉదాహరణగా ముందుకు సాగడం గర్వంగా ఉంది. మా కార్యకలాపాలలో శక్తిని మరియు మా ఆర్ ఈ -100 లక్ష్యాలను చేరుకునేటప్పుడు మా కార్బన్ పాదముద్రను తగ్గించడం, ఇది ఉత్పత్తి నుండి పనితీరు వరకు ప్రతి దశలో స్థిరమైన చలనశీలత పరిష్కారాలను అందించే మా విస్తృత ప్రయోజనాన్ని ప్రతిబింబిస్తుందన్నారు.

## శ్రీ సత్యసాయిబాబా: ప్రేమ, సేవ, పరివర్తన వారసత్వం



ఏప్రిల్ 24న ప్రపంచమంతా మహా ఆరాధనా దినోత్సవంగా, ప్రపంచ మానవ విలువల దినోత్సవంగా జరుపుకుంటున్న తరుణంలో, శ్రీ సత్యసాయిబాబా ఐక్యత, కరుణ, మానవీయ విలువల వారసత్వం కొత్త ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది- ముఖ్యంగా ఆయన శతజయంతి ఉత్సవాలు సమీపిస్తున్నాయి.దైవిక అద్భుతాలు, ఆధ్యాత్మిక బోధనలతో నిండిన బాబా జీవితం కుల, మత, మతాలకు అతీతంగా అందరిలోని దైవత్వాన్ని మేల్కొల్పడమే లక్ష్యంగా పనిచేసింది. అతని మార్గదర్శక సూత్రం"అందరికీ సేవ చేయండి", "హెల్ప్ ఎవర్, హర్ట్ నెవర్" ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి స్ఫూర్తినిస్తూనే ఉంది.ఎడ్యుకేషన్ (ఎడ్యుకేషన్): విద్యా ఔన్నత్యాన్ని, లోతైన మానవీయ విలువలను పెంపొందించిన శ్రీ సత్యసాయి ఉచిత విద్యా సంస్థల నుంచి ప్రపంచవ్యాప్తంగా లక్ష మందికి పైగా విద్యార్థులు పట్టభద్రు లయ్యారు. బాల వికాస్ కార్యక్రమం ద్వారా 20 లక్షల మందికి పైగా చిన్నారు లు లబ్ధి పొందారు.ఆరోగ్య సంరక్షణ: సామాజిక ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా 300 లక్షలకు పైగా రోగులకు ఉచిత చికిత్సను అందిస్తూ ప్రపంచ స్థాయి ఆసుపత్రులు మరియు మొబైల్ క్లినిక్ ల ద్వారా బాబా సంపూర్ణ ఆరోగ్య సంరక్షణకు మార్గదర్శకంగా నిలిచారు.సామాజిక సేవ (సోషియో కేర్): సేవను ఒక దివ్య కార్యంగా ఆయన దార్శనికత 1.5 కోట్లకు పైగా ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు మరియు సాయి సెంటర్ల ద్వారా ప్రపంచవ్యాప్తంగా పంపిణీ చేయబడిన మిలియన్ల ఉచిత భోజనంతో సహా బృహత్తర ప్రాజెక్టులకు దారితీసింది.ఈ నవంబర్లో పుట్టపర్తిలో జరిగే గొప్ప శతాబ్ది ఉత్సవాలకు భక్తులు సిద్ధమవుతుండగా, బాబా సందేశం కాలాతీతంగా నిలిచి, మానవాళిని అంతర్గత పరివర్తన మరియు సార్వత్రిక ప్రేమ వైపు నడిపిస్తుంది.

## అమెజాన్లో పెట్స్, బేబీస్ ఆరోగ్యానికి వేసవి సలహాలు

బెంగళూరు పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో, చల్లగా సౌకర్యవంతంగా ఉండటానికి అత్యంత ప్రాధాన్యత ఉంది అమెజాన్.ఇన్ పూర్తి సీజన్ అంతటా మీరు చల్లగా మరియు సౌకర్యవంతంగా ఉండటానికి సహాయ పడుతుంది. పునరుత్తేజం కలిగించే పానియాల నుండి శక్తిని కలిగించే బూస్టర్స్ వరకు, పెట్ గ్రూమింగ్ అవసరాలు, మరియు బేబీ కేర్ ఉత్పత్తుల వరకు, ఈ సమగ్రమైన గమ్యస్థానంలో వేగవంతమైన మరియు నమ్మకమైన డెలివరీ యొక్క సౌకర్యంతో గొప్ప విలువకు వేసవి అవసరాల యొక్క విస్తృత శ్రేణిని కలిగి ఉంది. అమేజాన్ పేని వినియోగిస్తూ కస్టమర్లు అదనపు ఆదాలు మరియు సౌకర్యాన్ని కూడా ఆనందించవచ్చుబీ ప్రైమ్ సభ్యులు 10 లక్షలం ఉత్పత్తుల పై అదే-రోజు డెలివరీని ఆనందించవచ్చు. మీరు ఎండలో బయటకు వెళ్లడానికి ప్రణాళిక చేసినా లేదా ఇంట్లోనే చల్లగా ఉండటానికి మార్గాలను పరిశీలించినా, ప్రముఖ బ్రాండ్స్ యైన లిక్విడ్ ఎల్ వి ., స్లీపీ ఔల్, గ్లూకాన్-%ఔ%, హిమాలయ, బాంబూ నేచర్, పెట్ విట్, గూఫీ టైల్స్ వంటి ప్రముఖ బ్రాండ్స్ నుండి మీ ఇంటి వద్దకు నేరుగా అన్ని అవసరాలు అందచేయబడేలా అమెజాన్.ఇన్ నిర్ధారిస్తుంది.





## కొత్త మైలురాయి అందుకున్న హ్యుందాయ్




గురుగ్రామ్ 5: భారత దేశంలోని ప్రముఖ ప్రీమియం స్మార్ట్ మొబిలిటీ సొల్యూషన్స్ ప్రొవైడర్ అయిన హ్యుం దాయ్ మోటార్ ఇండి యా లిమిటెడ్ , కస్టమ ర్ ప్రాధాన్యతలో గణనీ య మైన మార్పును ప్రకటించింది, సన్రూఫ్ - అమర్చిన వాహనాల వ్యాప్తి 53.2%కి పెరిగింది, ప్రీమియం ఫీచర్లకు పెరుగుతున్న ప్రాధాన్యతను నొక్కి చెబుతుంది. అదనంగా, 2024-25 ఆర్థిక ఏడాది లో హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ మొత్తం దేశీయ అమ్మకాలకు %ూఖఎ%లు 68.5% సహకారం అందించాయి, ఇది మునుపటి సంవత్సరంలో 63.2% నుండి వారి వాటాలో గణనీయమైన పెరుగుదలను సూచిస్తుంది. ఈ మైలురాయి ఎస్యువి సెగ్మెంట్లో హ్యు ందాయ్ యొక్క బలమైన కోటను నొక్కి చెబుతుంది, ఇది హ్యుందాయ్ ఎక్స్టర్, వెన్యూ, క్రెటా, అల్కాజర్ , టుక్సాన్, ఐనోక్ 5లను కలిగి ఉన్న విభిన్న పోర్ట్ఫోలియో ద్వారా నడపబడుతుంది.

ప హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ హోల్-టైమ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ తరుణ్ గార్గ్ మాట్లాడుతూ, " 2024-25 ఆర్థిక ఏడాదిలో మా హ్యుందాయ్ మోటార్ ఇండియాకు ఒక మైలురాయి సంవత్సరం. భారతదేశంలో మేము విక్రయించే ప్రతి మూడవ వాహనంలో రెండు ఎయువిలే కావడం భారతీయ కస్టమర్ల పట్ల మనకున్న లోతైన అవగాహనకు నిదర్శనం. %ూణూ% వేరియంట్ సహకారం మరియు పెరుగుతున్న జనాదరణ సన్రూఫ్-అనుకూలమైన మోడల్లు మా కస్టమర్ల పెరుగుతున్న ఆకాంక్షలను మరియు గ్లోబల్ టెక్నాలజీలను స్వీకరించడానికి వారి సంసిద్ధతను ప్రతిబింబిస్తాయి, భవిష్యత్తులో సిద్ధంగా ఉన్న, ఫీచర్-రిచ్ మరియు ఇంజనీర్ చేసిన ఉత్పత్తులను కస్టమర్ల ఆనందాన్ని దృష్టిలో ఉంచుకుని మేము ముందుకు సాగడం కొనసాగిస్తామన్నారు.

## శక్తివంతమైన చిరుతిండి కాలిఫోర్నియా బాదం పప్పు



క్రికెట్, ముఖ్యంగా ఐపిఎల్ వంటి వేగవంతమైన లీగ్లు, అత్యధిక పనితీరును కోరుతాయి. ఆటగాళ్లు తమ ఉత్తమ ప్రదర్శనను కొనసాగించడానికి బలం, ఓర్పు తో పాటుగా త్వరగా కోలుకోవడం అవసరం. కాలిఫోర్నియా బాదం వంటి సహజ ప్రోటీన్ వనరుతో సహా న రైన పోషకాహారం వారి ఆటను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. పనితీరును సమర్థించడానికి ఒక సరళమైన, సహజమైన మార్గం, కాలిఫోర్నియా బాదం పప్పులు. సహజ ప్రోటీన్తో నిండిన ఇవి కండరాల కోలుకోవడానికి సహాయపడతాయి . నొప్పిని తగ్గించడంలో సహాయపడ తాయి, ఆటగాళ్లు తమ తదుపరి మ్యాచ్కు సిద్ధంగా ఉన్నారని నిర్ధారిస్తాయి. వ్యాయామం తర్వాత కండరాల కోలుకోవడాన్ని బాదం పప్పు తినడం మెరుగుపరుస్తుందని, శిక్షణ తర్వాత అవి ఆదర్శవంతమైన స్నాక్గా నిలుస్తాయని తాజా పరిశోధన చూపిస్తుంది.కోలుకోవడానికి మించి, బాదం పప్పు మెగ్నీషియం, విటమిన్ %జు% మరియు ఆరోగ్యకరమైన కొవ్వులతో సహా 15 ముఖ్యమైన పోషకాలను అందిస్తుంది. మెగ్నీషియం అలసటతో పోరాడటానికి సహాయపడుతుంది మరియు కండరాల పనితీరుకు మద్దతు ఇస్తుంది,

# ఈ బీజింగ్ ప్రతీకారం: అమెరికా చట్టసభ్యులపై చైనా ఆంక్షలు..!

చైనా-అమెరికా వాణిజ్య యుద్ధం తారస్థాయికి చేరడంతో.. పరస్పర ప్రతీకార చర్యలు వేగవంతమయ్యాయి. తాజాగా అమెరికా కాంగ్రెస్ సభ్యులు, ప్రభుత్వ అధికారులు, ఎన్జీవో సంస్థల అధిపతులను లక్ష్యంగా చేసుకొని బీజింగ్ ఆంక్షలు విధించింది. హాంకాంగ్‌కు సంబంధించిన అంశాల్లో అతి ప్రవర్తన కారణంగానే ఈ చర్యలు తీసుకొన్నట్లు చైనా విదేశాంగశాఖ వెల్లడించింది.

గత నెలలో ఆరుగురు చైనా, హాంకాంగ్ అధికారులపై అమెరికా ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. దీనిపై తీవ్రంగా స్పందించిన చైనా.. ట్రంప్ ప్రభుత్వ తీరును ఖండించింది. అప్పుడే బీజింగ్ ప్రతీకారానికి సిద్ధమైనట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి.

"హాంకాంగ్‌కు సంబంధించిన సమస్యపై అమెరికాకు చెందిన కాంగ్రెస్ సభ్యులు,అధికారులు, ఎన్జీవో అధిపతులు అతిగా స్పందిస్తున్నారు. తప్పుడు చర్యలపై చైనా ప్రతిఘటిస్తుంది" అని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి గువో జియాకున్ పేర్కొన్నారు.

కాగా.. అమెరికాలో డొనాల్డ్ ట్రంప్ అధికారం వచ్చాక ఆయన ప్రభుత్వం ప్రపంచ దేశాలపై టారిఫ్‌లతో యుద్ధం చేస్తోంది. ప్రస్తుతం చైనా ఉత్పత్తులపై అమెరికా 145 శాతం టారిఫ్‌లు విధించిన సంగతి తెలిసిందే.

దీనికి ప్రతిగా అగ్రరాజ్యంపైనా బీజింగ్ 125 శాతం టారిఫ్‌లను ప్రకటించింది. దీంతో ఇరు దేశాల మధ్య వాణిజ్య యుద్ధం కొనసాగుతున్న సంగతి తెలిసిందే.



విధంగా సుప్రీంకోర్టు చట్టాలు చేస్తే గనుక.. పార్లమెంట్ భవనాన్ని మూసివేసుకోవాలని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇది నెట్టింట వైరల్‌గా మారడంతో ప్రతిపక్ష కాంగ్రెస్ నేతలు విమర్శలు చేస్తున్న నేపథ్యంలో మాలవీయ ఇందిర వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు.

# వెయ్యేళ్ల భవిష్యత్ నిర్దేశాలు - మా ప్రభుత్వ నిర్ణయాలు

- శ్రమ లేకుండా విధిపై ఆధారపడి విజయం సాధించలేం
- 'భారతదేశ సమగ్ర అభివృద్ధి అంటే ప్రతి ఒక్కరూ బాగుపడటమే
- యువత, రైతులు, మహిళలు, వారి కలలు, ఆకాంక్షలు నెరవేర్చడమే లక్ష్యం
- పాలన, పారదర్శకత, ఆవిష్కరణలలో సరికొత్త ప్రమాణాలు
- విక్షిత్ భారత్‌గా మారాలనే సంకల్పం నెరవేరాలంటే సర్దార్ పటేల్ ఆదర్శాలతో ముందుకు
- 17వ సివిల్ సర్వీసెస్ దినోత్సవంలో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ : తమ ప్రభుత్వ విధానాలు రానున్న 1000 సంవత్సరాల భవిష్యత్తు నిర్ణయిస్తాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 17వ సివిల్ సర్వీసెస్ దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, 'భారతదేశ సమగ్ర అభివృద్ధి అంటే ఏ గ్రామం, ఏ కుటుంబం, చివరికి ఏ పౌరుడు కూడా వెనుకబడి ఉండకూడదు' అని మోదీ పేర్కొన్నారు. "మన బ్యూరోక్రసీ, విధాన రూపకల్పన అవుట్డేటెట్ వ్యవస్థల ఆధారంగా పనిచేయదు. అందుకే ఈ రోజు మా ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలు, తీసుకుంటున్న నిర్ణయాలు రానున్న 1000 సంవత్సరాల భవిష్యత్తు ప్రభావితం చేస్తాయి" అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 'భారతదేశంలో యువత, రైతులు, మహిళలు, వారి కలలు, ఆకాంక్షలను నెరవేర్చుడానికి, అసాధారణమైన వేగం చాలా అవసరం' అని మోదీ అన్నారు. 'ప్రభుత్వ పథకాలు ఎంతగా ప్రజలకు అందుతున్నాయో, క్షేత్రస్థాయిలో వాటి నిజమైన ప్రభావం ఎంత ఉందో అన్నదానిని బట్టి, పాలనలో నాణ్యత తెలుస్తుంది. గత పదేళ్లలో భారతదేశం క్రమానుగతంగా పెరుగుతున్న మార్పును దాటి, ప్రభావవంతమైన పరివర్తనను చూసింది. అంతేకాదు భారతదేశ పాలన, పారదర్శకత, ఆవిష్కరణలలో సరికొత్త ప్రమాణాలను నిర్దేశిస్తోంది' అని మోదీ పేర్కొన్నారు.

ఈ సంవత్సరం సివిల్ సర్వీసెస్ డే ఇతివృత్తమైన 'భారతదేశ సమగ్రాభివృద్ధి'పై సంతోషం వ్యక్తం చేసిన శ్రీ మోదీ, ఇది కేవలం ఇతివృత్తం కాదని, దేశ ప్రజలకు నిబద్ధత మరియు వాగ్దానం అని ఉద్ఘాటించారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు, ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య, ప్రతి పారిశ్రామికవేత్తకు ఆర్థిక సదుపాయం మరియు ప్రతి గ్రామానికి డిజిటల్ ఆర్థిక వ్యవస్థ యొక్క ప్రయోజనాలతో కూడిన సమగ్ర అభివృద్ధిని ఆయన వివరించారు. పాలనలో నాణ్యత అనేది కేవలం పథకాలను ప్రారంభించడం ద్వారా నిర్ణయించబడదని, ఈ పథకాలు ప్రజలకు ఎంత లోతుగా చేరుతాయో మరియు వాటి నిజమైన ప్రభావాన్ని బట్టి నిర్ణయించబడుతుందని ఆయన హైలైట్ చేశారు. రాజ్‌కోట్, గోమతి, తిన్సుకియా, కోరాపుట్ మరియు కుప్వారా వంటి జిల్లాల్లో పాఠశాల హాజరును పెంచడం నుండి సౌర విద్యుత్‌ను స్వీకరించడం వరకు గణనీయమైన పురోగతిని సాధించినట్లు ప్రధాన మంత్రి గమనించారు. ఈ కార్యక్రమాలతో సంబంధం ఉన్న జిల్లాలు మరియు వ్యక్తులను ఆయన అభినందించారు, వారి అద్భుతమైన పనిని మరియు అనేక జిల్లాలు అందుకున్న అవార్డులను ప్రశంసించారు.

**అవకాశాలను పెంచాలి**

'సాంకేతిక యుగంలో పాలన అంటే కేవలం వ్యవస్థలను నిర్వహించడం కాదు. అవకాశాలను మరింతగా పెంచడం' అని మోదీ అన్నారు. ప్రస్తుతం భారతదేశం అంతర్జాతీయ సదస్సుల్లో కేవలం పాల్గొనడం మాత్రమే కాదు, నాయకత్వం వహిస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. సివిల్ సర్వెంట్లను ఉద్దేశిస్తూ, 'ప్రభుత్వ ఉద్యోగులు పేదల పట్ల చాలా సున్నితంగా వ్యవహరించాలని, వారు చెప్పే మాటలు వినాలని, పేదలను గౌరవించి, వారి సమస్యలను పరిష్కరించడానికి ప్రాధాన్యత ఇవ్వాలి' అని మోదీ కోరారు.

**ఇది కీలకం..**

"టెక్నాలజీ పరుగులు తీస్తున్న ఈ కాలంలో పరిపాలన అంటే వ్యవస్థలను నిర్వహించడం కాదు. కొత్త అవకాశాలు సృష్టించడం. పథకాలు ప్రజలపై ఎంత ప్రభావం చూపుతాయనేది కీలకం. దాని ఆధారంగా నాణ్యమైన పాలన కొనసాగించడం సాధ్యమవుతుంది. ఈ పదేళ్లలో భారత్‌లో ఎన్నో మార్పులు జరిగాయి. పాలన పారదర్శకత, ఆవిష్కరణ ఇలా ఎన్నో రంగాల్లో కొత్త మార్క్‌ను నెలకొల్పుతోంది" అని అన్నారు. "2023లో జీ20 భారత్ అతిథ్యమిచ్చిన సంగతి తెలిసిందే. నాడు 'జనభాగిదారి' విధానం ఈ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చింది. యావత్ ప్రపంచ దృష్టి మన దేశంపై పడింది. కార్యక్రమాల్లో పాల్గొనడం మాత్రమే కాదు.. పలు కార్యక్రమాలను నడిపించే స్థాయికి మన దేశం చేరింది. అగ్రగామిగా నిలుస్తోంది. ఈ సందర్భంగా సివిల్ సర్వెంట్లకు ఓ విజ్ఞప్తి చేయాలనుకుంటున్నా. పేదల సమస్యలను ఓపిగ్గా వినండి. వారితో సున్నితంగా వ్యవహరించండి. వారిని గౌరవించండి. పేదల సమస్య పరిష్కారా నికి ప్రాధాన్యం ఇవ్వాలి" అని కోరారు.

పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఆయన ప్రధానమంత్రి అవార్డులను కూడా ప్రదానం చేశారు. సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, సివిల్ సర్వీసెస్ డే సందర్భంగా ప్రధాన మంత్రి ప్రతిఒక్కరికీ శుభాకాంక్షలు తెలియజేసారు మరియు ఈ సంవత్సరం రాజ్యాంగం యొక్క 75వ సంవత్సరాలు మరియు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ సంవత్సర వేడుకల విశిష్టతను హైలైట్ చేశారు. 1947 ఏప్రిల్ 21న సర్దార్ పటేల్ చేసిన దిగ్గజ ప్రకటనను వివరిస్తూ, అక్కడ సివిల్ సర్వెంట్లను 'స్టీల్ ఫ్రేమ్ ఆఫ్ ఇండియా'గా పేర్కొన్నాడు, క్రమశిక్షణ, నిజాయితీ మరియు ప్రజాస్వామ్య విలువలను సమర్థిస్తూ, దేశానికి అత్యంత అంకితభావంతో సేవ చేసే బ్యూరోక్రసీ గురించి పటేల్ దృష్టిని శ్రీ మోదీ నొక్కి చెప్పారు. భారతదేశం విక్షిత్ భారత్‌గా మారాలనే సంకల్పం నేపథ్యంలో సర్దార్ పటేల్ ఆదర్శాల ఔచిత్యాన్ని ఆయన నొక్కిచెప్పారు మరియు సర్దార్ పటేల్ దార్శనికత మరియు వారసత్వానికి



హృదయపూర్వక నివాళి అర్పించారు.

ఈ సహస్రాబ్దిలో ఇప్పటికే 25 సంవత్సరాలు గడిచాయని, కొత్త శతాబ్దం మరియు కొత్త సహస్రాబ్దికి 25వ సంవత్సరాన్ని సూచిస్తున్నాయని పేర్కొన్నారు. "ఈ రోజు మనం చేస్తున్న విధానాలు, మనం తీసుకుంటున్న నిర్ణయాలు రాబోయే వెయ్యి సంవత్సరాల భవిష్యత్తును రూపొందించబోతున్నాయి" అని ఆయన హైలైట్ చేశారు. పురాతన గ్రంథాలను ఉటంకిస్తూ, రథం ఒకే చక్రంతో కదలనట్లే, శ్రమ లేకుండా విధిపై ఆధారపడి విజయం సాధించలేమని అన్నారు. అభివృద్ధి చెందిన భారతదేశ లక్ష్యాన్ని సాధించడంలో సమిష్టి కృషి మరియు సంకల్పం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పిన ఆయన, ఈ భాగస్వామ్య దృక్పథం కోసం ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ మరియు ప్రతి క్షణం అవిశ్రాంతంగా కృషి చేయాలని కోరారు.

ప్రపంచవ్యాప్తంగా సంభవించే వేగవంతమైన మార్పులను ప్రస్తావిస్తూ, కుటుంబాల్లో కూడా, యువ తరాల వారితో పరస్పర చర్యలు వేగవంతమైన మార్పుల కారణంగా కాలం చెల్లిన అనుభూతిని ఎలా కలిగిస్తాయో పేర్కొంటూ, ప్రతి రెండు మూడు సంవత్సరాలకు ఒకసారి గాడ్జెట్‌ల యొక్క వేగవంతమైన పరిణామాన్ని మరియు ఈ పరివర్తనల మధ్య పిల్లలు ఎలా ఎదుగుతున్నారో ప్రధాన మంత్రి హైలైట్ చేశారు. భారతదేశ బ్యూరోక్రసీ, పని ప్రక్రియలు మరియు విధాన రూపకల్పన పాత ఫ్రేమ్‌వర్క్‌లపై పనిచేయదని ఆయన నొక్కి చెప్పారు. అతను 2014లో ప్రారంభించిన ముఖ్యమైన పరివర్తనపై వ్యాఖ్యానించాడు, వేగవంతమైన మార్పులకు అనుగుణంగా దీనిని ఒక గొప్ప ప్రయత్నంగా అభివర్ణించాడు. భారతదేశ సమాజం, యువత, రైతులు మరియు మహిళల ఆకాంక్షలను ఎత్తిచూపిన ఆయన, వారి కలలు అపూర్వమైన ఎత్తులకు చేరుకున్నాయని మరియు ఈ అసాధారణ ఆకాంక్షలను నెరవేర్చడానికి అసాధారణ వేగం అవసరమని నొక్కి చెప్పారు. ఇంధన భద్రత, స్వచ్ఛమైన ఇంధనం, క్రీడల్లో పురోగతి, అంతరిక్ష పరిశోధనలో సాధించిన విజయాలతో సహా రాబోయే సంవత్సరాల్లో భారతదేశం యొక్క ప్రతిష్టాత్మక లక్ష్యాలను ప్రధాన మంత్రి వివరించారు. భారతదేశం ప్రపంచంలోని మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేలా చూడడానికి సివిల్ సర్వెంట్లపై ఉన్న అపారమైన బాధ్యతను నొక్కిచెప్పిన ఆయన, ఈ క్లిష్టమైన లక్ష్యాన్ని సాధించడంలో జాప్యాన్ని నిరోధించాలని వారిని కోరారు.

# పరలోకానికేగిన పోప్ ఫ్రాన్సిస్

- వాటికన్ సిటీలో ఓమవారం మృతి
- సంతాపం ప్రకటించిన ప్రధాని మోడీ
- దేవుని ఆలింగనంలో ఆయన ఆత్మకు శాశ్వత శాంతి



న్యూఢిల్లీ, ఏప్రిల్ 21: వాటికన్ సిటీలో పోప్ ఫ్రాన్సిస్ సోమవారం ఉదయం మృతి చెందారు. ఆయన మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పోప్ ఫ్రాన్సిస్ మృతికి ఆయన సంతాపాన్ని తెలిపారు. ఆయన మరణం తనను తీవ్రంగా కలత పెట్టిందన్నారు. భారత ప్రజలపై పోప్ ఫ్రాన్సిస్ ప్రేమాభిమానాలు నిత్యం నిలిచి ఉంటాయని ఆయన వ్యాఖ్యానించారు. కాథలిక్ సమాజానికి ఈ సందర్భంగా ఆయన తన సంతాపాన్ని తెలిపారు. అలాగే చిన్ననాటి నుంచి క్రీస్తు ఆదర్శాలను పోప్ ఫ్రాన్సిస్.. తనను తాను అంకితం చేసుకున్నారని వివరించారు. పేదలు, అణగారిన ప్రజలకు ఆయన సేవలందించారని గుర్తు చేశారు. దేవుని ఆలింగనంలో ఆయన ఆత్మకు శాశ్వత శాంతి లభిస్తుందని ఈ సందర్భంగా ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా 1.4 బిలియన్ల మంది కాథలిక్కులు.. పోప్ ఫ్రాన్సిస్ ను ఆరాధిస్తున్న సంగతి తెలిసిందే. గతేడాది ఇటలీలో జీ7 శిఖరాగ్ర సమావేశం జరిగింది. ఈ సమావేశం వేదికగా పోప్‌ను ప్రధాని మోదీ కలిసి సంగతి తెలిసిందే. అలాగే పోప్ ఫ్రాన్సిస్‌తో తనకు ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ప్రధాని మోదీ గుర్తు చేసుకున్నారు. అయితే కాథలిక్ బిషప్స్ కాన్ఫరెన్స్ ఆఫ్ ఇండియా (సీబీసీఐ) 2022లో పోప్‌ను భారత్‌కు ఆహ్వానించాలని నిర్ణయించింది. అందుకోసం ప్రధాని మోదీని సంప్రదించింది. వీలైనంత త్వరగా అందుకు ఏర్పాట్లు చేయాలని ప్రధాని మోదీ ఆదేశించారు. కానీ పోప్ ఫ్రాన్సిస్ అనారోగ్యం కారణంగా.. ఆయన దేశానికి రాలేకపోయారని సీబీసీఐ అధ్యక్షుడు మార్ ఆండ్రూస్ తఝుత్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. పోప్ ఫ్రాన్సిస్ సోమవారం ఉదయం 7.00 గంటలకు మృతి చెందారు. ఆయన వయస్సు 88 సంవత్సరాలు. గత కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతూన్నారు. ఈ నేపథ్యంలో రోమ్‌లోని జెమెల్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన మరణించారు. ఆదివారం జరిగిన ఈస్టర్ వేడుకల్లో సైతం ఆయన పాల్గొన్నారు. ఈ మేరకు వాటికన్ సిటీ వర్గాలు వెల్లడించాయి. పోప్ ఫ్రాన్సిస్ తన 12 ఏళ్ల వయస్సు నుంచే చర్చి, సమాజం, అట్టడుగు వర్గాల కోసం అంకితభావంతో పని చేశారు. 1936, డిసెంబర్ 17వ తేదీన అర్జెంటీనాలో పోప్ ఫ్రాన్సిస్ జన్మించారు. 2013 మార్చి 13న 266వ పోప్‌గా ఫ్రాన్సిస్ ఎంపికయ్యారు.









# భారత్‌కు చేరుకున్న జేడీ వాన్స్

### మోదీతో భేటీకానున్న యూఎస్ ఉపాధ్యక్షుడు



అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత్‌కు చేరుకున్నారు. నాలుగు రోజుల పర్యటనలో భాగంగా సోమవారం ఢిల్లీలోని పాలెం టెక్నికల్ ఏరియాలో దిగారు. ఆయన వెంట సతీమణి ఉషా వాన్స్ కూడా వచ్చారు. ఈ రోజు సాయంత్రం ప్రధాని మోదీతో ఆయన భేటీ కానున్నారు. వాణిజ్యం, సుంకాలు, ప్రాంతీయ భద్రతతోపాటు పలు ద్వైపాక్షిక అంశాలపై వీరు చర్చలు జరపనున్నారు. అమెరికా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత జేడీ వాన్స్ భారత్ పర్యటనకు రావడం ఇదే తొలిసారి. ఆయన వెంట భార్య, ముగ్గురు పిల్లలతో పాటు ఉన్నతస్థాయి అమెరికా ప్రతినిధులు ఉన్నారు. వారిలో రక్షణ శాఖ, విదేశాంగశాఖ అధికారులు ఉన్నారు. వాన్స్‌కు మన సైనిక దళాలు గౌరవ వందనం చేశాయి. సాయంత్రం 6.30 గంటలకు వాన్స్ దంపతులకు లోక్‌కల్యాణ్ మార్గ్‌లోని తన నివాసంలో ప్రధాని మోదీ స్వాగతం పలుకుతారు. అనంతరం ఇరువురు నేతలు అధికారిక చర్చల్లో పాల్గొంటారు. విందు అనంతరం సోమవారం రాత్రే వాన్స్ దంపతులు జయపురకు వెళ్తారు. అక్కడ విలాసవంతమైన రాంభాగ్ ప్యాలెస్ హోటల్‌లో బస చేస్తారు. మంగళవారం ఉదయం పలు చారిత్రక ప్రదేశాలను సందర్శిస్తారు. అందులో అంబర్ కోట కూడా ఉంది. మధ్యాహ్నం రాజస్థాన్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో వాన్స్ ప్రసంగిస్తారు. ట్రంప్ హయాంలో భారత్, అమెరికా సంబంధాల విస్తృతిపై మాట్లాడతారు. ఈ సమావేశానికి దౌత్యవేత్తలు, విదేశీ పాలసీ నిపుణులు, భారత ప్రభుత్వ అధికారులు, విద్యావేత్తలు హాజరవుతారు. 23వ తేదీ ఉదయం వాన్స్ కుటుంబం ఆగ్రాకు వెళ్లనుంది. అక్కడ తాజ్ మహల్‌ను, భారతీయ కళలకు సంబంధించిన శిల్పాగ్రామ్‌ను సందర్శిస్తారు. అదేరోజు మధ్యాహ్నం తర్వాత మళ్లీ వారు జయపురకు వెళ్తారు. 24వ తేదీన జయపుర నుంచి బయలుదేరి అమెరికా వెళ్తారు.




న్యూఢిల్లీ : భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చేపట్టిన స్పేడెక్స్ మిషన్‌లో మరో కీలక ముందడుగు పడింది. తొలి ప్రయోగంలో అంతరిక్షంలోనే ఉపగ్రహాలను అనుసంధానం చేసిన శాస్త్రవేత్తలు.. రెండో డాకింగ్ ప్రక్రియను కూడా సక్సెస్ ఫుల్‌గా పూర్తి చేశారు. ఈ విషయాన్ని ఇస్రో అధికారికంగా ప్రకటించింది. "ఉపగ్రహాల రెండవ డాకింగ్ విజయవంతంగా పూర్తయిందని తెలియజేయడానికి సంతోషంగా ఉంది" అని పేర్కొంటూ కేంద్ర

# ఇస్రో ఖాతాలో మరో ఘనత

- స్పేడెక్స్ రెండో డాకింగ్ ప్రక్రియ సక్సెస్
- విజయవంతంగా పూర్తి చేసామన్న భారత అంతరిక్ష శాస్త్రవేత్తలు

మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ X వేదికగా ఇలా ట్వీట్ చేశారు. "స్పేస్-బేస్డ్ డాకింగ్ ఎక్స్ పెరిమెంట్ మిషన్‌ను పిఎస్ఎల్‌వి -సి 60 ద్వారా డిసెంబర్ 30, 2024న ప్రయోగించాం. ఈ మిషన్‌లో భాగంగా ఇస్రో శాస్త్రవేత్తలు జనవరి 16, 2025న అంతరిక్షంలో తొలిసారి ఉపగ్రహాలను విజయవంతంగా డాక్ చేసి సృష్టించారు. అనంతరం మార్చి 13, 2025న ఉదయం 9:20 గంటలకు అన్డాక్ చేశాం" అని ఎక్స్‌పోస్ట్ ద్వారా కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ఈ మిషన్ కింద రాబోయే రెండు వారాల్లో మరిన్ని ప్రయోగాలు జరగనున్నట్లు వెల్లడించారు.

మార్చి 13న, ఇస్రో తన SpaDeX మిషన్‌లో భాగంగా స్పేస్ డీ-డాకింగ్ను విజయవంతంగా పూర్తి చేసింది. మన దేశం సొంతంగా అంతరిక్ష నౌకలు డాక్ చేయడానికి వీలు కల్పించే దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగు. భూమి నుంచి నావిగేషన్ చేయాల్సిన అవసరం లేకుండా ఈ టెక్నాలజీ ఉపయోగపడుతుంది. చంద్రయాన్-4, 2035 కల్లా అంతరిక్షంలో భారత స్పేస్ స్టేషన్ నిర్మాణం, మానవ సహిత అంతరిక్ష మిషన్లు వంటి భవిష్యత్ ప్రాజెక్టులకు ఈ సాంకేతికత చాలా అవసరం.

**మిషన్ ప్రయోజనాలు :** భారతదేశం 2035లో తన సొంత అంతరిక్ష కేంద్రాన్ని స్థాపించాలని యోచిస్తోంది. ఈ మిషన్ విజయం దీనికి చాలా కీలకం. భారత అంతరిక్ష కేంద్రంలో ఐదు మాడ్యూళ్లు ఉంటాయి, వీటిని అంతరిక్షంలోకి తీసుకువస్తారు. వీటిలో మొదటి మాడ్యూల్ 2028లో ప్రారంభమవుతుంది. ఈ మిషన్ చంద్రయాన్-4 వంటి మానవ సహిత అంతరిక్ష ప్రాజెక్టులకు కూడా ముఖ్యమైనది. ఉపగ్రహ మరమ్మత్తు, ఇంధనం నింపడం, శిథిలాల తొలగింపు వంటి పనులు పూర్తిచేసేందుకు ఈ టెక్నాలజీ ఉపకరిస్తుంది. ఒకేసారి ప్రయోగించలేని భారీ అంతరిక్ష నౌకలు, పరికరాలు అవసరమయ్యే మిషన్లకు ఈ సాంకేతికత చాలా ముఖ్యమైనది.

# వారు హంతకులకంటే ప్రమాదకరం

### పిల్లల అక్రమ రవాణాపై సుప్రీంకోర్టు

ఢిల్లీ: దేశ రాజధాని ప్రాంతంలో ఇటీవల అదృశ్యమైన ఆరుగురు పిల్లలను రక్షించాలని ఢిల్లీ పోలీసులను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ సందర్భంగా పిల్లల అక్రమ రవాణా విషయంలో సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. చిన్నారుల అక్రమ రవాణాకు పాల్పడేవారిని చట్టం ముందు నిలబెట్టాలని.. అలాంటి ముఠాలు ఈ సమాజానికి ఎంతో ప్రమాదకరమని హెచ్చరించింది. నవజాత శిశువులను రూ.లక్షలకు అమ్ముతున్నట్లు వచ్చిన వార్తలపై జస్టిస్ జేబీ పార్థివాలా, జస్టిస్ ఆర్ మాధవన్‌లతో కూడిన ధర్మాసనం సుమోటోగా విచారణ చేపట్టింది. "ఆ ఆరుగురుచిన్నారుల ఆచూకీని తప్పకుండా గుర్తించండి.పిల్లలను అమ్ముతున్న, కొంటున్న వారిని చట్టం ముందు నిలబెట్టండి. వారందరూ నిందితులే. వారంతా సమాజానికి పెద్ద ముప్పుగా పరిణమించారు" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పిల్లల అక్రమ రవాణా దారులు.. హంతకుల కంటే ప్రమాద కరమని జస్టిస్ పార్థివాలా అన్నారు. "ఎవరైనా ఒక వ్యక్తిని హత్య చేస్తే.. దాని వెనక పలు కారణాలు, ఉద్దేశాలు ఉంటాయి. ఆ తర్వాత అతడు మరోహత్య చేయకపోవచ్చు. కానీ.. పిల్లలను కిడ్నాప్ చేసి అమ్మేవారు.. ఆ నేరాలకు మళ్లీ మళ్లీ పాల్పడుతున్నారు. వారు ఈ సమాజానికి మరింత ప్రమాదకర మైనవారు" అని ఆందోళన వ్యక్తంచేసింది. ఢిల్లీలో పిల్లల అక్రమ రవాణా రాకెట్ వెనకున్న కీలక సూత్రధారిని వెంటనే పట్టుకోవాలని ఢిల్లీ పోలీసులను కోర్టు ఆదేశించింది. ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో చిన్నారులను రూ. 5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు విక్రయిస్తున్నారని.. దీని వెనక ఒక పెద్ద ముఠా పనిచేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని కోర్టు పేర్కొంది. అయితే.. వీరిలో కొందరు చిన్నారులు అపహరణకు గురికాలేదని.. తల్లిదండ్రులే అమ్మేస్తున్నా రని కోర్టుకు పోలీసులు నివేదించారు. పిల్లలు దొరికిన అనంతరం వారిని తిరిగి తీసుకోవడానికి తల్లిదండ్రులు సిద్ధంగా లేకపోతే.. అప్పుడు ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలని కోర్టు పేర్కొంది. ప్రతి ఏడాది దాదాపు రెండు వేల పిల్లల అక్రమ రవాణా కేసులు వెలుగులోకి వస్తున్నాయని జాతీయ క్రైమ్ రికార్డు బ్యూరో నివేదికలు వెల్లడిస్తున్నాయి.

## ఛాతీ నొప్పితో ఆస్పత్రిలో చేరిన బెంగాల్ గవర్నర్

పశ్చిమ బెంగాల్ గవర్నర్ సీవీ ఆనంద్ బోస్ ఛాతీ నొప్పితో ఆస్పత్రిలో చేరారు. కోల్‌కతాలోని ఈస్టర్న్ కమాండ్ ఆసుపత్రిలో ఆయనకు అత్యవసర చికిత్స అందిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. శనివారం రాత్రి ముర్షిదాబాద్‌లో అల్లర్లు జరిగిన ప్రాంతాలకు వెళ్లి తిరిగి వచ్చిన అనంతరం ఆయన ఛాతీలో నొప్పి ఉన్నట్లు చెప్పారని.. సోమవారం నొప్పి మరింత తీవ్రంకావడంతో ఆస్పత్రికి తరలించినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఆయన గుండె రక్తనాళాల్లో పూడికలు ఉన్నట్లు గుర్తించామని.. మెరుగైన చికిత్స కోసం అపోలో ఆస్పత్రికి తరలించడానికి చర్యలు తీసుకుంటున్నామని వైద్యులు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆస్పత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. వక్ఫ్ సవరణ చట్టం అమలుకు వ్యతిరేకంగా జరిగిన అల్లర్ల ఘటన బాధితులను బెంగాల్ గవర్నర్ సీవీ ఆనంద్ బోస్ శనివారం పరామర్శించారు. ముర్షిదాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసిన సహాయ శిబిరాల్లోని బాధితులను కలిశారు. వారికి ధైర్యం చెప్పారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. బాధితుల్లో అభద్రతా భావం నెలకొందని గవర్నర్ అన్నారు. దాన్ని పునరుద్ధరించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చిస్తానని చెప్పారు.

# బిహార్‌లో 'ఐఐటీ విలేజ్'.. జేఈఈ మెయిన్‌లో 40 మందికి పైగా ఉత్తీర్ణత

బిహార్: జేఈఈ మెయిన్ ఫలితాలు ఇటీవల వెల్లడైన సంగతి తెలిసిందే. 2,50,236 మంది కనీస కటాఫ్ పర్సంటైల్ స్కోర్ సాధించి.. జేఈఈ అడ్వాన్స్‌డ్ రాసేందుకు అర్హత సాధించారు. ఈ అర్హత సాధించిన వారిలో 40 మందికి పైగా ఒకే గ్రామానికి చెందినవారు కావడం గమనార్హం. బిహార్‌లోని గయ జిల్లాలో 'ఐఐటీ విలేజ్'గా పేరుపొందిన పత్వాటోలీ నుంచి వారంతా ఉత్తీర్ణత సాధించడం దేశం దృష్టిని ఆకర్షించింది. వారిలో 28 మంది వృక్ష సంస్థాన్ కోచింగ్ సెంటర్ నుంచి శిక్షణ పొందినవారే.



**పత్వాటోలీ ప్రత్యేకత ఏంటి..? :** ఈ గ్రామం 'ఐఐటీ విలేజ్'గా పేరు పొందడానికి అసలు బీజం 1991లోనే పడింది. ఆ ఊరి నుంచి ఆ ఏడాది జితేంద్ర పత్వా ఐఐటీలో సీటు సంపాదించారు.ఆఘనత సాధించిన తొలి వ్యక్తి ఆయన. తర్వాత ఆయన కెరీర్ పరంగా ఎదిగి, యూఎస్‌లో నివసిస్తున్నారు. కానీ తన మూలాలను మర్చిపోకుండా మిగతావారు తనలాగే ఎదగాలని, Vriksh We The Change పేరిట ఒక ఎన్జీఓను స్థాపించారు. ఇక అప్పటి నుంచి ఆ గ్రామంలోని ప్రతిఇంట్లో ఐఐటీ పదం వినిపిస్తూనే ఉంది.20వేల మంది గ్రామస్థులున్న పత్వాటోలీని గతంలో మాంచెస్టర్ ఆఫ్ బిహార్‌గా పిలిచేవారు. వస్త్ర పరిశ్రమలు, చేనేత పని చేసుకునేవాళ్లు ఎక్కువగా ఉండటంతో ఆపేరువచ్చింది. ఇప్పుడది ఇంజినీర్లకు నిలయంగా మారింది. ఇప్పటికీ అక్కడి కుటుంబాలు చేనేత పని మీదే ఆధారపడి నప్పటికీ..వారి పిల్లలు మాత్రం విద్యారంగంలో ఉన్నత స్థానాలకు చేరుకుంటు న్నారు. 2013లో ఏర్పాటైన వృక్ష సంస్థాన్.. ఐఐటీల్లో చదవాలనుకునేవారికి ఉచిత కోచింగ్ అందిస్తోంది. గ్రాడ్యుయేట్లు అందించే నిధులతో మెటీరియల్స్ ఇస్తోంది. ఢిల్లీ, ముంబయిలో నివసించే వారు ఆన్‌లైన్ వేదికగా విద్యార్థులకు కోచింగ్ ఇస్తుంటారు. "చాలా కుటుంబా ల్లో తమ పిల్లలను పట్టణాలకు పంపించి చదవించలేని పరిస్థితి ఉంది. అందుకోసమే మేం వృక్ష వేద చెయిన్‌ను ప్రారంభించాం. ఒక లైబ్రరీ మోడల్‌ను ఏర్పాటు చేశాం" అని వృక్ష వేద చెయిన్ ప్రెసిడెంట్ దుబేశ్వర్ ప్రసాద్ మీడియాకు వెల్లడించారు. పదో తరగతి దాటి చదవడమే కష్టమైన పరిస్థితులున్న ఆ గ్రామంలో బాలికలు ఉన్నత విద్యవైపు వెళ్లడానికి అవకాశాలు పెరిగాయి.

# అరకొర శిక్షణతో చేతికి రాకెట్లు, బాంబులు: 30వేల మంది యువత హమాస్‌లోకి..!

గాజాలో యుద్ధం కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న హమాస్.. ఇప్పుడు సైన్యంలో చిన్నపిల్లలు, యువతను కూడా నియమించుకోవడం మొదలుపెట్టింది. ఇప్పటికే దాదాపు 30,000 మంది యువతను ఇజ్ అద్ దిన్ అల్ ఖస్సం బ్రిగేడ్‌లో చేర్చుకొన్నట్లు సౌదీకి చెందిన అల్ అరేబియా ఛానెల్ తన కథనంలో పేర్కొంది. వీరిలో చాలామంది గతంలో శిక్షణకు హాజరైనవారు ఉన్నట్లు అనుమానం వ్యక్తంచేసింది. కాకపోతే ఆ క్యాంపు ఇప్పటికీ ఉందా.. లేదా అనే అంశంపై స్పష్టత లేదని పేర్కొంది. కాకపోతే కొత్తగా హమాస్‌లో చేరిన వారికి గెరిల్లా యుద్ధతంత్రం, రాకెట్లు ప్రయోగించడం, బాంబులు అమర్చడం తప్ప ఇక ఇతర నైపుణ్యాలు లేవని పేర్కొంది. వీరి నియామకాలు కచ్చితంగా ఎప్పుడు జరిగాయో కూడా అల్-అరేబియా వెల్లడించలేదు. కానీ, జనవరిలో కాల్పుల విరమణ ఒప్పందం రద్దైన తర్వాతే వీరు గ్రూపులోకి వచ్చి ఉంటారని పేర్కొంది.

ప్రస్తుతం హమాస్ వద్ద ఆయుధాలు, డ్రోన్లు, దీర్ఘశ్రేణి క్షిపణుల కొరత తీవ్రంగా ఉంది. గతంలో వాడిన క్షిపణుల శకలాలను, పేలకుండా ఉండిపోయిన ఇజ్రాయెల్ దళాల మందుగుండును రీసైకిల్ చేస్తున్నారు. వీటిని భూమిపై అమర్చే పేలుడు పదార్థాలుగా వాడుతున్నట్లు తెలుస్తోంది.



హమాస్ నిధులలేమితో కటకటలాడుతోంది. కనీసం సంస్థలోని సభ్యులకు కూడా చెల్లింపులు చేయలేని స్థితికి జారిపోయింది. ఈ పరిస్థితిని అరబ్ ఇంటెలిజెన్స్ వర్గాలు గ్రహించాయట. గాజాలోకి వెళ్లే మానవీయ సాయంలో ఇజ్రాయెల్ భారీగా కోత విధించడంతో.. హమాస్ దోచుకొని విక్రయించుకోవడానికి అవకాశం లేకుండా పోయిందని ఆ పత్రిక పేర్కొంది. దీంతో పాటు ఆ సంస్థలో నిధుల పంపిణీకి బాధ్యత వహించేవారిని గుర్తించి మరీ ఇజ్రాయెల్ దళాలు అంతం చేస్తున్నాయి. యుద్ధం మొదలుకావడానికి ముందు ప్రతినెలా దాదాపు 15 మిలియన్ డాలర్లు ఖతార్ నుంచి లభించేవి. దీంతోపాటు ఏటా 500 మిలియన్ డాలర్లు ప్రపంచవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి నిధుల రూపంలో వచ్చేవి. గాజాలో పోరు మొదలయ్యాక నిధుల రాక బాగా కష్టతరంగా మారిపోయింది. యుద్ధం ప్రారంభంలో బ్యాంక్ ఆఫ్ పాలస్తీనా శాఖల నుంచి 180 మిలియన్ డాలర్లు తీసుకొన్నట్లు అక్కడి అధికారులు చెబుతున్నారు.



# తెలంగాణ, ఏపీ హైకోర్టు న్యాయమూర్తుల బదిలీ

● కొలీజియం సంచలన నిర్ణయం ● సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని కొలీజియం ఆమోదం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:ఏడుగురు హైకోర్టు న్యాయమూర్తులను బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు కొలీజియం నిర్ణయం తీసుకుంది. ఇందులో కర్ణాటక హైకోర్టుకు చెందిన నలుగురు న్యాయమూర్తులు ఉన్నారు.
తెలంగాణకు చెందిన ఇద్దరు, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఒకరు ఉన్నారు. ఈ మేరకు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని కొలీజియం ఆమోదించింది.
ఏప్రిల్ 15 నుంచి 19 వరకు జరిగిన కొలీజియం సమావేశాల్లో ఈ నిర్ణయం తీసుకుంది. జస్టిస్ హేమంత్ చందన్ గౌదర్ కర్ణాటక హైకోర్టు నుంచి మద్రాస్ హైకోర్టుకు బదిలీ కోరగా కొలీజియం ఆమోదం తెలిపింది.
మరో న్యాయమూర్తి జస్టిస్ కృష్ణన్ నటరాజన్ కేరళ హైకోర్టుకు కోరగా ఓకే చెప్పింది.
జస్టిస్ నెరనహల్లి శ్రీనివాస్ సంజయ్ గౌడను గుజరాత్ హైకోర్టుకు, జస్టిస్ దీక్షిత్ కృష్ణ శ్రీపాద్‌ను ఒడిశా హైకోర్టుకు బదిలీ చేసింది. వీరితో పాటు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పెరుగు శ్రీ సుధను కర్ణాటకకు, జస్టిస్ కాసోజు సురేందర్‌ను మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేసింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కుంభజడల మన్మథరావును కర్ణాటక హైకోర్టుకు బదిలీ చేస్తూ కొలీజియం నిర్ణయం తీసుకుంది.




# ఎంఐఎం గెలుపు కోసం కాంగ్రెస్ బిఆర్ఎస్‌లు ఒకటయ్యాయి

● హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం వేలాది కోట్ల నిధులు ఇచ్చింది ● ఎంపీ ఈటల రాజేందర్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:
ఎంఐఎం గెలుపు కోసం కాంగ్రెస్ బిఆర్ఎస్‌లు ఒకటయ్యాయని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు రెండు పార్టీలు ఎన్నికలను బహిష్కరించాలని పిలుపునిచ్చాయి. ప్రజాస్వామ్య విధానంలో ఓటుహక్కును నిరాకరించడం అనేది అప్రజాస్వామిక చర్య అని అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా మనకు ఇచ్చిన ఓటుహక్కును కాలరాసేలా నిర్ణయంతీసుకోవడం అప్రజాస్వామికం. హైదరాబాద్ అభివృద్ధి చెందాలన్నా, శాంతియుతంగా ఉండాలన్నా ఓటు బీజేపీకి వేయాలని కోరారు. జాతీయభావం కలిగిన బిజెపి, మతాన్ని ప్రేరేపించే ఒక కుటుంబ పార్టీ మధ్య జరుగుతున్న పోరు ఇది అని అన్నారు. ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు, హైదరాబాద్ ఎమ్మెల్సీని ఎన్నుకునే ఓటు హక్కు కలిగిన అవకాశాన్ని బహిష్కరిస్తుండటం అనేది ప్రజాస్వామిక వ్యతిరేక చర్య. ఓటు హక్కును వ్యతిరేకించే కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలు, భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో ఎలా ఓటు అడుగుతాయి? మజ్లిస్ దురాగతమైన చర్యలను అడ్డుకోవడానికి, బిజెపి అభ్యర్థి డా. గౌతం రావు అభ్యర్థిత్వాన్ని బలపర్చవలసిన అవసరం ఉంది. అందుకే, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రజాప్రతినిధులందరూ ఎన్నికలను బహిష్కరించకుండా, తమ ఓటును బీజేపీకి వేసి గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికల్లో, 40 సంవత్సరాలుగా మా పార్టీతో అనుబంధం ఉన్న నాయకుడు డా. గౌతం రావు అభ్యర్థిగా నిలబడటం జరిగింది.
జీహెచ్ ఎంసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 56 స్థానాలు గెలిస్తే, బీజేపీ 48 సీట్లు గెలిచింది. 43 స్థానాల్లో ఎంఐఎం గెలిచింది. గతంలో ఎంఐఎం-బీఆర్ఎస్ పార్టీలు లోపాయికార ఒప్పందం చేసుకుని, అనేక దౌర్జన్యాలకు పాల్పడి, అభ్యర్థులను ప్రలోభపెట్టి అక్రమాలు చేసి ఎన్నికైనట్టు ప్రకటించుకున్నారు. ఫేజ్-1 కింద తెలంగాణలో 12 మున్సిపల్ కార్పొరేషన్లు ఉంటే, 66 ప్రాజెక్టులకు గాను రూ.833 కోట్ల నిధులను కేంద్రం సాంక్షన్ చేసింది. ఫేజ్-2 కింద రూ.2,870 కోట్ల నిధులను కేంద్రప్రభుత్వం నేరుగా ఇచ్చింది. ఆరంఘర్ చౌరస్తా ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేయడానికి నిధులు కేటాయించింది కేంద్ర ప్రభుత్వం. రూ. 630 కోట్లతో ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం జరుగుతోంది..రూ. 266 కోట్ల కేంద్ర నిధులతో అంబర్ పేట్ ఫ్లైఓవర్ నిర్మాణం జరుగుతోంది. రూ. 430 కోట్లతో చర్లపల్లి టర్మినల్, రూ. 720 కోట్లతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఆధునీకరణ, రూ. 450 కోట్లతో కాచిగూడ రైల్వేస్టేషన్ అభివృద్ధి, రూ. 350 కోట్లతో నాంపల్లి రైల్వేస్టేషన్ల



నిర్మాణం జరుగుతోందన్నారు. భారతీయ జనతా పార్టీ రాజ్యాంగ సవరణలు, నిర్ణయాలు తీసుకునేటప్పుడు, వాటి వెనుక దేశ హితం మాత్రమే ఉంటుంది. దేశ విచ్ఛిన్నతను కోరుకోదు. సమావేశంలో హైదరాబాద్ స్థానిక సంస్థల అభ్యర్థి గౌతమ్ రావు, రాష్ట్ర కార్యదర్శి ప్రకాష్ రెడ్డి,రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ, బిజెపి కిసాన్ మోర్చా కేరళ రాష్ట్ర ఇంచార్జ్ గోలీ మధుసూదన్ రెడ్డి, మేడ్చల్ జిల్లా మాజీ అధ్యక్షులు విక్రమ్ రెడ్డి, జిహెచ్ఎంసి కార్పొరేటర్ సురేఖ, తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 2 నాటికి భూభారతి పైలట్ మండలాల్లో భూ సమస్యల పరిష్కారం

● వచ్చేనెల నుంచి గ్రామపరిపాలనా అధికారులు
● రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భూభారతి చట్టం ద్వారా రాష్ట్రంలోని భూ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.భూభారతి పేదలు, బడుగు, బలహీన వర్గాలు, రైతులకు, భూములున్న ఆసాముల కోసం తీసుకొచ్చిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూ భారతి- 2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా సోమవారం నల్గొండ జిల్లా చందంపేట మండలం, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీం పట్నం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులకు మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికై రాష్ట్రంలోని 4 మండలాలను పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకోవడం జరిగిందని, ఈ నెలాఖరునాటికి ఈ పైలెట్ ప్రాజెక్టు పూర్తవుతుందన్నారు. వచ్చే నెల 1 నుంచి గ్రామపరిపాలనాధికారుల నియామక చర్యలు ప్రారంభమవుతాయని మంత్రి తెలిపారు.
జూన్ 2 నుండి ఈ పైలెట్ మండలాలలో వ్యవసాయ భూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించనున్నామని తెలిపారు. మే 1 నుండి అన్ని జిల్లాలలో ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకోనున్నామని, అత్యంత వెనుకబడిన చందంపేట మండలాన్ని కూడా పైలెట్ మండలంగా తీసుకునే విషయమై ఆలోచిస్తామని తెలిపారు.
జూన్ 2 నుండి ప్రతి గ్రామానికి తహసిల్దార్ స్థాయి అధికారులు గ్రామానికి వచ్చి భూ సమస్యల పై దరఖాస్తులు తీసుకుంటారని, రైతులు ఒక రూపాయి కూడా చెల్లించకుండా రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. రైతుల భూముల సర్వే కోసం 6000 మంది లైసెన్స్ సర్వేయర్లను నియమించనున్నామని, ప్రతి గ్రామానికి ఒక గ్రామ పరిపాలన అధికారి చొప్పున 10695 మందిని వచ్చే నెల మొదటివారం నుండి పంపించనున్నామని ఆయన వెల్లడించారు. ప్రతి మనిషికి ఆధార్ లాగే భూధార్ కార్డు ను ఇచ్చి ఖాతా నెంబర్ ను ఇవ్వనున్నమన్నారు.
గతంలో భూములు అమ్మిన, కొన్న మ్యాపింగ్ లేదని, ఇకపై రాష్ట్రవ్యాప్తంగా భూమి రిజిస్ట్రేషన్ సమయంలోనే సర్వే మ్యాప్‌ను తప్పనిసరిగా ఏర్పాటు చేసేలా చట్టంలో తీసుకురావడం జరిగిందని వెల్లడించారు. సాదా బైనామా లకు ధరణిలో ఎలాంటి అవకాశం లేదని, భూ భారతిలో దీనిని పరిష్కరించ నున్నామని, తొమ్మిది లక్షల 26 వేల సాదా బైనామా దరఖాస్తులున్నాయని, వాటిలో న్యాయమైన వాటిని పరిష్కరిస్తామని తెలిపారు.
ప్రతి పేద వాడి కన్నీళ్లు తుడిచేందుకు తీసుకువచ్చిన చట్టం భూ భారతి చట్టం అని, ఈ చట్టాన్ని అధికారులు పకడ్బందీగా అమలు చేయాలని, చట్టాన్ని బాగా అమలు చేసి ప్రజలకు ఉపయోగపడే చుట్టంగా చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. గతంలో పట్టాలిచ్చిన డి- లిమిటేషన్ ఫారెస్ట్ భూములను పరిశీలించి, ఎవరికి ఎంత భూమి ఉందో నిజంగా సాగులో ఉన్న రైతులకు పట్టాలు ఇస్తామని తెలిపారు.
పునరావాసకాలనీల ఏర్పాటు సందర్భంగా, ఒక చోట నుండి మరోచోటికి రైతులు వెళ్లిన సందర్భంలో రైతులకు ఇచ్చిన భూముల డీ లిమిటేషన్ విషయంలో ఇప్పటివరకు ఇబ్బందులు పడ్డారని, అలాగే డీ నోటిఫికేషన్ భూముల విషయంలో కూడా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ధరణి సమయంలో ప్రభుత్వం వద్దకు ప్రజలు వెళ్లాల్సి వచ్చేదని, వీటన్నిటికీ పూర్తిగా న్యాయం జరిగేలా భూ భారతి లో ప్రణాళికలు రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు.
తమది సమస్యలను పరిష్కరించే ప్రభుత్వమని చేతల ద్వారా నిరూపిస్తున్నామని మంత్రి వెల్లడించారు. సమాశంలో క శాసనసభ్యులు బాలునాయక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం , జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు ప్రసంగించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ,దేవరకొండ అదనపు ఎస్‌పి మౌనిక,ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.



# రాష్ట్ర విభజనతో దగాపడ్డ 26 కులాలు

● బీసీలో నుండి తొలగించిన 26 కులాలను తిరిగి బీసీలు చేర్చండి ● లేదంటే ఉద్యమానికి శ్రీకారం చుడతాం
● 26 కులాల ఉద్యమానికి సహకరిస్తున్న డివివి సత్యనారాయణకు అభినందనలు
● 26 కులాల జేఏసీ నేతలు గొల్లు బాబురావు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ రాష్ట్రంలో దశాబ్దాల తరబడి నివాసముంటున్న 26 కులాలను గత ప్రభుత్వం అన్యాయంగా బీసీ జాబితా నుండి ఓసి కులాలలో చేర్చారని, కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి తమను బీసీ కులాల్లో చేర్చాలని 26 కులాల జేఏసీ నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. సోమవారం ఓ ప్రైవేట్ ఛానల్‌లో 26 కులాల బిసి నేతలు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా 26 కులాల జేఏసీ చైర్మన్ గొల్లు బాబురావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తాము దశాబ్దాల నుంచి అప్పటి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ పరిధిలోని పలు ప్రాంతాలతో పాటు తెలంగాణ ప్రాంత జిల్లాల్లో స్థిరపడపోయామని అన్నారు. అయితే తెలంగాణ రాష్ట్రం విడిపోయిన తర్వాత కొప్పుల వెలమ, పోలినాటి వెలమ, శెట్టిబలిజ, గవర, కలింగ తదితర కులాలతోపాటు మొత్తం 26 కులాలను అగ్ర వర్గాలలో పొందుపరిచారని తద్వారా గత 11 సంవత్సరాలుగా తమ 26 కులాల వారికి అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.
గత ఎన్నికల సందర్భంగా అప్పటి పిసిసి అధ్యక్షుడు, ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలను భాగంగా తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఓసి కులాల్లో కలిపిన 26 బీసీ కులాలను తిరిగి బీసీ కులాలు చేరుస్తామని హామీ ఇచ్చారు.
రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి దాదాపు ఏడాది గడిచినప్పటికీ తమ 26 కులాలను ఇంతవరకు ఓసీ జాబితా నుండి బీసీ జాబితాలో చేర్చలేదని వెంటనే బీసీ జాబితాలో చేర్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ప్రైమ్ 9 ద్వారా మన వాణి నుంచి వినిపించే ప్రయత్నం చేసిన మన 26 కులాలు బీసీ జాబితాలో చేర్చాలని చేపట్టిన ఉద్యమానికి ముందు వరుసలో ఉండి నడిపిస్తున్న ప్రైమ్ నైన్ న్యూస్ పొలిటికల్ అడ్వైజర్ డివివి సత్యనారాయణ ను 26 కులాలకు నేతలు అభినందించారు. ఎంతో కాలంగా మన అందరికోసం ఎంతో శ్రమకోర్చి,తిరిగి ఈ రాష్ట్రంలో బీసీలుగా గుర్తించేంత వరకు పోరాటం చేస్తున్నారు ఇలాగే అన్ని కులాల వారు ప్రతి విషయం లోనూ సహ సహకారాలు అందజేసి ముందు పోయే విధంగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో శెట్టిబలిజ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఖండిబోయిన శ్రీనివాస్, కళింగ అసోసియేషన్ నాయకులు బొడ్డేపల్లి శ్రీరామచంద్రమూర్తి, పోలినాటి వెలమ అసోసియేషన్ నాయకులు సోనేని రవికుమార్, కొప్పుల వెలమ నాయకులు అప్పారావు, వగ్రీ ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ గురుకులాల్లో జూనియర్ ఇంటర్మీడియట్ అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదల

● ఈనెల 22వ తేదీ నుంచి దరఖాస్తు చేసుకోవచ్చు ● వచ్చే నెల 12వ తేదీ చివరి తేదీ పదో తరగతి మార్కుల ఆధారంగా సీట్ల కేటాయింపు ● ఎంజేపీ కార్యదర్శి బడుగు సైదులు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:
బీసీ గురుకులాల్లో 2025-26 విద్యా సంవత్సరంలో జూనియర్ ఇంటర్మీడియట్ కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు ఐఎఫ్ఎస్ గారు తెలిపారు.
పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఈనెల 22వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవాలని సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన సూచించారు. దరఖాస్తు చేసుకోవడానికి వచ్చే నెల 12 వ తేదీ చివరి తేదీ అని ఆయన పేర్కొన్నారు.
జూనియర్ ఇంటర్మీడియట్‌లో రెగ్యులర్ 5 గ్రూప్‌లు ఎంపీసీ బైపీసీ ఎంఈసి సిఇసి హెచ్ఇసి లతోపాటు 7 గ్రూప్‌ల వృత్తి విద్యా కోర్సులు (ఒకేషనల్ కోర్సు) 1) అగ్రికల్చర్ & క్రాప్ ప్రొడక్షన్, 2) కంప్యూటర్ గ్రాఫిక్స్ & యానిమేషన్, 3) ప్రీ స్కూల్ టీచర్ ట్రైనింగ్, 4) కమర్షియల్ గార్మెంట్ టెక్నాలజీ, 5) మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్, 6) మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, 7) ఫిజియోథెరపీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. రెగ్యులర్ కోర్సుల్లో, వృత్తి విద్యా కోర్సుల్లో సీట్లు అందుబాటులో ఉన్నాయని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 130 జూనియర్ కాలేజీలలో బాలురకు 11,360 సీట్లు, 127 జూనియర్ కాలేజీలో బాలికలకు 10,720 సీట్లు ఉన్నాయని ఆయన తెలిపారు. 10వ తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా సీట్లు కేటాయిస్తామని సెక్రటరీగారు వెల్లడించారు.
బీసీ గురుకులాల్లో 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థినీ, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని, 10వ తరగతి చదివిన గురుకుల స్కూల్‌లో సంబంధిత ప్రిన్సిపాల్‌కు దరఖాస్తు ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు.
మరిన్ని వివరాలకు 040-23328266లో సంప్రదించాలి.

# జగన్‌కు సాష్టాంగ నమస్కారం చేస్తే...పదవి ఇస్తామన్నారు.. కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

ఆ పదవి తీసుకుని ఉంటే ప్రజలు రాళ్లతో కొట్టేవారు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి
పదేళ్లపాటు వైకాపాలో క్రియాశీలంగా ఉన్నానని, తనకు ఎమ్మెల్సీ పదవి ఇస్తానని చెప్పారని, ఆ పదవి తీసుకొని ఉంటే ప్రజలు రాళ్లతో కొట్టేవారని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు.
కృష్ణా జిల్లా ఉయ్యూరు మండలం గండిగుంటలో ఆదివారం నిర్వహించిన సీఎం చంద్రబాబు పుట్టిన రోజు వేడుకలో మంత్రి మాట్లాడారు. 'వైకాపా పాలకులు చిట్టచివరి రోజుల్లో నాకు ఎమ్మెల్సీ పదవి ఇస్తామని చెప్పి కలవమన్నారు.
మిథున్‌రెడ్డిని కలిశాక ధనుంజయరెడ్డి దగ్గరకు వెళితే జగన్‌కు సాష్టాంగ నమస్కారం చేయాలని సూచించారు. దాంతో కంగుతిన్నా. మీ జిల్లాకు చెందిన మంత్రి వేణు ఇలానే చేస్తారని చెప్పడంతో ఆశ్చర్యపోయా, జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెదేపా నాయకులకే కాదు వైకాపా నాయకులకూ చుక్కలు చూపించారు.
విసిగిన సొంత పార్టీ నాయకులు ఓటుతో బుద్ధి చెప్పారు. ప్రస్తుత ఉపసభాపతి రఘురామకృష్ణరాజు నాడు ఎంపీగా ఉన్నప్పుడు జగన్ను సార్ అనలేదని, ఆయన ముందు కాళ్లపై కాళ్లు వేసుకొని దర్జాగా కూర్చున్నారనే కారణాలతో కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారు.
జగన్ బయటకు రాకుండా దార్కరీమ్లో కూర్చొని నలుగురితో వ్యవస్థలను నడిపించారు. మళ్లీ తానే సీఎంను అవుతానని భావించారు. విశాఖలో పదవీ ప్రమాణం చేయడానికి సిద్ధమయ్యారు.
ఫలితాలు తారుమారు. కావడంతో ఏంచేయాలో తోచక కూటమి నాయకులపై అసత్య ప్రచారం చేస్తున్నారు' అని మండిపడ్డారు. బుడమేరు వరదల సమయంలో రూ. కోటి సాయం చేస్తానని చెప్పి ఇంతవరకు ఏమీ చేయలేదు.
చెల్లి ఆస్తుల విషయంలోనూ జోక్యం చేసుకుంటున్నారు. రూ.కోట్లు సంపాదించినా జగన్కు సేవాగుణం లేదు..' అని విమర్శించారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజనీతిజ్ఞుడు

## ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజనీతిజ్ఞుడని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో సందర్భంగా సోమవారం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఆదిత్య నగర్ కమ్యూనిటీ హాల్ నందు రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వానిపల్లి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు శేర్లింగంపల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీలకతీతంగా మేధావులు, అడ్వకేట్స్, డాక్టర్స్ , విద్యావంతులు ,సాఫ్ట్వేర్ నిపుణులతో అంబేద్కర్ జీవిత చరిత్రపై సెమినార్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బిజెపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి జయశ్రీ ఈ కార్యక్రమంలో హాజరై సభను ఉద్దేశిస్తూ వారు మాట్లాడుతూ మనం భారత జాతి గర్వించదగ్గ వ్యక్తి, డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆయనకు ఘనంగా నివాళులు అర్పిస్తున్నామని తెలిపారు.
డాక్టర్ అంబేద్కర్ కేవలం ఒక వ్యక్తి కాదు, ఒక శక్తి. ఆయన ఒక సంఘ సంస్కర్త, గొప్ప న్యాయవాది, రాజనీతిజ్ఞుడు మరియు ముఖ్యంగా, అణగారిన వర్గాల ఆశాజ్యోతి. ఆయన జీవితం పోరాటం, పట్టుదల మరియు అంకిత భావం మనందరికీ నిదర్శనం అని తెలిపారు. ఎన్నో అవమానాలు, వివక్షలు ఎదురైనా, ఆయన తన లక్ష్యం నుండి వెనక్కి తగ్గని వీరుడు. విద్య ద్వారానే సమాజంలో మార్పు తీసుకురావచ్చని బలంగా నమ్మిన ఆయన, అత్యున్నత విద్యను అభ్యసించి, తన జ్ఞానంతో సమాజానికి వెలుగు చూపారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, భారతదేశానికి ఒక దృఢమైన మరియు సమగ్రమైన రాజ్యాంగాన్ని అందించడంలో డాక్టర్ అంబేద్కర్ పోషించిన పాత్ర ఎనలేనిది. ఆయన నేతృత్వంలోని రాజ్యాంగ ముసాయిదా కమిటీ, ప్రపంచంలోని అత్యుత్తమ రాజ్యాంగాలలో ఒకటైన భారత రాజ్యాంగాన్ని రూపొందించింది. ఈ రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ న్యాయాన్ని కల్పిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేశవరావు, బిజెపి మహిళా మోర్చ సీనియర్ నాయకురాలు నాగ పరిమళ రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి చెన్నమనేని స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

75 నిరుపేద కటుంబాలకు

# తోపుడు బండ్ల పంపిణీ చేసిన మన్నవ

+సీఎం జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వితరణ



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ప్రగతి వారధి, సంక్షేమ సారధి, ప్రజాసేవలో 75 ఏళ్ళ యువకుడు, దార్శనికుడు, నారా చంద్రబాబునాయుడుకి ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ తెలిపారు. అనంతరం మన్నవ మోహనకృష్ణ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా గతంలో పెద్దఎత్తున ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించిన మన్నవ మోహన కృష్ణ . సీఎం చంద్రబాబు జన్మదినాన్ని పురస్కరించుకుని మరోసారి తన ధాతృత్వాన్ని చాటుకున్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని నిరుపేద కటుంబాలకు 75 తోపుడు బండ్లను పంపిణీ చేశారు. అనంతరం మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ... భారత రాజకీయ చరిత్రకు వన్నె తెచ్చిన పాలనతో... సమసమాజ మానవత్వపు భావనలతో... కోట్లాది మందికి స్ఫూర్తినిచ్చే అధినేత, తెలుగు వెలుగు నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజును పరస్కరించుకుని నిరు పేదలకు స్వయం ఉపాధి కల్పించే చిరు సాయం అందించడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. ఈ తోపుడు బళ్ళ ద్వారా ఈ నిరుపేదలు కూరగాయలు విక్రయించడం, ఇస్త్రీ బండ్లు పెట్టుకోవటం, టిఫిన్ సెంటర్లు పెట్టుకోవటం, పండ్లు అమ్ముకోవటం మొదలగు చిరు వ్యాపారాలు పెట్టుకొని వాటి ద్వారా ఈ 75 పేద కుటుంబాలకు స్వయం ఉపాధి కల్పించి వాళ్లు తమ కాళ్ళ మీద తాము నిలబడటానికి నా వంతు చిన్న సాయం చెయ్యటం సంతృప్తిగా వుంది అని ఈ సందర్భంగా మన్నవ మోహన కృష్ణ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యురాలు గల్లా మాధవి జోన్ 5 ఇంచార్జి కోవెలముడి రవీంద్ర పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం అవిశ్రాంతంగా పనిచేస్తున్న చంద్రబాబునాయుడుకి దీర్ఘాయుష్షు, ఆరోగ్యకరమైన జీవితం ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా అని మన్నవ మోహనకృష్ణ పేర్కొన్నారు.

# పోలీసుల అదుపులో రాజ్ కసిరెడ్డి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : లిక్కర్ స్కాంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న కసిరెడ్డిని ఏపీ సిట్ పోలీసులు శంషాబాద్ విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్నారు. దుబాయ్ నుంచి హైదరాబాద్ వచ్చినట్లు సమాచారం. అతడిని విజయవాడ తీసుకు రానున్నారు. మరోవైపు ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ గతంలో రాజ్ కసిరెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై సోమవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం అందుకు సమ్మతించలేదు. తదుపరి విచారణను వారం రోజులపాటు వాయిదా వేసింది. ఈ క్రమంలో మంగళవారం తాను విచారణకు హాజరవుతానని రాజ్ కసిరెడ్డి ఇవాళ మధ్యాహ్నం ఆడియో సందేశాన్ని విడుదల చేశారు. అంతలోనే అతడిని ఏపీ సిట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# 23న పదో తరగతి పరీక్ష ఫలితాలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎస్ ఎస్ సీ పబ్లిక్ పరీక్షల ఫలితాలు, ఓపెన్ స్కూల్ పదో తరగతి, ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ ఫలితాలు ఈ నెల 23న విడుదల చేయనున్నామని విద్యాశాఖ డైరెక్టర్ విజయ్ రామరాజు. ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థుల ఫలితాలు https://bse.ap.gov.in, https://apopenschool.ap.gov.in/ వెబ్ సైట్లు, 'మన మిత్ర' (వాట్సాప్), లీప్ మొబైల్ యాప్ లలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. వాట్సాప్‌లో 9552300009 నంబర్‌కు "Hi" అని మెసేజ్ పంపి, విద్యా సేవలను ఎంచుకుని, ఆపై SSC పబ్లిక్ పరీక్షల ఫలితాలను ఎంచుకుని, వారి రోల్ నంబర్‌ను నమోదు చేయడం ద్వారా వారి ఫలితాల పిడీఎఫ్ కాపీని పొందవచ్చు. అలానే సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వారి పాఠశాల లాగిన్‌ల ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. లీప్ మొబైల్ యాప్ ఉపాధ్యాయులు, విద్యార్థుల లాగిన్‌ల ద్వారా కూడా ఫలితాలు పొందే సౌలభ్యం కల్పించామని చెప్పారు.

## మే 23న విజయ్ సేతుపతి మూవీ



మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి ప్రధాన పాత్రలో నటించిన మోస్ట్ ఎవైటెడ్ మూవీ మే 23, 2025న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్గా థియేటర్లలో విడుదల కానుంది. ఈరోజు అఫీషియల్ అనౌన్స్ మెంట్ తో పాటు స్పెషల్ పోస్టర్ కూడా విడదల చేశారు. సినిమా ఇప్పటికే సంచలనం సృా ఎష్టించడం ప్రారంభించింది. అరుముగకుమార్ దర్శకత్వం వహించిన లో విజయ్ సేతుపతి, రుక్మిణి వసంత్, యోగి బాబు, బి.ఎస్. అవినాష్, దివ్య పిళ్లై, బబ్లూ, రాజ్కుమార్ వంటి స్టార్ తారాగణం ఉన్నారు. ఈ చిత్రాన్ని 7 ఎంటర్టైన్మెంట్ బ్యానర్పై అరుముగకుమార్ భారీ స్థాయిలో నిర్మించారు. ఇది కమర్షియల్ యాక్షన్ ఎంటర్టైనర్.

ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీని కరణ్ బహదూర్ రావత్ నిర్వహిస్తున్నారు, జస్టిన్ ప్రభాకరన్ పాటలు కంపోజ్ చేస్తున్నారు. సామ్ సి.ఎస్. నేపథ్య సంగీతం అందిస్తున్నారు. ఎడిటింగ్ను ఫెన్నీ ఆలివర్ నిర్వహిస్తున్నా. ఆర్ట్ డైరెక్షన్ను ఎ.కె. ముత్తు పర్యవేక్షిస్తున్నారు. పూర్తిగా మలేషియాలో చిత్రీకరించబడిన చిత్రం టైటిల్ టీజర్, గ్లింప్స్, పాటల ద్వారా ఇప్పటికే హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది.

## ముత్తయ్య నుంచి సీనిమాల యాక్ట్ జేశి.. సాంగ్



కె. సుధాకర్ రెడ్డి, అరుణ్ రాజ్, పూర్ణ చంద్ర, మౌనికా బొమ్మ ప్రధాన పాత్రల్లో నటించిన అవార్డ్ విన్నింగ్ మూవీ 'ముత్తయ్య'. ఈ చిత్రాన్ని దర్శకుడు భాస్కర్ మౌర్య రూపొందించారు. హైలైఫ్ ఎంటర్టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, ఫిక్షనరీ ఎంటర్టైన్మెంట్ ఎల్ఎల్పి బ్యానర్లపై వంశీ కారుమంచి, వృాఎందా ప్రసాద్ సంయుక్తంగా నిర్మించారు. దివాకర్ మణి ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్ మరియు సహ నిర్మాతగా కూడా వ్యవహరించారు. త్వరలో 'ముత్తయ్య' సినిమా ఈటీవీ విన్ లో ప్రీమియర్ కు రెడీ అవుతోంది. స్టార్ హీరో విజయ్ దేవరకొండ చేతుల మీదుగా 'ముత్తయ్య' సినిమా నుంచి 'సీనిమాల యాక్ట్ జేశి..' పాటను రిలీజ్ చేశారు. ఈ పాట లాంఛ్ చేయడం సంతోషంగా ఉందని, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా భయపడకుండా తమ కలల్ని సాకారం చేసుకోవాలని విజయ్ దేవరకొండ ఈ సందర్భంగా అన్నారు.

'ముత్తయ్య' సినిమా టీమ్ కు విజయ్ దేవరకొండ తన బెస్ట్ విశెస్ అందించారు. 'సీనిమాల యాక్ట్ జేశి..' పాటను మ్యూజిక్ డైరెక్టర్ కార్తీక్ రోడ్రిగ్స్ బ్యూటిఫుల్ ట్యూన్ తో కంపోజ్ చేశారు. దర్శకుడు భాస్కర్ మౌర్య ముత్తయ్య పాత్రను రిఫ్లెక్ట్ చేస్తూ లిరిక్స్ రాయగా, చిన్నా.కె. ఆకట్టుకునేలా పాడారు. 'సీనిమాల యాక్ట్ జేశి..' పాట ఎలా ఉందో చూస్తే – 'సీనిమాల యాక్టు జేశి ఎలిగిపోతవా...బుట్టలల్లుకుంట ఊళ్ళె మిలిగిపోతవా..ముత్తయ్య... తిక్క తిక్క ఈడియోలు జేసుకుంటవా..స్టెప్పులేసి ఎగిరి దుంకి సంపుతుంటవా..ముత్తయ్య.... పేమసైతవా పేళ్లు గోళ్లు గిల్తవా... దేశమంత లొల్లి జేస్తావా... డ్యాన్సు జేస్తవా దయ్యిలాగు జెబుతవా ఓపికంత కూడ వెడ్తావా... ముత్తయ్య..' అంటూ ముత్తయ్య వెండితెర కలను వర్ణిస్తూ సాగుతుందీ పాట.

## 6జర్నీ ట్రైలర్ లాంచ్




పాల్యం శేషమ్మ, బసిరెడ్డి సమర్పణలో అరుణ కుమారి ఫిలింస్ బ్యానర్పై రూపొందుతున్న చిత్రం 6జర్నీ. రవి ప్రకాష్ రెడ్డి, సమీర్ దత్త, టేస్టీ తేజ, పల్లవి, రమ్యా రెడ్డి తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. బసీర్ అలూరి దర్శకత్వంలో పాల్యం రవి ప్రకాష్ రెడ్డి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ మూవీ ట్రైలర్ను మేకర్స్ విడుదల చేశారు. సెన్సార్ సహా అన్నీ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని ఏప్రిల్ 25న గ్రాండ్ రిలీజ్ చేయబోతున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు బసీర్ మాట్లాడుతూ.. మా హీరో సమీర్ ఎంతో కష్టపడి నటించారు. రవి ప్రకాష్ రెడ్డి ఈ మూవీని ముందుండి నడిపించారు. మా హీరోయిన్లు అద్భుతంగా నటించారు. టేస్టీ తేజ ఎనర్జీతో నటించాడు. మాకు సింహ మంచి పాటలు ఇచ్చారు. సురేందర్ రెడ్డి మమ్మల్ని ముందుకు నడిపించారు. ఈ మూవీ ఇక్కడకు వచ్చిందంటే అది ఆయన వల్లే. ఆయనకు ఎప్పుడూ రుణపడి ఉంటాను. నాకు ఇంత మంచి ఛాన్స్ ఇచ్చిన మా నిర్మాతకు థాంక్స్. ట్రైలర్ను రిలీజ్ చేయండి ఆనందంగా ఉంది. సినిమాను ఏప్రిల్ 25న విడుదల చేస్తున్నాం. సినిమా తప్పకుండా మెప్పిస్తుంది అని అన్నారు. హీరో సమీర్ దత్త మాట్లాడుతూ డిఫరెంట్ లవ్, యాక్షన్ థ్రిల్లర్గా 6జర్నీ తెరకెక్కింది. ఎంటైర్ టీమ్ ఎంతో కష్టపడ్డాం. బసీర్ సినిమాను బాగా తెరకెక్కించారు. నిర్మాత పాల్యం రవిప్రకాష్రెడ్డికి థాంక్స్. ఏప్రిల్ 25న రిలీజ్ కాబోతున్న మా సినిమాను ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.

## మే 16న ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ లెవెన్




రుచిర ఎంటర్టైన్మెంట్స్ ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ ఎన్ సుధాకర్ రెడ్డి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న బైలింగ్వల్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ ఎలెవెన్ సినిమా థియేట్రికల్ హక్కులను సొంతం చేసుకున్నారు. నవీన్ చంద్ర హీరోగా నటించిన ఈ చిత్రం ఈ వేసవిలో అద్భుతమైన సినిమా ఎక్స్ పీరియన్స్ ని అందించడానికి సిద్ధంగా ఉంది. సుందర్ .సి వద్ద కలకలప్పు 2, వంద రాజవతాన్ వరువేన్, యాక్షన్ వంటి చిత్రాలకు అసోసియేట్ డైరెక్టర్గా పనిచేసిన లోకేశ్ అజ్లు దర్శకత్వం వహించారు. ఎ.ఆర్. ఎంటర్టైన్మెంట్ బ్యానర్పై అజ్మల్ ఖాన్, రేయా హరి నిర్మించిన లెవెన్, విమర్శకుల ప్రశంసలు పొందిన సిలా నేరంగలిల్ సిలా మణిధర్గల్, సెంబి చిత్రాల విజయం తర్వాత వారి మూడవ వెంచర్. సిలా నేరంగలిల్ సిలా మణిధర్గల్లో నటించిన రేయా హరి, ఎలెవెన్లో కథానాయికగా నటించింది. ఈ చిత్రంలో అభిరామి, రవివర్మ, కిరీటి దామరాజు వంటి ప్రతిభావంతులైన తారాగణం కీలక పాత్రల్లో నటించించారు. ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు డి. ఇమ్మాన్ సంగీతం అందించగా, కార్తీక్ అశోకన్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు.

## ఇటలీలో ప్రభాస్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్.. కొంత కాలంగా సినిమాలతో ఫుల్ బిజీగా గడువుతున్న విషయం తెలిసిందే. భారీ ప్రాజెక్టులతో ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఆయన.. మరో రెండేళ్ల పాటు క్షణం తీరిక లేకుండా గడపనున్నారు.

ఇప్పటికే అనేక సినిమాలను లైన్ లో పెట్టేశారు. ఇప్పుడు ఒక్కొక్క ప్రాజెక్టును పూర్తి చేసుకుంటూ వస్తున్నారు డార్లింగ్. అయితే ఇప్పుడు ప్రభాస్ వెకేషన్ లో ఉన్నారని తెలుస్తోంది. ఇటలీలోని ఓ ఏరియాలో సేద తీరుతున్నట్లు సమాచారం. వేసవి ముగిసే వరకు అక్కడే ఉంటారని టాక్ వినిపిస్తోంది. మే నెల చివర్లో మళ్లీ ఆయన ఇండియాకు తిరిగి వస్తారని వినికిడి. ఇటలీలో ఇప్పుడు ఫుల్ కూల్ గా ఉంటుందన్న విషయం తెలిసిందే. దీంతో అక్కడ చిల్ అవుతున్నారట. ఇక ఇటలీలో ప్రభాస్ కు ఓ కాస్ట్లీ ప్రాపర్టీ ఉందని, అక్కడే ఎప్పుడు గడువుతుంటారని ఎప్పటి నుంచో వార్తలు వస్తున్నాయి. షూటింగ్ షెడ్యూల్స్ మధ్య బ్రేక్స్ లో ప్రభాస్ ఎప్పటికప్పుడు ఇటలీ వెళ్తూనే ఉంటారు. అక్కడ రిలాక్స్ అయ్యి.. మళ్లీ హైదరాబాద్ కు తిరిగి వస్తుంటారు.

అయితే ఇటలీలో తన అభిరుచులకు అనుగుణంగా ప్రాపర్టీ కొన్నారని టాక్. అదే సమయంలో ప్రభాస్ ప్రస్తుతం అటు మారుతి రాజా సాబ్.. ఇటు హను రాఘవపూడి సినిమాలను పూర్తి చేస్తున్నారు.

హారర్ కామెడీ జోనర్ లో తెరకెక్కుతున్న రాజా సాబ్ సినిమా షూటింగ్ ఇంకా కొద్ది రోజుల మాత్రమే పెండింగ్ ఉన్నట్లు తెలుస్తోంది.

కొన్ని పాటలతోపాటు చాలా తక్కువ టాకీ పార్ట్ మాత్రమే బ్యాలెన్స్ ఉందని సమాచారం. పనులు ఇంకా చాలా ఎక్కువ ఉన్నాయి. పీరియాడికల్ యాక్షన్ జోనర్ లో రూపొందుతున్న ఆ సినిమా షూటింగ్ కొద్ది రోజుల క్రితమే మొదలైంది.

## జంధ్యాల, ఈవీవీ స్టైల్ ఇంద్రగంటి మార్క్ సారంగపాణి జాతకం



ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీదేవీ మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మాణంలో మోహనకృష్ణ ఇంద్రగంటి తెరకెక్కించిన చిత్రం సారంగపాణి జాతకం. ప్రియదర్శి, రూపా కొడువయూర్ హీరో హీరోయిన్లుగా నటించారు. ఈ సినిమా ఏప్రిల్ 25న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ మీడియాతో ముచ్చటించారు. ఆయన చెప్పిన విశేషాలివే.. సారంగపాణి జాతకంలో అన్ని రకాల అంశాలు ఉంటాయి. యాక్షన్, సస్పెన్స్, థ్రిల్లర్, కామెడీ, లవ్ ఇలా అన్ని రకాల అంశాలుంటాయి. ఇంద్రగంటి గారు కథను చెప్పినప్పుడు చాలా ఎగ్జైట్ అయ్యాను. థియేటర్లో అందరూ హాయిగా నవ్వుకునేలా ఈ చిత్రం ఉంటుంది. ఓ ఫుల్ లెంగ్త్ కామెడీ మూవీ చేయాలనే లోటు ఈ చిత్రంతో తీరిపోయింది. జంధ్యాల గారితో ఇలాంటి ఓ పూర్తి వినోదాత్మక సినిమా చేయలేదే? అనే లోటు ఇప్పుడు తీరిపోయింది. కొన్ని చిత్రాలు ఆడియెన్స్కి ఎప్పుడూ గుర్తుండిపోతాయి. అలా ఈ సారంగపాణి జాతకం చాలా కాలం పాటు గుర్తుండే చిత్రం అవుతుంది. జెంటిల్ మాన్, సమ్మోహనం తరువాత మా కాంబోలో హ్యాట్రిక్ హిట్ రాబోతోంది. మోహనకృాఎష్ణ రాసిన కథ, కథనం ప్రతీ ఒక్కరినీ ఆకట్టుకుంటుంది.

ఫ్యామిలీతో పాటుగా యూత్ ఆడియెన్స్ అందరినీ మెప్పిస్తుంది. సినిమా చాలా బాగా వచ్చింది. ఎంతో కష్టపడి ఈ చిత్రాన్ని తీశాం. సరైన థియేటర్లు దొరకాలనే ఉద్దేశంతో కాస్త లేటుగా వస్తున్నాం. మంచి సీజన్ దొరకాలనే ఇప్పటి వరకు ఆగాం. సమ్మర్ హాలీడేస్ స్టార్ట్ అయ్యాయి. ఇదే మంచి సీజన్ అనుకుని మేం ఏప్రిల్ 25న వస్తున్నాం. సమ్మర్లో వినోదాన్ని పంచేందుకు మా చిత్రం రాబోతోంది.

సారంగపాణి జాతకం చిత్రం ఇప్పటికే చాలా మందికి చూపించాం. అందరూ అద్భుతంగా ఉందని అన్నారు.

ఫస్ట్ హాఫ్ పూర్తిగా వినోదాత్మకంగా సాగుతుంది. ఇక ద్వితీయార్ధం నెక్స్ట లెవెల్లో ఉంటుంది. జాతకం చుట్టూ ఈ కథ తిరుగుతుంది. చాలా ఇంట్రెస్టింగ్గా, సస్పెన్సా ఉంటుంది. అలా అని మరీ అంత అన్ ప్రిడిక్టబుల్గా ఏమీ ఉండదు. అందరినీ హాయిగా ఎంటర్టైన్ చేసేలా మాత్రం ఉంటుంది. ప్రస్తుతం ఉన్న ట్రెండ్కు తగ్గట్టుగా ఈ చిత్రాన్ని మల్చాలని అనుకున్నాం. జంధ్యాల గారి కామెడీ, ఈవీవీ గారి స్టైల్, ఇంద్రగంటి మార్క్ ఇలా అన్నీ ఉండేలా.. అందరినీ మెప్పించేలా, అందరికీ రీచ్ అయ్యేలా సినిమాను ప్లాన్ చేశాం. ఏప్రిల్ 18న సరైన థియేటర్లు దొరకడం లేదనే ఏప్రిల్ 25కి వచ్చాం. ఈ మూవీని ఏప్రిల్ 25న చాలా పెద్ద ఎత్తున రిలీజ్ చేస్తున్నాం. ఓవర్సీస్లోనూ 220 థియేటర్లకు పైగానే గ్రాండ్గా విడుదల చేస్తున్నాం.

## రిలీజుకు ముందే మా సినిమా బ్రేక్ ఈవెన్ అయింది



మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా తన రూటు మార్చి తొలిసారి నాగసాధువుగా నటించిన చిత్రం ఓదెల–2. సూపర్ నాచురల్ థ్రిల్లర్ 'ఓదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్గా సంపత్ నంది సూపర్ విజన్లో అశోక్ తేజ దర్శకత్వంలో, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్వర్క్స్పై డి మధు నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 17న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్గా విడుదలై హిట్ టాక్తో దూసుకెళ్తోంది. హెబ్బా పటేల్, వశిష్ట ఎన్ సింహ ముఖ్యమైన పాత్రలు పోషించిన ఈ సినిమా థియేటర్లలో ప్రేక్షకులకు పరమశివుడి దర్శనం కల్పించింది. సినిమా చూసిని ప్రతి ప్రేక్షకుడూ డివైన్ ఫీల్తో బయటకు వచ్చి ఎంతో గొప్పగా మాట్లాడుతున్నారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ ప్రసాద్ ల్యాబ్స్లో డివైన్ సక్సెస్ మీట్ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో.. నిర్మాత మధు మాట్లాడుతూ..ఓదెల–2లో యాక్ట్ చేసిన నటీనటులందరికీ ధన్యవాదాలు. సంపతి నంది గారు, నేను కలిసి ఒక మంచి సినిమా చేయాలని అనుకున్నాం. అనుకున్నట్లుగానే మంచి భక్తిభావం ఉన్న సినిమాను తీశాం. ఈ సినిమా ద్వారా కాశీని చూశాం. మహాకుంభమేళాలో టీజర్ లాంచ్ చేశాం. ఈ సినిమా ద్వారా నా లైఫ్లో ఎన్నో మిరాకిల్స్ జరిగాయి. ఈ సినిమా గురించి కొన్ని రివ్యూస్ చూసి నా చాలా ఆశ్చర్యపోయా. ప్రేక్షకులంతా సినిమా బాగుందని అంటుంటే.. రివ్యూయర్స్ కొంతమంది మాత్రం నెగెటివ్గా రాశారు. అది మంచి పద్ధతి కాదు. ఈ రివ్యూస్ ఏంటో.. ఈ సినిమా ప్రపంచం ఏంటో నాకు కొత్తగా అనిపిస్తోంది. రివ్యూయర్స్ కంటే ప్రేక్షకుల ఫీలింగ్ మాకు ముఖ్యం. సినిమా చూసిన ప్రతి ఒక్కరూ చాలా బాగుందని చెప్తున్నారు. అందుకే అందరూ థియేటర్కు వచ్చి డివైన్ ఫీల్ను ఎంజాయ్ చేయాలని కోరుకుంటున్నా అన్నారు. డైరెక్టర్ అశోక్ మాట్లాడుతూ..సినిమా బాగుంటేనే కలెక్షన్స్ పెరుగుతాయి. సినిమా బాగుంటేనే మౌత్ టాక్ స్ప్రెడ్ అవుతుంది. అది మా ఓదెల–2కి జరుగుతోంది. రివ్యూస్ అనేది ఒకరి అభిప్రాయం. కానీ మేము సినిమా తీసింది అందరికోసం. కచ్చితంగా చూడండి. అందరికీ నచ్చుతుంది. అని చెప్పారు.

## సుమతీ శతకం ఘనంగా ప్రారంభం



సన్నీ లియోన్ నటించిన మందిరతో విజయాన్ని అందుకున్న విజన్ మూవీ మేకర్స్ సుమతీ శతకం అంటూ కొత్త ప్రాజెక్ట్ను ప్రారంభించారు. కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పణలో కొమ్మాలపాటి సాయి సుధాకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంతో ఎం.ఎం. నాయుడు దర్శకుడిగా పరిచయం కాబోతోన్నారు. ఈ సినిమాలో బిగ్ బాస్ ఫేమ్ అమర్దీప్ చౌదరి, సైలీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ యూత్ఫుల్, ఎంగేజింగ్ రొమాంటిక్ ఎంటర్టైనర్ అమరావతిలోని వైకుంటపురం విలేజ్ టెంపుల్లో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రత్యేక అతిథులతో పాటు చిత్ర తారాగణం, సిబ్బంది పాల్గొన్నారు. ముహూర్తం షాట్కు పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ క్లాప్ కొట్టగా, వెన్నా సాంబశివారెడ్డి కెమెరా స్విచాన్ చేశారు. సుమతీ శతకానికి కథను బండారు నాయుడు అందించగా, సుభాష్ ఆనంద్ సంగీతం సమకూర్చుతున్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్గా హాల్స్వామి, ఎడిటర్గా సురేష్ విన్నకోట పని చేస్తున్నారు.

## రెండో పెళ్లికి గ్రీన్ సిగ్నల్



టాలీవుడ్ టాప్ హీరోయిన్ సమంత .. హీరో నాగచైతన్యను ప్రేమించి పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. ఇక వీరిద్దరి కాంబినేషన్లో ఎన్నో హిట్ సినిమాలు కూడా వచ్చాయి. నాగ చైతన్య, సమంతలు 2017లో వివాహం చేసుకున్నారు. అయితే కొన్నాళ్లకే ఇద్దరి మధ్య విభేదాలు రావడంతో ఈ జంట అక్టోబర్ 2021లో విడిపోతున్నట్లు ప్రకటించారు. ఇండస్ట్రీలో బెస్ట్ జోడిగా ఉంటారనుకునేలోపే వీరు విడిపోయారు. పెళ్లైన కొన్నాళ్లకే వీరి మధ్య అభిప్రాయభేదాలు తలెత్తడంతో ఈ జంట విడాకులు తీసుకున్నారు. విడాకుల తర్వాత సమంత ఒంటరికి ఉంటున్నారు. నాగ చైతన్య శోభితను వివాహం చేసుకున్నారు. ప్రస్తుతానికి వీరిద్దరూ ఎంతో అన్యోన్యంగా ఉంటున్నారు. ఇక ఇదిలా ఉంటే.. సమంత రెండో పెళ్లి గురించి కూడా అనేక కథనాలు వైరల్ అవుతున్నాయి. సమంత ఓ స్టార్ దర్శకుడుతో రిలేషన్లో ఉందంటూ ప్రచారం జరుగుతోంది. ఆ స్టార్ దర్శకుడు మరెవరో కాదు.. రాజు నిడుమోరు. సమంత నటించిన ఫ్యామిలీ మ్యాన్ వెబ్ సిరీస్కు . రాజు నిడుమోరు దర్శకత్వం వహించారు. వీరిద్దరు చాలాకాలంగా డేటింగ్లో ఉన్నారని తెలుస్తోంది. ఫ్యామిలీ మ్యాన్ వెబ్ సిరీస్ సమయంలోనే వీరిద్దరి ప్రేమకు బీజం పడినట్టు వార్తలు వస్తున్నాయి. అయితే రాజు నిడుమోరుకు ఇప్పటికే పెళ్లైంది. త్వరలోనే ఆయన తన భార్యకు విడాకులిచ్చి సమంతను వివాహం చేసుకోవడానికి రెడీ అవుతున్నారంటూ బాలీవుడ్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. సమంత నటించిన సిటాడెల్ సినిమాకు సైతం రాజు నిడుమోరునే దర్శకత్వం వహించారు. వీరిద్దరు రిలేషన్లో ఉన్నారంటూ ప్రచారం జరుగుతుంది. దీనికి తగ్గట్టుగానే ఈ జంట కలిసి దర్శనం ఇస్తున్నారు. ఆదివారం సమంత తిరుమలకు వెళ్లిన సమయంలో కూడా రాజు నిడుమోరు ఆమెతోనే ఉన్నారు.

**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**